# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, ఆగస్టు 23,2014

**Saturday, THE 23rd AUGUST, 2014**

14వ శా.స. 1 వ సమావేశం, వాల్యూం– 2 నంబరు–5

**14TH L.A. I – SESSION, VOL—II NO.-5**

శక సంవత్సరం–1936, భాద్రపద–1

**1- Bhadrapada, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

– – –

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(రెండవ సమావేశము : ఐదవ రోజు )**

**శనివారం, ఆగస్టు 23, 2014**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ   సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానములు | ..... | 5-34 |
| 3. | రాష్ట్ర శాంతి భద్రతలపై<br>స్వల్పకాలిక చర్చ (కొనసాగింపు) | ..... | 35-39 |
| 4. | టంగుటూరి ప్రకాశం పంతులు గారి<br>జన్మదిన ప్రకటన | ..... | 39-41 |
| 5. | రాష్ట్ర శాంతి భద్రతలపై<br>స్వల్పకాలిక చర్చ కొనసాగింపు | ..... | 41-88 |
| 6. | సభా వాయిదా | ..... | 88 |

## ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ
## 14వ శాసన సభ, 2వ సమావేశము

### శనివారం, 23వ తేది, ఆగష్టు,2014

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**MR.SPEAKER: Question Hour. Question No. 44(41) is postponed at the request of the Member.**

**Quesation No.223 (42), Minister for Finance and Legislative Affairs.**

**Q.No.223 (42)**

సర్వశ్రీ
**ఆదిమూలపు సురేష్, గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, ఎం.ఎల్.ఏ.లు.**

అ) రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను తాజా నియామకాలకు, శాఖాపరమైన పరీక్షలకు ఎటువంటి నోటిఫికేషన్‌ను జారీ చేయలేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) దాదాపు 25,000 ఖాళీలకుగాను నియామక పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను నిర్వహించవలసిన ఉన్నదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) సుమారుగా 70,000 మంది ఉద్యోగులు శాఖపరమైన పరీక్షల నోటిఫికేషను కోసం ఎదురుచూస్తున్నారన్న విషయం వాస్తవమేనా?

**ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) అవునండీ.

శ్రీ ఎ.సురేశ్ (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ ప్రశ్న యొక్క సమాధానం ఎన్నో లక్షల నిరుద్యోగుల భవిషత్తు మీద ఆధారపడివుంది. ముఖ్యంగా రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏపీపీఎస్సీ దిశానిర్దేశం కోల్పోయిందని అనేక పత్రికల్లో అనేక కథనాలు వచ్చిన విషయాన్ని నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యంగా దిశానిర్దేశం కరవైన ఏపీపీఎస్సీ, అని ఒక పేపర్లో, APPSC notifications stopped over state bifurcation అని ఇంకొక పేపర్లో, ఉమ్మడి రాష్ట్రంలో రెండు లక్షల 54 వేల పోస్టులు ఖాళీగా వున్నాయని తెలిపిన ఆర్థిక శాఖ- నిరుద్యోగుల ఎదురుచూపులు అని ఒక పేపర్లో రావడం జరిగింది. అదేవిధంగా ఏపీపీఎస్సీ ఉద్యోగాల రిక్రూట్‌మెంటు మాత్రమే కాకుండా డిపార్టుమెంటల్ టెస్ట్సు కూడా కండక్ట్ చేయవలసి వుంటుంది. కాని గత ఒక సంవత్సర కాలంగా డిపార్ట్‌మెంటల్ ఎగ్జామినేషన్స్ కూడా కండక్ట్ చేయలేని పరిస్థితిలో వుంది. దానికి అనేక కారణాలుండవచ్చు. కాని సమారు 70వేల మంది ఉద్యోగులు డిపార్ట్‌మెంటు పరీక్షలు రాయడం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి వుంది. అట్లాగే ఉద్యోగ వేకెన్సీస్ సంఖ్య ఒక పేపర్లో నేమో 36 వేలంటున్నారు. ఇంకొక పేపర్లోనేమో 60 వేలంటున్నారు. అసలు వాస్తవంగా ఎన్ని వేకెన్సీస్ ఉన్నాయి? విభజన నేపథ్యంలో ఆర్థిక శాఖ ఉద్యోగుల పంపిణీ కసరత్తులో భాగంగా మంజూరైన పోస్టుల సంఖ్య, పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్య, ఖాళీగా వున్న ఉద్యోగాల సంఖ్యలను ఆర్థిక శాఖ తెల్చిన మాట వాస్తవం కాదా అని నేనడుగుతున్నాను. అదేవిధంగా ఎన్నికల ముందు తెలుగుదేశం ప్రభుత్వం ఏపీపీఎస్సీకి సంబంధించి ప్రస్ఫుటంగా వాళ్ల మేనిఫెస్టోలో అనేక విషయాలు పొందుపరచిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, ఛైర్మన్ మరియు సభ్యులుగా ఉన్నత విద్యార్హతలు కల వారిని, సమర్థులను నియమిస్తామని, పారదర్శకంగా నియామకాలు జరుపుతామని, నిరుద్యోగులకు పోటీ పరీక్షలు రాయడానికి వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచుతామని, రిక్రూట్‌మెంట్ క్యాలెండర్ తయారు చేసి ఆ కాలెండర్ ప్రకారమే నిర్ణీత వ్యవధిలో అన్ని కార్యక్రమాలూ పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. రిటన్ టెస్ట్‌లకు కాని ఇంటర్వ్యూలకు కాని హాజరయ్యే నిరుద్యోగులకు బస్సు ఛార్జీలు చెల్లిస్తామని, నిరుద్యోగులకు వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు నిరుద్యోగభృతి కూడా చెల్లిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యంగా నేను చెప్పదలచుకున్నదేమంటే రిక్రూట్‌మెంటు, రిక్రూట్‌మెంటుకూ చాలా వ్యవధి వుంటున్నట్లు మనం గమనించవచ్చు. దాని వల్ల గత 20 ఏళ్ల కాలంలో గ్రూప్ I పరీక్షలు కేవలం ఐదుసార్లు మాత్రమే నిర్వహించడం జరిగింది. అట్లాగే గ్రూప్-II కాని ఇతర పరీక్షలు కాని నిర్వహించడం మధ్య చాలా విరామం వస్తున్నది. ఆ కారణంగా అనేక మంది నిరుద్యోగులు వయో పరిమితి మీరిపోవడం జరుగుతున్నది. అంతేకాకుండా ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్‌మెంటు వయో పరిమితిని 58సంవత్సరాల నుండి 60సంవత్సరాలకు పెంచడం వల్ల చాలా మంది యువకులు ఉద్యోగావకాశాలు కోల్పోయే ప్రమాదముంది. అందువల్ల పక్క రాష్ట్రాలలోని సర్వీస్ కమీషన్‌ల యొక్క విధులను కూడా దృష్టిలో పెట్టుకొని మన సర్వీస్ కమీషన్

యొక్క రివైజ్డ్ రోల్ ఏమిటన్న దాని గురించి నిరుద్యోగులకు ఒక స్పష్టమైన భరోసా కల్పించాల్సిన అవసరమున్నది.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి): అధ్యక్షా, రాష్ట్ర విభజన తరువాత పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు సంబంధించి కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. సభ్యులు చెప్పినట్లు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను రీవోరియంట్ చేయాల్సిన అవసరమున్నది. మొన్నటి వరకు కూడా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎవరికి చెందుతున్నదనేది సంశయాత్మకంగా వుండేది. అయితే ఇప్పుడు ఆ సంశయం తీరిపోయింది కనుక రీవోరియంట్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఇక రెండవది ఎన్ని వేకెన్సీస్ వున్నాయన్న డీటెయిల్స్ అడిగారు. అవి ప్రస్తుతం నా వద్ద లేవు. ఆ వివరాలను సభ్యులకు అందజేస్తాను. మేము ఎన్నికల మేనిఫెస్టోలో చాలా స్పెసిఫిక్‌గా చెప్పాం. మేం దానికి కట్టుబడి వున్నాము. మేం చెప్పినట్లుగా రిక్రూట్‌మెంట్ జరుపుతాము. విభజన జరగడం వల్ల రిక్రూట్‌మెంట్ కాస్త ఆలస్యమవుతున్నది. భవిష్యత్తులో ఏపీపీఎస్సీ ద్వారా రిక్రూట్‌మెంటు తప్పకుండా జరుగుతుంది. ప్రభుత్వపరమైన ఉద్యోగాలన్నీ ఏపీపీఎస్సీ ద్వారా నియమించడం జరుగుతుంది. మా మేనిఫెస్టోలో చెప్పినట్లు ఎవరికైనా ఇంటికో ఉద్యోగం రానట్లయితే వాళ్లకు వెయ్యి రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తాము. రిటైర్‌మెంట్ వయో పరిమితి 58నుంచి 60కి పెంచడం వల్ల నిరుద్యోగ యువతకు ఇబ్బంది కలుగుతుందని తెలుసు. అయినప్పటికీ మేం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ప్రభుత్వపరంగా లేక ప్రైవేటు పరంగా ఉద్యోగాలు కల్పించడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తాము.

శ్రీ పోతుల రామారావు (కందుకూరు): అధ్యక్షా, క్షేత్రస్థాయి ఉద్యోగాలు చాలా వరకు ఖాళీగా వున్నాయి. ఉదాహరణకు మండలాలలో సర్వేయర్ల పోస్టులు చాలా ఖాళీలున్నాయి. అందువల్ల ప్రజలకు గానీ, ప్రభుత్వానికి గానీ అనేక ఇబ్బందులెదురవుతున్నాయి. కాబట్టి గ్రూప్ వన్, టు, త్రీ పోస్టుల రిక్రూట్‌మెంటు కోసం ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది. పై పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం అనేక మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. కాబట్టి పై పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం ఒక టైమ్ ఫ్రేమ్ చేయాల్సిన అవసరమున్నది. అందువలన ప్రభుత్వం పైన చెప్పిన పోస్టుల భర్తీని ఎప్పటిలోగా ప్రారంభించి ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పెసిఫిక్‌గా చెప్పాలని నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి.రవి కుమార్ (అద్దంకి): స్పీకర్ సర్, ఏపీపీఎస్సీ ఉద్యోగ నియామకాలకు గరిష్ఠ వయో పరిమితిని 33 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. దానిని అమలు చేయాలని కోరుతున్నాను. అట్లాగే సభ్యులు రామారావు గారు చెప్పినట్లు క్షేత్రస్థాయిలో అనేక పోస్టులు ఖాళీగా వున్నాయి. ఉదాహరణకు సర్వేయర్లు ఒక్కొక్కరు మూడు నాలుగు మండలాలకు ఇన్‌ఛార్జ్‌గా వుంటున్నారు. అట్లాగే ఆర్‌డబ్ల్యుయస్‌కు

సంబంధించి ఇంజనీర్లు కూడా ఒక్కొక్కరు మూడు నాలుగు మండలాలకు పని చేస్తున్నారు. దానివల్ల క్షేత్ర స్థాయిలోని పరిపాలన కుంటుపడిపోయింది. కాబట్టి గ్రూప్ వన్,టు, త్రీ మరియు ఫోర్ తదితర ఉద్యోగాలను ఎప్పుడెప్పుడు భర్తీ చేస్తారా, ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందా అని రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎదురుచూస్తున్నారు. కాబట్టి తక్షణమే రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చెయ్యాల్సిన అవసరమున్నది. అట్లాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. కాబట్టి రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ఎప్పటిలోగా జారీ చేస్తారో, నిరుద్యోగ భృతి ఎప్పట్నుంచి కల్పిస్తారన్నది ఈ సభ ద్వారా నిరుద్యోగులకు తెలియజేయాల్సిన అవసరముందని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, మొన్ననే 20వ తేదీన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టాం. ఈ సభలో బడ్జెట్ డిమాండ్స్ పాస్ కావాలి. బడ్జెట్ కూడా ఆమోదం పొందాలి. అవి కాగానే నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకొని ఎవరికైతే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేకపోయామో వారిలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అట్లాగే రిక్రూట్‌మెంటుకు సంబంధించి కూడా గవర్నమెంటు ఉద్యోగాలు కాని లోకల్ బాడీలకు చెందిన ఉద్యోగాలు కాని వేకెన్సీస్ పరిస్థితి తెప్పించుకుంటున్నాము. గవర్నమెంటు ఉద్యోగాలను ప్రభుత్వపరంగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా లోకల్ బాడీ ఉద్యోగాలను కూడా అవసరమైతే పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎలా వీలైతే అలా రిక్రూట్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఇప్పటికే పోలీసు, టీచర్లు మొదలైన పోస్టుల గురించి రెడీ చేసుకోమని ఇన్‌డైరెక్ట్‌గా సూచనలివ్వడం జరిగింది. టీచర్లు, పోలీసు, మినిస్టీరియల్ పోస్టుల రిక్రూట్‌మెంట్ గురించి వేరు వేరుగా చేయవలసి వుంటుంది. వాటికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అట్లాగే ఎవరైతే అర్హులైన నిరుద్యోగులున్నారో వాళ్లకు నిరుద్యోగ భృతి చెల్లించడానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**Q.No.83 (43)**

**సర్వశ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి, ఎం.ఎల్.ఎ.**

అ) రాష్ట్రంలోని చేనేతకారుల సహకార సంఘాలలో అక్రమాలు చోటుచేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత & జౌళి శాఖా మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర)**:

అ) అవునండీ.

ఆ) & ఇ) అవునండీ. రాష్ట్రంలోని 7 జిల్లాలలో గల 145 సంఘాలపై ఆరోపణలు అందాయి. వాటిలో అనంతపురం జిల్లాకు చెందినవి అధికంగా ఉన్నాయి. 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద 142 సంఘాలలో విచారణకు ఆదేశించడమయింది. 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 52వ విభాగం క్రింద 3 సంఘాలపై తనిఖీలకు ఆదేశించడమయింది.

అనంతపురం జిల్లాలోని 3 సంఘాల విషయంలో విచారణ నివేదికలు ప్రభుత్వానికి అందాయి. మిగిలిన 142 సంఘాల విషయంలో నివేదికలు ఇంకా అందవలసి ఉంది. ఈ విషయంలో అనంతపురం జిల్లా కలెక్టరును సత్వరమే తన జిల్లా నివేదికలను పంపాలని కోరడమయింది.

ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో కొన్ని సంఘాలలో అవినీతి జరిగింది. వాటిపై విచారణ ముందుకు జరగకుండా గత ప్రభుత్వంలో ఉన్న ప్రముఖ వ్యక్తులు అడ్డుపడ్డారు. వెంటనే వాటిపై కూడా తప్పకుండా విచారణ జరిపించి త్వరలో బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి.జయనాగేశ్వర్ రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ రంగం తరవాత అత్యంత ప్రాధాన్యత కలిగినది, ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగం చేనేత రంగం. మంత్రి గారు సరైన సమాధానం చెప్పినందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకు వారికి ధన్యవాదాలు. గత పాలకులు ముఖ్యంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని ఎమ్మిగనూరు వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలో జరిగిన అక్రమాల గురించి ఇంతకు ముందు ఒకసారి ఈ సభలో జీరో అవర్‌లో కూడా ప్రస్తావించాను. ముఖ్యంగా 2011లో గత ప్రభుత్వ హయాంలో చేసిన చట్టాలలోని ఒక చట్టంలోని లొసుగులను అడ్డుపెట్టుకుని పవర్‌లూమ్ ద్వారా ఉత్పత్తి అయిన వస్త్రాల విక్రయాలను హ్యాండ్‌లూమ్స్ బిల్లు వేసి బయట మార్కెట్‌లో అమ్మడం జరిగింది. ఆ సొసైటీ బైలాస్‌లో ఈ చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని అక్రమాలు చేయడంతోబాటు ఆ సొసైటీలోని 1444 మంది సభ్యులను తొలగించడం జరిగింది. ఆ విషయంలో కూడా మంత్రి గారు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తక్షణమే ఒక కమిటీని నియమించి ప్రస్తుత బాడీని సూపర్‌సీడ్ చేసి ఆ సొసైటీలో జరుగుతున్న అక్రమాలను నిలువరించాలని కోరుతున్నాను. ఎమ్మిగనూరు వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలో జరిగిన, జరుగుతున్న అక్రమాల వలన కొన్ని వేల కుటుంబాలు నష్టపోతున్నాయి. వెంటనే ఆ సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై

వెంటనే ఎంక్వైరీ కమిటీ వేయాలి. చేనేత కార్మికులు కష్టనష్టాలు ఎదుర్కొంటున్నందున మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేనేత రుణాలు మాఫీ చేయడం అభినందనీయం. నేను మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. ఆ సొసైటీ అక్రమాలపై వెంటనే ఎంక్వైరీ వేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేయకపోతే ఎమ్మిగనూరు వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలో చేనేత కార్మికులకు న్యాయం జరగదు కాబట్టి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): అధ్యక్షా, గౌరవసభ్యులు జయనాగేశ్వర్ రెడ్డి గారు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ సొసైటీ కింద ఉన్న స్థలాన్ని వేలం వేయకుండా నిలువరించాం. దాని మీద వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**MR.SPEAKER: Now Question No.27 (44)**

**ప్రశ్న నెంబరు.27 (44)**

**సర్వశ్రీ పి. రాజన్నదొర పీడిక, ఎం.ఎల్.ఎ.**

అ) అధిక సంఖ్యలో గిరిజనులు నివసించే ఉప-ప్రణాళిక గ్రామాలను అనుసూచిత గ్రామాల జాబితాలో చేర్చిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలోని అట్టి అనుసూచిత గ్రామాల జిల్లా వారీ, మండలం వారీ వివరాలేమిటి?

ఇ) అనుసూచిత గ్రామాల జాబితాలో మరిన్ని గ్రామాలను చేర్చాలనే ప్రతిపాదనలను 25 సంవత్సరాలకు పైగా ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న విషయం వాస్తవమేనా?

ఈ) ఈ గ్రామాలలోని గిరిజనులు తమ రాజ్యాంగపరమైన హక్కులను కోల్పోతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఉ) అయితే, ఆయా గ్రామాలలోని గిరిజనుల రాజ్యాంగపరమైన ప్రయోజనాలు, హక్కులను కాపాడటానికి ప్రభుత్వం తీసుకొనే చర్యలేమిటి?

**గిరిజన సంక్షేమ మరియు సాధికారత శాఖా మంత్రి (శ్రీ రావెల కిశోర్ బాబు):**

అ) అవునండీ.

ఆ) వివరాలతో కూడిన అనుబంధాన్ని సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండీ.

ఈ) కేంద్ర ప్రభుత్వం లాంఛనప్రాయంగా ఆ గ్రామాలను అనుసూచిత ప్రాంతాలలో చేర్చేంత వరకు అనుసూచిత ప్రాంతాలలోని గ్రామాల విషయంలో మాదిరిగా రాజ్యాంగపరమైన హక్కులను కల్పించడం వీలుకాదు.

ఉ) అనుసూచిత ప్రాంతాలలో అట్టి గ్రామాలను చేర్చేంతవరకు, ఈ గ్రామాలలోని షెడ్యూల్డు తెగల వారికి రిజర్వేషన్ నియమావళి ప్రకారం విద్య మరియు సాధికారత అవకాశాలలో రిజర్వేషన్‌లతో సహా గిరిజన సంక్షేమ శాఖ కార్యక్రమం మరియు గిరిజన ఉప–ప్రణాళిక క్రింద వర్తింపచేయడవుతున్నది.

శ్రీ రాజన్నదొర పీడిక(సాలూరు)ః అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ 'సి' ప్రశ్నకు అవునండీ అన్నారు. చాలా సంతోషం. అలాగే 'డి' ప్రశ్నకు సమాధానం చెప్పడం కాదు, రాజ్యాంగపరమైన హక్కులు కల్పించడంలో వీలు కాదని మంత్రిగారు చెప్పడం హర్షణీయం. 'ఈ' ప్రశ్నకు సమాధానంగా విద్యకు, ఉపప్రణాళికకు సంబంధించి కలుగజేస్తామని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన హక్కులు వేరు, చట్టపరమైన హక్కులు వేరు. జీవనానికి ఉన్న హక్కులు వేరు. మేం అడిగేది రాజ్యాంగపరమైన హక్కులు. 1/70 అమలుకావాలంటే షెడ్యూలు ఏరియాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి. ఎల్‌టిఆర్ కావాలని మనకు తెలిసినవే. అలాగే పీసా చట్టం అమలుకావాలన్నా షెడ్యూలు ఏరియాగా గుర్తించాలి. రాజ్యాంగంలో 5వ షెడ్యూలులో గానీ, ఆర్టికల్ 244 వర్తించాలన్నా షెడ్యూలు ఏరియాగా గుర్తించాలి. నాకు తెలిసినంతవరకు ప్రభుత్వం 23 జీవోలు జారీ చేసింది. ఆ జీవోలలో షెడ్యూలు ఏరియాలలో ఉన్నవారికే రాయితీలు, రిజర్వేషన్లు, ఉద్యోగాల కల్పన, సబ్సిడీలు నూటికి నూరు శాతం వర్తిస్తాయి. కానీ ఆయా ప్రాంతాలను షెడ్యూలు ఏరియాగా గుర్తించకపోవడం వలన ఆ ప్రాంతంలోని గిరిజనులు ఆ హక్కులు, ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. 5వ షెడ్యూలు, ఆర్టికల్ 244, 1/70 చట్టం, పీసా చట్టం అమలుచేసినచో రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం గత 25 సంవత్సరాలుగా గిరిజన గ్రామాలుగా ఏజెన్సీ ఏరియాగా గుర్తించకుండా పెండింగ్‌లో ఉన్నాయి. కనీసం ఇపుడైనా తమరు ఆ విషయంలో దృష్టి పెట్టమని కోరుతున్నాను. నాకు తెలిసినంతవరకు 805 గ్రామాలు అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. తాజా సమాచారం నావద్ద లేదు. అవి గాకుండా ఈ మధ్యన విజయనగరం జిల్లా నుంచి 460 గ్రామాలు కొత్తగా చేర్చమని కోరాం. అవి ఏ దశలో ఉన్నాయి? ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు వర్తించకపోతే, గిరిజనులకు రక్షణ కల్పించకపోతే, రాజ్యాంగం

కల్పించిన హక్కులను ప్రజలు పొందలేకపోతే మనం ఎన్ని అవకాశాలు ఇచ్చినా గిరిజనులు లబ్ధి పొందలేదు. వారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. మీ ద్వారా మనవి చేసేదేమంటే, గిరిజన గ్రామాలను, ప్రాంతాలను షెడ్యూలు ఏరియాగా గుర్తించమని గత 25 సంవత్సరాలుగా కోరుతున్నందున ఎప్పటిలోగా గుర్తిస్తారు? ఈ మధ్యనే ఐటీడీయేల గురించి మంత్రి గారికి పంపించడం జరిగింది. కొత్తగా వచ్చినవి కూడా ఎప్పటిలోగా ఇస్తారు? రాజ్యాంగబద్ధమైన హక్కులను గిరిజనులు కోల్పోయారు, ఇప్పటికీ కోల్పోతున్నారు. వారి హక్కులను ఏ విధంగా కాపాడతారని, ఏ విధంగా భర్తీ చేస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

...

శ్రీ రావెల కిషోర్ బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, గతంలో 800 గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించిన మాట వాస్తవం. అయితే రాష్ట్రం విభజింపబడిన తరువాత ఆ 800 గ్రామాలకు గాను 13 జిల్లాల్లో 553 గ్రామాలున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వం చేయవలసిన పని. 5వ షెడ్యూల్‌లో పార్ట్ సి ద్వారా నోటిఫై చేయబడతాయి. నోటిఫై చేయడానికి రాష్ట్రపతికి మాత్రమే అధికారం ఉంది. దీని మీద గతంలో చాలా కరెస్పాండెన్స్ జరిగింది. ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పుడు కూడా సానుకూలమైన ప్రభుత్వం కేంద్రంలో వుంది కాబట్టి తప్పకుండా ప్రాసెస్ చేసి ఈ 553 గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని సభకు తెలియచేస్తున్నాను.

గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు గిరిజనుల అభివృద్ధి కొరకు అనేక విప్లవాత్మకమైన చర్యలు తీసుకుని, వారి అభివృద్ధికి కృషి చేశారు. మొట్ట మొదటిసారిగా సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రవేశ పెట్టిన ఘనత స్వర్గీయ ఎన్‌టి రామారావు గారికి దక్కింది. తెలుగు గిరిజన మాగాణ సమారాధన పేరుతో గిరిజన ప్రాంతాల్లో వున్న గిరిజనులకు భూమి కేటాయించడం కూడా వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే జరిగింది. తరువాత సాంఘిక సంక్షేమ శాఖకు పూలింగ్ పద్ధతిన నిధులు సమకూర్చే విధానం కూడా మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని చెబుతారు గానీ వాస్తవానికి అంతకు ముందే స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పూలింగ్ చేయడానికి 1986వ సంవత్సరంలో ఒక జీఓ కూడా విడుదల చేయడం జరిగింది. అంతేకాకుండా వారు గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు అక్కడే నిద్రపోయి, గుడిసెల్లో వుండి, వాళ్ల కష్టసుఖాలు తెలుసుకుని వాళ్ల కోసం ప్రత్యేక సర్వే సెటిల్‌మెంటు కార్యాలయాన్ని కూడా ఆరోజుల్లోనే ఏర్పాటు చేశారు. ఐటిడిఏలకు ఐఏఎస్ ఆఫీసర్లను నియమించి సింగిల్ లైను అడ్మినిస్ట్రేషన్‌ను అమలు చేయాలన్న విప్లవాత్మకమైన నిర్ణయం కూడా నాటి గౌరవ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు తీసుకున్నారు. 4317 గిరిజన ప్రాథమిక పాఠశాలలను కూడా అప్పట్లో ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా గిరిజన ప్రాంతాల్లో వున్న విద్యా సంస్థలన్నింటిలో స్థానిక గిరిజనులతో భర్తీ చేయాలనే విప్లవాత్మకమైన నిర్ణయం కూడా స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు తీసుకున్నారు.

గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు కూడా అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ డెవలప్‌మెంటు ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ పార్టిసిపేటరీ డెవలప్‌మెంటు ప్రాజెక్టుల ఏర్పాటు నిర్ణయం కూడా ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నారు. గ్రామ గిరిజన అభివృద్ధి సంస్థలను కూడా వారే ఏర్పాటు చేశారు. ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. స్వయం సేవక సహాయ సంఘాలను కూడా వారు ఏర్పాటు చేసి గిరిజనుల్లో పొదుపు ప్రవృత్తిని కూడా పెంపొందించటం, ప్రోత్సహించటం జరిగింది. ప్రత్యేక గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కింది. ఇటీవల పూర్ణ అనే ఒక గిరిజన విద్యార్థిని ఎవరెస్టు పర్వతం ఎక్కి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నుంచి ప్రశంసలు పొందింది. దానికి కారణం గత టిడిపి అధికారంలో వున్న ప్రభుత్వం గిరిజన గురుకులాలను ఏర్పాటు చేయడమే. ఇప్పుడున్న హాస్టళ్లను కూడా క్రమేపీ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చడానికి కూడా మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ట్రైబల్ ప్రాజెక్టు మానిటరింగ్ కూడా అప్పుడే ఏర్పాటు చేశారు. అయితే దురదృష్టవశాత్తూ 2004 నుంచి 2014 సంవత్సరాల మధ్య కాలంలో వున్న గత ప్రభుత్వాలు చేసిన అవినీతి వలన గానీ, గత ప్రభుత్వాలు అనుసరించిన దుర్మార్గమైన ప్రజా వ్యతిరేక కార్యకలాపాల వలన గానీ గిరిజనుల అభివృద్ధి కుంటుపడిందని నేను చెప్పడానికి బాధపడుతున్నాను. సుమారు రూ.4,500 కోట్ల గిరిజనుల ఉపప్రణాళిక నిధులను పక్కదారి పట్టించి వారికి తీవ్రమైన అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వాలకు దక్కింది. రూ.1000 కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను నిధులను కూడా ఖర్చు పెట్టకుండా గత ప్రభుత్వాలు వృధా చేశాయి. నేషనల్ ట్రైబల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వాళ్లు గతంలో లోన్లు ఇచ్చేవాళ్లు. అది కూడా 2008-09 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వానికి ఈ లోన్లు మాకు అవసరం లేదని లేఖ రాశారు. తద్వారా వేలాది మంది నిరుద్యోగ గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం అందించే లోన్లు రాకుండా చేసిన ఘనత గత ప్రభుత్వాలకు దక్కింది. మా ప్రభుత్వం ఆ లోన్లను పునరుద్ధరించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నది. అంతేకాకుండా విలేజ్ ట్రైబల్ డెవలప్‌మెంటు ఏజెన్సీలను కూడా నిర్వీర్యం చేశారు. ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్‌ను) కూడా నిర్వీర్యం చేసి ట్రైబల్స్ అభివృద్ధికి నిరోధకంగా మారిన ఘనత గత ప్రభుత్వాలది. అంతేకాకుండా ఐటిడిఏల్లో ఐఏఎస్ అధికారులను నియమించకపోవడం వలన ఐటిడిఏ పరిపాలన మొత్తం అస్తవ్యస్తంగా మారిపోయింది. దాన్ని సరిచేసి సింగిల్ లైన్ విండో అడ్మినిస్ట్రేషన్ విధానాన్ని పునరుద్ధరించి గిరిజనుల అభివృద్ధి కొరకు, ఐటిడిఏల పరిపాలనా విధానాన్ని పటిష్టం చేయడానికి అన్ని చర్యలను తీసుకుంటున్నాము. భారత ప్రభుత్వం అందించే నిధులను కూడా విడుదల చేయకుండా చేసిన ఘనత గత ప్రభుత్వాలకు దక్కింది. మా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి వుందని చెప్పడానికి ఒక విషయాన్ని సభకు తెలియచేస్తున్నాను. గతంలో గిరిజన శాఖా మంత్రిగా గిరిజనులున్నారు.

భారతదేశంలో ఇంతవరకూ ప్రపంచ గిరిజనోత్సవాన్ని ఏ ప్రభుత్వం కూడా అధికారికంగా జరపలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన మొన్న విశాఖపట్టణంలో అధికారికంగా ప్రభుత్వం గిరిజనోత్సవాన్ని ఆచరించి ఘనంగా వేడుకలను జరుపుకుని అనేకమైన రాయితీలను, పథకాలను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రకటించడం జరిగింది. ఈ విధంగా మా ప్రభుత్వం అన్ని రకాలుగా గిరిజనుల సంక్షేమానికి, గిరిజనుల అభివృద్ధికి మేము కట్టుబడి వున్నాము. మేము మాత్రమే చేయగలము. ఇంకా చెప్పాలంటే గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఎంత అవినీతి చేసి, ఎన్ని నిధులు దారి మళ్లించారో గత ప్రభుత్వాలు ఎంత దుర్మార్గం చేశాయో మా దగ్గర అన్ని లెక్కలు వున్నాయి. ఈ విషయాన్ని గౌరవశాసన సభ్యులు గమనించాలి. మా ప్రభుత్వం చేసే ప్రతీ మంచి పనికి సహకరిస్తే గిరిజనుల సంక్షేమానికి మేము కట్టుబడివున్నాము.

శ్రీ కె.సర్వేశ్వరరావు (అరకు): అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ సత్యదూరమైన సమాధానాలు చెప్పిన పరిస్థితి వుంది. మొన్న జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కూడా ఈ విషయాలు  తెలియపరచడం జరిగింది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం విశాఖపట్టణంలో చేయడం చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు కూడా తెలియచేస్తున్నాను. కానీ ఎంత దుర్మార్గమంటే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ఆహ్వాన పత్రికలో ఒక్క ఆదివాసి పేరు కూడా లేదు. మంత్రి గారు మాట్లాడుతూ భూపంపిణీ కార్యక్రమం ఎన్‌టి రామారావు గారి హయాంలో జరిగిందని చెబుతున్నారు. లక్షలాది ఎకరాల భూపంపిణీ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో జరిగింది. నా నియోజకవర్గంలో లక్షా ఇరవై వేల ఎకరాల భూపంపిణీ జరిగింది. (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER:  Please be seated. Please rise on supplimentaries.

శ్రీ కె.సర్వేశ్వరరావు: గిరిజన విద్యార్థులు చదువుకునే విషయంలో ఆరోజు ప్రభుత్వాలన్నీ గిరిజన ప్రజలను విస్మరిస్తే స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు గిరిజన, దళిత విద్యార్థులు కూడా మైదాన ప్రాంతంలో డబ్బున్న వాళ్లు చదువుకునే కళాశాలల్లో చదువుకోవాలనే ఉద్దేశంతో చర్యలు చేపట్టి ప్రైవేట్ కళాశాలల్లో చదివించిన ఘనత కూడా రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వాలు రూ.200/-, రూ.300/- ఉపకార వేతనాలను ఇస్తే దానిని పెంచి ప్రతీ విద్యార్థినీ ఆదుకునే కార్యక్రమం చేపట్టారు. మహిళా సోదరీమణుల కోసం.....(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Please be seated. You don't make repetitions.

శ్రీ రావెల కిషోర్ బాబుః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారా? ఏ పార్టీకి చెందినవారో అర్థం కావడం లేదు. రాజశేఖర్ రెడ్డి గారి గురించి మాట్లాడితే ఆయన ఎందుకు స్పందిస్తున్నారో తెలియడం లేదు.

MR.SPEAKER: Minister garu, don't make controversy.

శ్రీ రావెల కిషోర్ బాబుః రూ.7500 కోట్లు గిరిజన ఉపప్రణాళిక నుంచి నిధులు మళ్లించిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన రూ.1000 కోట్ల నిధులు ఖర్చు చేయకుండా పోతే అది ఎంత దుర్మార్గమో గౌరవ శాసన సభ్యులకు నా బాధనంతా వ్యక్తం చేస్తున్నాను. దాని మీద స్పందించమని నేను అడుగుతున్నాను. షెడ్యూల్డ్ క్యాస్ట్ ట్రైబల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ నిధులు మాకు వద్దని ఆపివేసిన విషయం వాస్తవం కాదా? ఐటిడిఎలన్నింటినీ నిర్వీర్యం చేసిన ఘనత గత ప్రభుత్వాలది కాదా అని నేను అడుగుతున్నాను. ఇన్ని విషయాలను నేను సభ దృష్టికి తీసుకుని వచ్చి వీటన్నింటిని సరిచేసి మంచి పరిపాలన అందిస్తాము, గిరిజన అభివృద్ధి కోసం పాటుపడతాము, గిరిజన సంక్షేమ కోసం పాటుపడతామని చెబుతుంటే దానిని హర్షించకుండా వాళ్లు గుమ్మడికాయల దొంగేవరంటే భుజాలు తడుముకున్నట్లుగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు.

**MR.SPEAKER: Question No.29 (45) Minister for Municipal Administration.**

**ప్రశ్న నెం.29 (45)　　సర్వశ్రీ పెతకం సెట్టి గాన వెంకట రెడ్డి నాయుడు,**
**పంచకచర్ల రమేష్ బాబు, ఎం.ఎల్.ఎ.లు.,**

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సంవత్సరాల తరబడి అదే స్థానంలో కొనసాగుతున్నారన్న విషయం వాస్తవమేనా ;

ఆ) సదరు కారణంగా పరిపాలన పరమయిన అసౌకర్యాలు ఏర్పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఇ) పట్టణాభివృద్ధి సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయడానికి ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా ?

<u>పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ):</u>

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

...

శ్రీ పెతకం సెట్టి గాన వెంకటరెడ్డి నాయుడు (విశాఖపట్నం-వెస్ట్): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పరిశీలిస్తున్నామని చెప్పినందుకు వారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ అంశం చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ దాదాపు 1977లో కాన్స్టిట్యూట్ అయ్యాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి ఈ నాలుగు జిల్లాలు 'ఉడా'గా ఏర్పాటైయ్యింది. అదే విధంగా విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి విజిఎండిఏగా ఏర్పాటైయ్యింది. అలాగే తిరుపతి ఒక 106 పంచాయితీలతో 1981వ సంవత్సరంలో తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఏర్పాటైయ్యింది. అదే విధంగా పుట్టపర్తి కూడా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఏర్పాటైయ్యింది. అప్పటి నుంచి ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌లో కేవలం వైస్ ఛైర్మన్, సెక్రటరీ, చీఫ్ అర్బన్ ప్లానర్ తప్ప మిగిలిన అధికారులందరూ కూడా ఏళ్ల తరబడి అక్కడే పని చేయడం, రిటైరైపోయేదాకా అక్కడే పని చేసి, ఆఖరికి వారు చనిపోతే ఆ ఖాళీలను కూడా పూరించుకోలేని పరిస్థితిలో ఉండటం జరుగుతోంది.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌లో అనేక రకాల ప్రణాళికలతో కూడిన నగర అభివృద్ధికి దోహదపడే అంశాలు ఉన్నాయి. ఇటీవల చూస్తే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా అనేక ప్రతిపాదనలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఏ రకంగా ఔటర్ రింగ్‌రోడ్ కానివ్వండి, మెట్రోరైల్ కానివ్వండీ, ఎక్స్‌ప్రెస్ వేస్ కానివ్వండీ, మినీ పోర్ట్ కానివ్వండీ, శాటిలైట్ టౌన్‌షిప్స్ కానివ్వండి, ఇవన్నీ ప్రతిపాదన చేసేటప్పుడు ఎఫీషియంట్ వర్క్ మెన్లను కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ అప్పట్లో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటైనప్పుడు ఎన్ఎంఆర్‌లను తీసుకోవడం జరిగింది. అప్పుడు ఎన్ఎంఆర్‌లుగా రిక్రూటైన వారందరూ ప్రమోషన్లు పొంది, ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా, ప్లానింగ్ ఆఫీసర్లుగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌లో పని చేయడం ఒక్కసారి మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అంతేకాకుండా వేరే డిపార్ట్‌మెంట్ల నుంచి డెప్యుటేషన్ మీద రావాలని చాలా మందికి వుంటుంది. ఎందుకంటే టౌన్స్‌లో ఈ అడ్మినిస్ట్రేషన్ ఉండటం వలన సహజంగానే సిటీస్‌లో ఉండాలనే తలంపుతో వేరే డిపార్ట్‌మెంట్ల నుంచి డెప్యుటేషన్ మీద రావాలనే ఆలోచనతో చాలా

మంది రావడం జరుగుతోంది. ఆ విధంగా డెప్యుటేషన్ మీద వచ్చేటువంటి ఆఫీసర్లు, వారి కేడర్‌తో సంబంధం లేకుండా, ఉదాహరణకు సూపరింటెండెంట్ కేడర్‌కి అర్హతలు కలిగిన వ్యక్తులు సీనియర్ అసిస్టెంట్ కేడర్‌లోనైనా రావడానికి సిద్ధపడి వచ్చి జాయినైన తర్వాత ఇగో ప్రాబ్లమ్స్‌తో వారి పనులను కూడా సరిగా చేయని పరిస్థితుల్లో అక్కడ వారు విధులు నిర్వహించడం జరుగుతోంది. కొన్ని డిపార్ట్‌మెంట్ల నుంచి ఉదాహరణకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా వేరే డిపార్ట్‌మెంటు నుంచి మనం డెప్యుటేషన్ మీద తీసుకొచ్చిన వ్యక్తికి ఇక్కడ రూ.1,70,000 ఇంక్లూడింగ్ పెన్షన్‌కి సంబంధించి గానీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంటుగానీ ఇవ్వడం జరుగుతుంది. ఈ రకంగా ఎక్కువ శాలరీ వస్తుందనే ఉద్దేశంతో చాలా మంది ఈ డిపార్ట్‌మెంటుకు వస్తున్నారు. అందువల్ల దీనికి సంబంధించి నేను మనవి చేయదలచుకున్నదేమంటే రెవెన్యూ డిపార్ట్‌మెంటు నుండి గానీ, మున్సిపల్ కార్పోరేషన్ డిపార్ట్‌మెంట్స్ నుంచి గానీ మాత్రమే ఉద్యోగులను డెప్యూటేషన్ మీద తీసుకొని ఉంటే ఈ సమస్యలు ఉండేవి కావు. నేను మంత్రి గారిని ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రోజు ఉన్న సర్వీసు రూల్స్‌ను అమెండ్ చేయాల్సిన అవసరం ఉంది. అర్బన్ డెవలప్‌మెంట్ యాక్ట్‌ను అమెండ్ చేసి మున్సిపల్ కార్పోరేషన్స్‌లో పని చేసే ఉద్యోగులను గానీ, గవర్నమెంటు రూల్స్‌ను అమెండ్ చేసుకుంటూ, గవర్నమెంటులో ఎఫిషియంట్ ఆఫీసర్స్ ఎవరైతే ఉంటారో అలాంటి వాళ్లందరినీ కూడా రిక్రూట్ చేసుకొని ఇంటర్నల్ ట్రాన్స్‌ఫర్స్ అయ్యే విధంగా, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుండి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకైనా, లేక మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండైనా ఇంటర్నల్ ట్రాన్స్‌ఫర్స్‌కు అనుకూలంగా మనం అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చి వాళ్లను తీసుకున్నట్లయితే ఎఫీషియన్సీ పెరుగుతుంది, టౌన్స్ డెవలప్ అవుతాయనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పంచకర్ల రమేష్ బాబు (యలమంచిలి) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ బదిలీల విషయమై పరిశీలిస్తున్నామని చెప్పారు. మంత్రి గారికి ధన్యవాదాలు. పరిశీలించడమే కాకుండా తప్పనిసరిగా చేయవలసిన పరిస్థితి అక్కడ ఉంది. ఎంతో మంది గతంలో అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న వారు కూడా అదే ప్లేస్‌లో పని చేస్తున్నాను. ఒక్కసారి ఉడాలో ఉద్యోగం వస్తే అక్కడే రిటైర్ కావడం అనేది సరైన పద్ధతి కాదని అక్కడి ప్రజలు భావిస్తున్నారు. ఎవరైనా పనుల మీద వెళ్లినా కూడా ఒక్క రోజులో పూర్తయ్యే పనిని నెలల తరబడి తిప్పించుకోవడం, ఎంతో మంది మీద కేసులు ఉన్నప్పటికీ, అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ, గతంలో సీబీఐ ఎంక్వైరీలు జరిగిన సందర్భంలో కూడా వారికి స్థానచలనం లేకుండా అక్కడే కొనసాగించడమనేది సరైన పద్ధతి కాదని అక్కడి ప్రజలు కూడా భావిస్తున్నారు. దయచేసి బదిలీల విషయాన్ని సీరియస్‌గా పరిశీలించమని మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా ఎంతో మంది ప్రజలు అక్కడ ఇబ్బందిపడుతున్నారు. ఎవరు వెళ్లినా సరిగ్గా స్పందించకపోవడం, భయము, బాధ్యతలేని పరిస్థితులు అక్కడ కొనసాగుతున్నాయి. దయచేసి బదిలీల విషయాన్ని సీరియస్‌గా పరిశీలించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (గుంటూరు-ఈస్ట్) : అధ్యక్షా, ముందుగా నమస్కారాలను తెలియజేస్తున్నాను. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 200 మురికి వాడలు ఉన్నాయి. అవన్నీ లోతట్టు ప్రాంతంలో ఉన్నాయి. కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఒక్కొక్క ఇంట్లో నాలుగు కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇలాంటి గుంటూరు నగర పాలక సంస్థలో 10 పంచాయితీలు విలీనమై ఉన్నాయి. నగర పరిధిలో నివసించే పౌరుల సంఖ్య కూడా పెరిగింది. నగర పాలక సంస్థ నందు పౌరులకు తగిన సౌకర్యాలను అందించుటకు తగిన సిబ్బందిని కూడా పెంచవలసిన ఆవశ్యకత కలదు. మరి ప్రభుత్వం వారు జి.ఒ.ఎంఎస్ నెం.151 తేది 18.07.2011 నందు గుంటూరు నగర పాలక సంస్థ వివిధ విభాగాలకు, వివిధ హోదాల్లో 105 పోస్టులను మంజూరు చేశారు. వాటిలో కేవలం కొన్ని పోస్టులను మాత్రమే భర్తీ చేశారు. మిగిలిన పోస్టులను కూడా భర్తీ చేసినచో నగర పౌరులకు సేవలను అందించుటకు అవకాశం కలదు. ఉదాహరణకు అతి ముఖ్యమైన చీఫ్ మెడికల్ ఆఫీసర్, డెప్యూటీ కమీషనర్, సెక్రటరీ, ఎడ్యుకేషనల్ ఆఫీసర్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, శానిటరీ మేస్త్రీలు, అకౌంట్ ఆఫీసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సిన అవశ్యకత కలదు. కనుక తక్షణమే తదనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్) : అధ్యక్షా, ఇది వరకు బ్యాంకుల్లో ఉద్యోగం వస్తే పెళ్లి చేసుకోవడానికి అమ్మాయిలను తొందరగా ఇచ్చేవారు. ఇప్పుడు విశాఖపట్నం 'ఉడా'లో గనుక ఉద్యోగం వస్తే మిగిలిన ఏ డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధం లేకుండా వారికి చాలా ప్రయారిటీనిస్తున్నారు. ఎందుచేతనంటే ఒక్కసారి ఉద్యోగం వస్తే రిటైర్మెంట్ అయ్యేంతవరకు అక్కడే ఉంటారు. వారి మీద ఎన్ని అవినీతి ఆరోపణలు ఉన్నా వాళ్లకు ట్రాన్స్‌ఫర్లు ఉండవు. దయచేసి మంత్రి గారు తప్పనిసరిగా ఈ యాక్ట్‌ను అమెండ్ చేయకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ డెవలప్‌మెంటు అనేది ఉండదు. మరొక విషయమేమంటే ఒక్కసారి ఆ శాఖలో జాయినైన తర్వాత ముప్పై సంవత్సరాలు, నలభై సంవత్సరాలు వచ్చే వరకు కూడా ఉండిపోవడం వలన లేటెస్ట్ పరిజ్ఞానం కూడా వారికి అర్థం కావడం లేదు. తప్పనిసరిగా ఇతర డిపార్ట్‌మెంట్స్ నుంచి డెప్యూటేషన్ మీద తీసుకొచ్చి ఇక్కడ ఉన్న వారిని అక్కడికి మార్చకపోతే చాలా అన్యాయం జరిగిపోతోంది.

శ్రీ పి.నారాయణ (మునిసిపల్ శాఖా మంత్రి) : అధ్యక్షా, గవర్నమెంటు డిపార్ట్‌మెంటు రూల్స్ అనేవి కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాలోని ఆర్టికల్-309 ప్రకారం ఫ్రేమ్ చేయబడినవి. అదే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విషయానికి వచ్చేసరికి 1975 యాక్ట్ ప్రకారం, విశాఖపట్నం జీఓ నెం.560 తేది.29.06.1982 ప్రకారం, విజిటిఎం జీఓ నెం.94 తేది.18.02.1986 ప్రకారం, తిరుపతి జీఓ నెం.368 తేది.31.07.1985 ప్రకారం రూల్స్ ఫ్రేమ్ చేయబడ్డాయి. ఈ యొక్క అర్బన్ డెవలప్‌మెంట్ రూల్స్‌కి గవర్నమెంట్ డిపార్ట్‌మెంటల్ రూల్స్‌కి చాలా వేరియేషన్

ఉండటం వల్ల, వాటిని syncronise చేసి యూనిఫై చేయడానికి ప్రయత్నిస్తున్నాం. అది యూనిఫై చేసి తర్వాత ఈ యొక్క ట్రాన్స్‌ఫర్స్‌ని చేస్తాము.

**MR.SPEAKER: Question No. 36 (46) Minister for Social and Tribal Welfare.**

ప్రశ్న నెంబరు: **36 (46)** **శ్రీ పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే**

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) ఆంధ్రప్రదేశ్‌లో 2012-13 మరియు 2013-14 విద్యా సంవత్సరాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థుల జిల్లా వారీ సంఖ్య;

ఆ) 10వ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులందరికి ప్రవేశాలను సమకూర్చలేకపోవడం జరిగిందన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఇంటర్మీడియేట్, ఆపై తరగతులకు గిరిజన విద్యార్థుల చదువులను కొనసాగించడం కొరకు ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమం మరియు సాధికారత, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిశోర్‌బాబు):**

అ) ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైన విద్యార్థులు:

| సంవత్సరం | 2012-13 | 2013-14 |
|---|---|---|
| అ) గురుకులం | 2521 | 2682 |
| ఆ) ఆశ్రమ పాఠశాల | 7836 | 4191 |
| ఇ) హాస్టళ్లు | 1753 | 1541 |
| మొత్తం | 12110 | 8414 |

జిల్లావారీ, సంస్థల వారీగా గురుకుల పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని చూపుతూ అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల (గ్రేడ్ పాయింట్స్) అర్హత మరియు మంజూరైన సీట్ల సామర్థ్య ప్రాతిపదికపై గిరిజన సంక్షేమ నైవాసిక జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను సమకూర్చడమవుతుంది. అయితే, ఇప్పటికే మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్‌లో (422) సీట్లు ఖాళీగా ఉన్నాయి.

అ) మొదటి సంవత్సరం మంజూరైన సీట్లు - 5030

ఆ) మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు- 4608

ఇ) ఖాళీగా ఉన్న సీట్లు - 422

ఇ) అయితే, గిరిజన సంక్షేమ నైవాసిక జూనియర్ కళాశాలల్లోకి అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు ప్రవేశాలను కోరుకొన్నట్లయితే అట్టి సందర్భాలలో సంబంధిత జిల్లాల పి.ఓ. ఐటిడిఎ ప్రతిపాదనల ఆధారంగా అదనపు సీట్లను మంజూరు చేయడమవుతున్నది.

అధ్యక్షా, ఎస్ఎస్సి పాస్ అయినటువంటి విద్యార్థుల సంఖ్య మరియు వివరాలను గౌరవ శాసనసభ్యులకు ఇవ్వడం జరిగింది. 2012-13వ సంవత్సరంలో 23జిల్లాలకు సంబంధించి 12,110 మంది విద్యార్థులు పదవ తరగతి పాస్ అయినారు. అదే విధంగా 2013-14వ సంవత్సరంలో 8,414 మంది విద్యార్థులు పదవ తరగతి పాస్ అయినారు. పదవ తరగతి నందు ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి ఇంటర్మీడియేట్ నందు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్స్ ఇస్తున్నాం. అడ్మిషన్స్ ఇవ్వకపోవడమనే సమస్యే లేదు. అదేవిధంగా రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల ఖాళీలను పూరిస్తున్నాం. అదనంగా సీట్లు కావాలంటే అవసరమైన కళాశాలల్లో అదనపు సీట్లను పెంచి అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతోంది. ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసిన విద్యార్థుల విషయంలో వారు పై చదువులు చదవాలనే ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించి ఆ దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యనభ్యసించే వారికి కూడా "అంబేద్కర్ విద్యా నిధి" అనే పథకం క్రింద ప్రతి విద్యార్థికి రూ.10.00 లక్షల వన్‌టైమ్ గ్రాంట్‌ను ప్రభుత్వం తరఫున అందించడం జరుగుతోంది. అవసరమైతే అదనంగా మరో రూ.5.00 లక్షల గ్రాంట్ ఇవ్వడానికి కూడా ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తోంది. గిరిజన విద్యార్థుల విషయంలో ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటోందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్టేట్‌మెంట్ చూసిన తరువాత ఇప్పుడిప్పుడే గిరిజన విద్యార్థులు చదువులో బాగా ముందుకు వెళ్తున్నారనే విషయం స్పష్టంగా కనబడుతోంది. ముఖ్యంగా 2008వ సంవత్సరం నుంచి ఎక్కువ మంది గిరిజన విద్యార్థులు పదవ తరగతి పాస్ అవుతున్నారు. తదుపరి ఇంటర్మీడియేట్ విద్య అనేది చాలా కీలకం. గిరిజన విద్యార్థులు పదవ తరగతి పాస్ అయిన తరువాత ఆ వాతావరణానికి, ఆ ప్రాంతానికి, ఆ కాలానికి అలవాటుపడిపోయి మరొకచోట ఇంటర్మీడియేట్ విద్యకు సంబంధించిన అడ్మిషన్ ఇచ్చినా గానీ వెళ్లి చదువుకునే పరిస్థితి ఉండదు. కాబట్టి గిరిజన విద్యార్థులు ఎక్కడైతే పదవ తరగతి పాస్ అవుతారో, అక్కడే ఉన్న గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో చదివేందుకు ఉత్సాహం చూపిస్తారో వారందరికి ఇంటర్మీడియేట్ విద్య నందు అడ్మిషన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లైతే తప్పనిసరిగా గౌరవ మంత్రి గారు చెప్పినట్టుగా గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులకై విదేశాలకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారు. కాబట్టి ఇంటర్మీడియేట్ విద్య అనేది చాలా కీలకం.

ప్రతి సంవత్సరం గిరిజన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది. ముఖ్యంగా విజయనగరం జిల్లా విషయానికొస్తే 2008-09వ సంవత్సరం నుంచి 97% తగ్గకుండా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఉంది. ఇప్పుడేమో రాష్ట్రం మొత్తం విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత శాతానికి యావరేజ్‌గా గిరిజన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వస్తోంది. ప్రతి సంవత్సరం గిరిజన విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. అయితే సీట్లు మాత్రం నాలుగు గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 630 సీట్లు మాత్రమే విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. గౌరవ మంత్రి గారు చెబుతున్నట్టుగా అందరు గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలి, విదేశాలకు వెళ్లి ఉన్నతోద్యోగం చేయాలంటే అడ్మిషన్స్ సంఖ్యను పెంచాల్సిన అవసరముంది. ప్రతి ప్రభుత్వాన్ని తాను అదే కోరుతుంటాను. ఆనాడు స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారి దగ్గర నుంచి, డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి వరకు ఆ తరువాత శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి వరకు కూడా ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉన్నా నేను గిరిజన విద్యార్థుల సంక్షేమాన్నే కోరుతున్నాను.

అధ్యక్షా, మా విజయనగరం జిల్లాకు సంబంధించి మూడు గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు మంజూరు చేయాలని ఇప్పటికే సంబంధిత శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఐటిడిఏ పి.ఓ. గారు ప్రభుత్వానికి లేఖలు వ్రాయడం జరిగింది. 1700 సీట్లకు అడ్మిషన్స్ సంఖ్యను పెంచమని లేఖలో తెలియజేశారు. కానీ ఆ 1700 సీట్లు కూడా సరిపోవు. ఎందుకంటే ఈ సంవత్సరం 2000 మంది గిరిజన విద్యార్థులు పదవ తరగతి పాస్ అయినారు. కాబట్టి మా జిల్లా అధికారులు కోరిన విధంగా జిల్లాకు మూడు గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఇవ్వండి. ఆ కళాశాలల్లో ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం జూనియర్ ఇంటర్మీడియేట్ కోర్సుల్లో అమ్మాయిలకు, అబ్బాయిలకు సెపరేట్‌గా ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి (కోవూరు): థ్యాంక్యు సార్, నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం అత్యధికంగా గిరిజన ప్రజలు నివసించేటటువంటి ప్రాంతం. గతంలో నేను శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో సుమారు 20ఎకరాల భూమిలో ఐటిడిఎ ఆధ్వర్యంలో నడిచేటట్టుగా గిరిజన బాలికల కోసం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించడం జరిగింది. దాదాపు 1,500 గిరిజన విద్యార్థులు ఆ గురుకుల పాఠశాలలో చదువు నభ్యసించేటటువంటి పరిస్థితి ఆనాడు కల్పించాం. ఇటీవల "బడి పిలుస్తోంది" అనే కార్యక్రమం క్రింద ఆ స్కూల్‌ను సందర్శించి అక్కడే విద్యార్థులతో మరియు వారి తల్లిదండ్రులతో ఒక సమీక్షను నిర్వహించడం జరిగింది. ప్రధానంగా పదవ తరగతి పూర్తిచేసిన గిరిజన బాలికలను ఇంటర్మీడియేట్ విద్య నందు అడ్మిషన్ ఇప్పించకుండా పదవతరగతి వరకే చదివించి తరువాత పెళ్లిళ్లు చేసి పంపే పరిస్థితి అక్కడ కనబడుతోంది. కాబట్టి ఇప్పటికే నిర్మించి ఉన్న 20 ఎకరాల విస్తీర్ణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్, డిగ్రీ కోర్సులను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అత్యధికంగా గిరిజన ప్రజలు నివసించేటటువంటి కోవూరు నియోజకవర్గంలో వారిని ఆదుకోవాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికుంది. సమాజంలో ఉన్న అసమానత అనేది తొలిగిపోయి ప్రతి పేద గిరిజనుడు ఆర్థికంగా నిలబడాలనే ప్రభుత్వ పవిత్రాశయంతో గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తోన్న పరిస్థితుల్లో తమరిద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఏమిటంటే, ఖచ్చితంగా కోవూరు నియోజకవర్గంలోని గిరిజన గురుకుల పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి అక్కడే జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలి. దయచేసి సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా తమరిద్వారా సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబు: అధ్యక్ష, గౌరవ సభ్యులు శ్రీ పోలమ్‌రెడ్డి శ్రీనివాసుల రెడ్డి గారు మరియు శ్రీ పీడిక రాజన్నదొర గారు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మనకు 37 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలున్నాయి. వాటిల్లో మొత్తం 422 ఖాళీ పోస్ట్‌లను పూరించాల్సి ఉంది. కాబట్టి గౌరవ సభ్యులు చెప్పినటువంటి అంశాలను నోట్ చేసుకున్నాను. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం, వారి అభ్యున్నతి కోసం కట్టుబడి ఉందనే విషయాన్ని మరొకసారి తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER: Question No. 53 (47) Minister for Irrigation**

**ప్రశ్న నెంబరు: 53 (47)** **శ్రీ కదిరి బాబురావు,ఎమ్మెల్యే**

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) ప్రస్తుతం ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు పురోగతి ఏ దశలో ఉంది;

ఆ) ప్రాజెక్టు పూర్తికాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి తేబడిందా;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఏమిటి?

**<u>సాగునీటి శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):</u>**

అ) ప్రస్తుతం 63 శాతం పనులు పూర్తయ్యాయి.

ఆ) అవునండి.

ఇ) i) పనులు పురోగతిలో ఉన్నాయి. టన్నెల్స్‌ను పూర్తి చేసిన తరువాత శ్రీశైలం రిజర్వాయరు నుండి నీటిని విడుదల చేయడమవుతుంది. అది సుమారు 2సంవత్సరాల సమయం పడుతుంది.

ii) భూసేకరణ, ఆర్ & ఆర్ పనుల కోసం శాఖ ఉద్దేశించినట్లుగా ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో తగిన నిధులను సమకూరుస్తున్నది.

iii) ఆర్ & ఆర్ కార్యకలాపాలు, ముంపుకు గురైన గ్రామాల పనులు రెండింటికి భూసేకరణ వేగవంతమయ్యేలా చూడడమవుతున్నది.

శ్రీ కదిరి బాబురావు (కనిగిరి): అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని ఫ్లోరైడ్ మరియు కరువు పీడిత ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడానికి గాను ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. తద్వారా ప్రకాశం జిల్లానే కాకుండా పొరుగునున్న నెల్లూరు, కడప జిల్లాల్లోని మొత్తం 29 మండలాలను కలుపుకుంటూ మొత్తం 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అదే విధంగా 15.25 లక్షల మందికి తాగునీటి అవసరాలను తీర్చాలనేదే వెలిగొండ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం. అందుకు గాను శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 43.50 టి.యం.సి.ల వరద నీటిని మళ్లించి కొల్లమ్ వాగు దగ్గర మరియు నల్లమల్ల సాగర్ రిజర్వాయర్ నందు స్టోర్ చేయాలనేది ప్రతిపాదన ఉంది.

అధ్యక్షా, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న కనిగిరి నియోజకవర్గంలో బి.సి.పల్లె మండలంతో పాటు, హనుమంతునిపాడు మండలం, కనిగిరి, చంద్రశేఖరాపురం మండలాలతో పాటు, పామూరు మండలాల్లోని ప్రజలు తాగునీటికి, సాగునీటికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఆయా మండలాల్లో ఫ్లోరైడ్ వల్ల చాలా మంది క్యాన్సర్, కిడ్నీ సమస్యల వంటి వ్యాధులకు గురై తాగునీరు లేనందున చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అంటే 2008వ సంవత్సరంలోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందని ఆనాటి  ప్రభుత్వం చెప్పింది. కానీ ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి పురోగతి సాధించలేదు. అందుకు కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అందరూ భావిస్తున్నారు.

అధ్యక్షా, ఇంకో విషయమేమిటంటే, ఆనాటి ముఖ్యమంత్రి  డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు ఒక కామధేనువు, కల్పవృక్షం లాంటిదిగా ఉండేది. ఆనాటి పాలకులకు కనకవర్షం కురిపించేదిగా వెలిగొండ ప్రాజెక్టు ఉండడం వల్లే నిర్మాణం పురోగతి సాధించలేదు.  అంతేగాకుండా  వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం అంచనాను రూ.1,600.00 కోట్ల నుంచి సుమారు రూ.5,150.00 కోట్లకు గత ప్రభుత్వాలు  పెంచడం జరిగింది. అందులో కూడా ఇంతవరకు రూ.3,500.00 కోట్లు మాత్రమే ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా ఈస్టర్న్ బ్రాంచ్ కెనాల్ నిర్మాణానికి  గాను  అంచనా వ్యయాన్ని రూ. 778.00 కోట్ల నుంచి రూ.1,129.00 కోట్లకు ఆనాటి ప్రభుత్వం పెంచింది. వెస్టర్న్ బ్రాంచ్ కెనాల్ నిర్మాణానికి గాను అంచనా వ్యయాన్ని రూ. 150.00 కోట్ల నుంచి రూ. 750.00 కోట్లకు పెంచి సుమారు 600.00 కోట్లను ఆనాటి పాలకులు దోచేశారు. అందువల్లే ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని నేను భావిస్తున్నాను. కేవలం ఆరు నెలల వ్యవధిలో వెలిగొండ ప్రాజెక్టు మీద అంచనా వ్యయాన్ని రూ.1,000.00 కోట్లకు ఎలా పెంచారు?  సిమెంట్, స్టీల్ ధరలు పెరగకుండానే అంత మొత్తంలో  అంచనా వ్యయాన్ని పెంచడానికి కారణాలేమిటి?  అందుకు కారణం డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి హయాంలో జరిగిన "జలయజ్ఞం కార్యక్రమం" క్రింద జరిగిన  "ధనయజ్ఞం" కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను.    ఒక వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కేవలం ఆరు నెలల వ్యవధిలోనే సుమారు రూ.1,000.00 కోట్లు అక్రమంగా తరలివెళ్లడం వల్లే ప్రాజెక్టు నిర్మాణం ఎటువంటి పురోగతిని సాధించలేదని నేను గట్టిగా నమ్ముతున్నాను.  వరదజలాలపైన ఆధారపడే వెలిగొండ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు సక్రమంగా లేకపోవడం వల్ల రాష్ట్ర విభజన అనంతరం శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యంతో లేని పరిస్థితి కనబడుతోన్న నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వెలిగొండ ప్రాజెక్టుకు వరదనీరు తరలింపు అనేది  సందేహాస్పదంగా ఉంది. కాబట్టి  వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?  వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం బడ్జెట్‌లో కేటాయింపులేమైనా ఉన్నాయా?  తమరిద్వారా గౌరవ మంత్రి గారిని పూర్తి సమాచారం ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

...

మిస్టర్ స్పీకర్ : ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూర్): అధ్యక్షా, మంత్రి గారిని నేను కోరేది ఏమనగా, ఇది అత్యంత వెనుకబడిన ప్రాంతపు ప్రజలకు సంబంధించిన ప్రాజెక్టు. ఇపిసీ కింద తీసుకున్న ఈ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది? మొత్తం ప్రాజెక్టు కాస్ట్ ఎంత? ఈ వేళ ఆ ప్రాజెక్టు అంచనాలు పెరిగిన మాట వాస్తవమేనా? పెరిగితే ఎంతకు పెరిగాయో స్పష్టం చేయాల్సిందిగా తమద్వారా నేను కోరుతున్నాను. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అనుకున్న సమయానికి ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన దానికి కారణాలు ఏమిటి?ఎందుకంటే అధ్యక్షా ఆ ప్రాంతపు ప్రజలకు త్రాగు నీరు, సాగు నీరు అందించే ప్రక్రియలో భాగంగా ఒక ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా తీసుకొని కూడా ఇప్పటి వరకు పూర్తిచేయక పోవడానికి కారణాలేమిటి?ఉన్న అంచనాలు వందల కోట్లకు పెరుగుతున్నాయి కానీ అక్కడున్న ప్రజలకు గానీ, రైతులకు గానీ, మేలు జరిగే పరిస్థితులు కనపడటం లేదు. కాబట్టి గౌరవ మంత్రి గారిని నేను స్పష్టంగా కోరేదేమనగా ప్రాజెక్టు అంచనాలు ఎంత ఏమేరకు పెరిగాయి?పెరిగిన అంచనాలతో ఈ రోజున్న ప్రాజెక్టు కాస్ట్ ఎంత?నిర్ధేశిత సమయంలోగా ప్రాజెక్టు పూర్తి చేయలేకపోడానికి కారణాలేమిటి?దానికి సంబంధించిన వ్యక్తుల మీద ఏవైనా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా?ఎప్పటిలోగా పనులు పూర్తి చేయగలుగుతారో చెప్పాల్సిందిగా తమద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జంకె వెంకటరెడ్డి గారు..

శ్రీ జంకె వెంకటరెడ్డి (మార్కాపూర్) : అధ్యక్షా తేది 5.3.1996న ఆనాడు మీరు నీటిపారుదల శాఖా మంత్రి గాను, నేను శాసన సభ్యుని గాను, ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి ఆనాటి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఈ ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేశాం. ఆనాటి నుండి 2004వ సంవత్సరం వరకు ఆ ప్రాజెక్టుపై రూ.100కోట్లు వెచ్చించి పనులు ప్రారంభం చేయాలని చెప్పారు. కానీ అలా జరగని కారణంగా ఆప్రాజెక్టు ఆనాడు ఆగిపోయింది. అనంతరం 2004వ సంవత్సరంలో డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 2005వ సంవత్సరంలో ప్రారంభం చేసి ఈనాడు కాకర్ల, గొట్టిపడియ, సుంకేసుల గ్రామాల ట్యాంక్స్ పూర్తిచేసి సొరంగ త్రవ్వకాల పనుల్ని ఆయన ప్రారంభం చేశారు. ఆయా పనులకు గాను ఆనాడే రూ.2000కోట్లుగా నిర్ధారించారు. పనులు ప్రారంభం అయ్యాయి.

మొదటి సొరంగం త్రవ్వకాలు 12కిమీ. రెండవ సొరంగం త్రవ్వకం 6.కిమీలు పూర్తయ్యిందన్నారు. ఆయా పనులు పూర్తి చేసేందుకు ఈనాడు నిధులున్నాయా? నిధులు

నిలుపుదల చేశారు అని తెలిసింది. ప్రస్తుతం 2014-15వ సంవత్సరంలో ఆయా పనులు పూర్తి చేసేందుకు ఎన్నికోట్ల నిధులు వెచ్చించారు? నికర జలాలు ఎన్ని అనేది ఇప్పటికీ తెలియ లేదు. శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఆ ఘనత వారికే దక్కుతుంది. మూడు జిల్లాలకు ముచ్చటైన ప్రాజెక్టు ఈ వెలిగొండ ప్రాజెక్టు. మాకు త్రాగునీరు, సాగు నీరు అందించి, మా ప్రజల్ని నీటి దహం నుండి రక్షించాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

(వైఎస్ఆర్.పార్టీ సభ్యులు తమ సభ్యుడు మాట్లాడేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరుతూ అభ్యంతరం వ్యక్తం చేశారు.)

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారు.

(సభ్యులు శ్రీ శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి)ః (మైకు లేకుండా) మా సభ్యులు మాట్లాడుతుంటే మైకు కట్ చేస్తారు, అధికారపక్ష పార్టీ సభ్యులు మాట్లాడే సమయంలో మైకు కట్ చేయరు సార్)

MR.SPEAKER ; You are not Supreme. Please understand.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం)ః అధ్యక్షా, 2004వ సంవత్సరంలో రూ.765కోట్లతో ఈ ప్రాజెక్టు ప్రారంభం అయింది. ఈ రోజు దగ్గర, దగ్గర 15జి.వో.ల పేరుతో రూ.5,150కోట్లకు ఈ పనులు చేరాయి. గత ప్రభుత్వం చెప్పిన ప్రకారమే జూన్ 2018వ సంవత్సరానికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా సభ్యులు శ్రీ కె.బాబురావు గారు చెప్పిన విధంగా ఆ నియోజక వర్గం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం. ఏదైతే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోఅత్యంత వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నాయో, ఆయా ప్రాంతాల ప్రజలకు ఆ ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగిఉంది. ఖచ్చితంగా అంచనాలు తయారు చేసుకొని సమయానికి పనులు పూర్తి చేసినట్లైతే ఈ రోజు శ్రీశైలం డ్యామ్ వరద జలాలు ఆయా వెనుకబడిన మూడు జిల్లాలోని ప్రాంతాలకు చెందిన దాదాపు 30మండలాలకు నీరు వచ్చిచేరి ఉండేది. దురదృష్టం ఏమిటంటే మొదటి జివో.2004వ సంవత్సరంలో రూ.765కోట్లతో ప్రారంభం అయ్యి అనంతరం జివో.లపై జివో.లను ఇచ్చుకుంటూ రూ.5,150కోట్లకు చేర్చారు. తప్పకుండా ఈ రెండు సంవత్సరాల్లో టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జూన్ 2018 నాటికి ఎట్టి పరిస్థితుల్లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేయాలనే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సరిహద్దులు గల మూడు, నాలుగు రాష్ట్రాల మధ్య ఏర్పడిన జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేసిన బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్

ముందు జరిగిన వాదనల సందర్భంలో ఈ వెలిగొండ ప్రాజెక్టు ప్రాముఖ్యత అనే వాదన వినిపించి ఉండి ఉంటే మనకు నిఖర జలాలు అంది ఉండేది. దురదృష్టం ఏమంటే 2004వ సంవత్సరంలో బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ప్రారంభం అయింది. ఇటీవలే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు వచ్చింది. అఖిల పక్షాలన్నీ ప్రధానమంత్రి గారిని కలిశాయి. ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటీషన్ వేయని పరిస్థితిల్లో తదుపరి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గానూ, శాసన సభ్యునిగా ఉన్న నన్ను కలుపుకొని స్పెషల్ లీవ్ పిటీషన్ సుప్రీంకోర్టులో వేయడం జరిగింది. అనంతరం ఆ నాటి ప్రభుత్వం కళ్లు తెరచి ప్రభుత్వం తరఫున స్పెషల్ లీవ్ పిటీషన్ సుప్రీం కోర్టులో వేయడం జరిగింది.

బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ముందు బేసిన్ స్టేట్స్ అయిన నాలుగు రాష్ట్రాల మధ్య చర్చ జరుగుతోంది. అదేవిధంగా సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పీ. పెండింగ్ ఉంది. తప్పకుండా ఈ ప్రభుత్వం, సభ్యులు శ్రీ కె.బాబురావు గారు చెప్పినట్లు వెనుకబడిన ప్రాంతంలోని 15వేల ఎకరాలకు నీరు అందించేందుకు వెలిగొండ ప్రాజెక్టు ప్రాధాన్యత ఇస్తాం. తప్పకుండా జూన్ 2018 నాటికి టన్నెల్ పనులు వేగవంతం చేస్తాం. శాసన సభా సమావేశాల అనంతరం శాసన సభ్యులను పిలిచి ఏయే పనులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందో నిర్ణయిస్తాం. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రాధాన్యతా క్రమంలో పనులన్నీ పూర్తి చేస్తాం. ప్రజలకు ప్రాజెక్టును అందించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

**MR. SPEAKER: Question No.62 (48) Minister for Labour and Employment, Youth Sercies and Sports.**

**ప్రశ్న నెంబరు. 62 (48)**

శ్రీ జి.బచ్చయ్య చౌదరి. ఎమ్మెల్యే

గౌరవ నీయులైన యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) రాజమండ్రిలో స్టేడియం నిర్మాణం కోసం మంజూరు ఇచ్చారన్న విషయం వాస్తవమేనా.

బి) సదరు ప్రదేశంలో శంఖు స్థాపన చేయడమయిందా.

సి) అయితే, స్టేడియంను నిర్మించకపోవడానికి గల కారణాలు ఏమిటి.

**యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి (శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు):**

ఎ ) అవునండి.

బి ) అవునండి.

సి) విద్యాశాఖ నియంత్రణలో ఉన్నటువంటి 8.20 ఎకరాల పోరంబోకు భూమిని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు గారు బదలీ చేశారు.

రాజమండ్రి లోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఆందోళన కారణంగా శాప్‌చే స్టేడియం నిర్మాణానికి ఉన్నత విద్యాశాఖ అభ్యంతరం తెలిపింది.

అనుకూలమైన భూమిని గుర్తించాలని తూర్పుగోదావరిజిల్లా కలెక్టరును కోరడమవుతున్నది. అనుకూలమైన ప్రభుత్వ భూమిని గుర్తించిన మీదట స్టేడియం నిర్మాణాన్ని చేపట్టడమవుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్) : అధ్యక్షా, అనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఖాళీగా ఉన్న 8ఎకరాల 20 సెంట్ల భూమిని క్యాబినెట్‌లో ఆమోదం చేసి కేటాయింపు చేసిన తరువాత స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాట యదార్ధమేనా?

ఆనాడు క్రీడా ప్రాధికార సంస్థ రూ.20లక్షల రూపాయలు కేటాయింపు చేసి పనులు ప్రారంభించిన మాట యదార్ధమేనా?

ఆ తరువాత కొద్ది కాలానికే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఆందోళన కారణం కానే కాదు. కళాశాల ప్రాంగణంలోనే క్రీడా ప్రాంగణంగా స్టేడియం నిర్మాణానికి మంజూరు చేస్తే, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసి రిజర్వు ఫారెస్ట్ భూమిలో స్టేడియం నిర్మిస్తామని కొన్నాళ్లు, సెంట్రల్ జైల్ కాంపౌండ్‌లో నిర్మిస్తామని కొన్నాళ్లు చెపుతూనే వచ్చారు. కానీ ఎలాంటి కార్యక్రమం చేపట్టలేదు. గౌరవ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేసేది ఒకటే దాదాపు 5లక్షల జనాభాతో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రాజమహేంద్ర వరంలో ఎటువంటి క్రీడా సౌకర్యాలు లేవు. దానిని గమనిస్తారా? అలాగే సెంట్రల్ జైలుకు అనుబంధగా ఉండి ఖాళీగా ఉన్న స్థలంకు సంబంధించిన ఫైలును తెప్పించి ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఉంచి స్థల సమస్యను పరిష్కరించి వెంటనే క్రీడా స్టేడియంను నిర్మిస్తారా?

రెండవదేమనగా ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి.రామారావు గారు రూ.1.89లక్షల రూపాయల కేటాయింపుతో మున్సిపల్ స్టేడియం కమ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించగా అనంతరం ఏర్పడిన ప్రభుత్వం స్టేడియంలో సౌకర్యాలు కల్పించే విషయాన్ని విడిచిపెట్టారు. ఇది ఎలా ఉందంటే "ఇంటికి తాళం వేసితిని గొళ్లెం మరచితిని " అన్న చందంగా ఉంది. క్రీడా సంస్థకు ఇచ్చిన స్థలాన్ని షాపులు నిర్మించి అద్దెకు ఇచ్చుకున్నారు కానీ అక్కడ కనీస సౌకర్యాలు చేపట్టలేదు. మున్సిపల్ స్టేడియంను కూడా రాబోయే పుష్కరాలు ప్రవేశించే లోగా ఏవేని చర్యలు చేపడతారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

...

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి సిటి)ః అధ్యక్షా, సభ్యులు శ్రీ బుచ్చయ్యచౌదరిగారు చెప్పినట్లుగా ఐదు లక్షల పాపులేషన్ ఉన్న రాజమండ్రి పట్టణం ఒకప్పుడు మేక్ ఆఫ్ ఫుట్‌బాల్‌గా పేరుగాంచినది. రాజమండ్రి పట్టణంలో ఇవాళ ఆడుకోవటానికి ఒక స్టేడియం లేకపోవడం చాలా విచారకరం. ఇందాక గౌరవ మంత్రిగారు చెబుతున్నారు, ఆర్ట్స్ కళాశాల అని కాకుండా, ఇతరత్రా స్థలాల్లో ఏదైనా ఒకటి తొందరగా చూసి, నిధులు ఇవ్వడానికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కూడా రెడీగా ఉన్నందున, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించేందుకు గాను ఎంత త్వరగా వీలైతే, అంత త్వరితగతిన స్టేడియం నిర్మించాలనీ గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, గత పది సంవత్సరాలు ఈశాఖ నిర్లక్ష్యానికి గురయింది. అందరం ఒప్పుకోక తప్పదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇది వాస్తవం. ఎంత దారుణమంటే కనీసం క్రీడా శాఖలో పనిచేసినటువంటి ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేని విధంగా ఈశాఖను తయారుచేశారు. ఈ రోజు రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కోల్పోయింది. అందుకే క్రీడలను మళ్లీ అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో రాబోయే 2017వ సంవత్సరంలో దేశంలో జరగబోయే నేషనల్ గేమ్స్‌ను ఆంధ్రప్రదేశ్‌లో పెట్టాలని భావిస్తున్నాము.

(ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు)

గతంలో అయితే ఒకే ప్రాంతంలో మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసుకోవడం వలన, ఈరోజు ఇన్ని సమస్యలు వచ్చాయి. ఆనాడు నేషనల్ గేమ్స్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి 2 వేల కోట్ల రూపాయలను అదనంగా తీసుకొచ్చి, పదమూడు జిల్లాలలో మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసుకొని 2002వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చి, ఆనాడు ఒలింపిక్స్ గేమ్స్ పెట్టాము. ఆవిధంగానే గేమ్స్‌ని అన్నిటినీ పెట్టి ఆంధ్రప్రదేశ్‌ని ఒక ...

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఒలింపిక్స్ కాదు. ఆరోజు ఆఫ్రో ఏషియన్ గేమ్స్ పెట్టాం. నేను ఈరోజు చెప్పిన మాట కొద్దిరోజుల్లో నెరవేరబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒలింపిక్స్ గేమ్స్ వచ్చే స్థాయికి ఈరాష్ట్రాన్ని తీసుకొస్తాం. మీరేం ఆలోచించక్కర్లేదు. మేం చేస్తాం, చేసి చూపిస్తాం.

(ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు)

తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌ను ఆ స్థాయికి తీసుకొస్తాం. ఆంధ్రప్రదేశ్‌ని ఒక స్పోర్ట్స్ హబ్‌గా తయారుచేయాలని మా గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. తప్పకుండా నెరవేరుస్తాం.

(ట్రెజరీ బెంచెస్ నుంచి మళ్ళీ చప్పట్లు)

గౌరవ సభ్యులు శ్రీ జి. బుచ్చయ్యచౌదరిగారు, రాజమండ్రి నగర శాసనసభ్యులు చెప్పినవిధంగా వీలైనంత తొందరగా, ఆరోజు ఇచ్చిన నిధులన్నీ కూడా రద్దు చేయబడ్డాయి. ఇప్పుడు రాజమండ్రిలో కొత్త స్టేడియం నిర్మాణానికి రూ.2.20 కోట్లు కేటాయించడం జరిగింది. కలెక్టరుగారికి కూడా లేఖ రాశాం. అనుకూలంగా ఉండే స్థలం 5 ఎకరాల 20 సెంట్ల భూమి ప్రభుత్వానికి ఇస్తే తప్పనిసరిగా కడతాం. ఇప్పుడే సభ్యులు సెంట్రల్‌జైల్ స్థలం ఉందని అన్నారు. ఆ ఫైలుని కూడా తెప్పించి గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టిలో పెట్టి చేస్తాం.

ఇంకో విషయం ఏమంటే, గౌరవ సభ్యులందరికీ కూడా తెలియజేస్తున్నాను. మీ మీ నియోజకవర్గాలలోని ప్రధాన కేంద్రాలలో 5 ఎకరాల 20 సెంట్లు ప్రభుత్వ స్థలం కాని, ఎవరైనా దాతలు ఇచ్చినటువంటి స్థలం గాని మీ దగ్గరుంటే మా శాఖకు మీరు అప్పజెప్పండి. రాజకీయాలతో సబంధం లేకుండా, ప్రతీ నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో క్రీడలను అభివృద్ధి చేయడానికి, స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తప్పనిసరిగా ఈ క్రీడలను మళ్లీ పూర్వస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER: Q.No.225 (49) Municipal Administration & Urban Development.**

**సర్వశ్రీ**
**ఆదిమూలపు సురేష్, గొట్టిపాటి రవికుమార్, ఎం.ఎల్.ఏ.లు**

అ) ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంగా దొనకొండను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) దొనకొండను పారిశ్రామికంగా లేదా మరోవిధంగా అభివృద్ధి చేసే ఏవైనా ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయా?

ఇ) దొనకొండలో లభ్యంగా ఉన్న అతి పెద్ద ప్రభుత్వ భూ భాగాలను ప్రభుత్వ స్వాధీనం చేసుకుందా? అయితే ప్రభుత్వం వద్ద లభ్యంగా ఉన్న భూ విస్తీర్ణం ఎంత?

**పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. నారాయణ):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఇ) లో రెండవ భాగం దొనకొండలో ప్రభుత్వ భూమి ఉందా అని అడగటం జరిగింది. 10,813.82 ఎకరాల భూమి ఉంది.

మిస్టర్ స్పీకర్: గొట్టిపాటి రవికుమార్.

శ్రీ జి. రవికుమార్ (అద్దంకి): స్పీకర్ సర్, మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రకాశం జిల్లాకు సంబంధించి దొనకొండను రాష్ట్ర రాజధానిగా ఏర్పరచే ఆలోచనేమైనా ఉందా అని అడగటం జరిగింది. రాష్ట్రంలో ఒక పక్కన శివరామకృష్ణ కమిటీ పదమూడు జిల్లాలలో పర్యటిస్తుంది. ఆ సమయంలో గౌరవ మంత్రిగారు గాని, ప్రభుత్వం గాని రాజధాని గుంటూరు, విజయవాడ మధ్యలో ఉంటుందని పదే పదే ప్రకటనల ద్వారా

తెలియజేస్తున్నారు. ఒకవైపు కమిటీ పర్యటిస్తున్నప్పుడు ఈవిధంగా తెలియజేయవలసిన అవసరం ఏముంది? ఇది ఎవరి కోసం? ఎవరి లబ్ధి కోసం తెలియజేస్తున్నారు?

అదేవిధంగా, రాజధాని నిర్మాణం కోసం దాదాపు రూ.4 నుంచి 5 లక్షల కోట్లవరకు ఖర్చు అవుతుందని పదే పదే చెబుతున్నారు. అదేవిధంగా సింగపూర్, మలేషియా తరహాలో రాజధాని నిర్మాణం చేయాలని అంటున్నారు. అదేవిధంగా ఈమధ్య ప్రభుత్వం కూడా నారాయణగారి కమిటీ అని చెప్పి, రాష్ట్రంలో ఉన్న బడా పారిశ్రామికవేత్తల అందరినీ దాంట్లో జోడించి...

మిస్టర్ స్పీకర్ః దయచేసి క్వశ్చన్‌కు పరిమితమై మాట్లాడండి.

శ్రీ జి. రవికుమార్ః ఇది రాజధానికి సంబంధించిన అంశం సర్. రాష్ట్రంలో చూస్తే ఆర్థికపరిస్థితి బాగోలేదని కూడా తెలియజేస్తున్నారు. అట్లాంటప్పుడు ప్రభుత్వం ఎక్కడైతే భూమి ధర తక్కువుగా ఉంటుందో అక్కడ రాజధానిని నిర్మాణం చేస్తే బాగుంటుందని మేం కోరుకొంటున్నాం. భూమి కూడా దాదాపు 40,000 నుంచి 50,000 ఎకరాల వరకు ఉన్నట్లయితే మీరు అనుకున్న విధంగా రాజధానిని నిర్మాణం చేయడం కుదురుతుంది. అదేవిధంగా రాజధాని నిర్మాణం రాష్ట్రంలోని రెండు ప్రాంతాలకూ సంబంధించిన విషయం. అటు కోస్తా ప్రాంతానికి ఇటు రాయలసీమ ప్రాంతానికి మధ్యలో ఉండేది ఒక్క దొనకొండ ప్రాంతమే.

అదేవిధంగా, దొనకొండ ప్రాంతానికి సంబంధించి చాలామంది మంచినీళ్లు, ఇతర వసతులు లేవని చెప్తున్నారు. కానీ, అక్కడ దర్శి బ్రాంచ్‌కెనాల్ ద్వారా మంచినీళ్లను సరఫరాచేసుకోవటానికి అవకాశముంది. ఈ మధ్య శివరామకృష్ణ కమిటీ వచ్చినప్పుడు కూడా మా జిల్లా కలెక్టరుగారు వాళ్ల దృష్టికి ఈవిషయం తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా, బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఎయిర్‌పోర్ట్ అక్కడ ఉంది. బ్రాడ్‌గేజ్ రైల్వేలైను ఉంది. ట్రాన్స్‌పోర్ట్ సిస్టం ఉంది. అలాగే సముద్ర మట్టానికి దాదాపు 400 అడుగుల ఎత్తులో ఆ ప్రాంతం ఉంది. అది ఖచ్చితంగా రాజధాని నిర్మాణానికి అనువుగా ఉన్న ప్రదేశం అని మేము తెలియజేస్తున్నాము. అంత ఖర్చుపెట్టి రాజధానిని నిర్మించాలంటే పెద్ద ఎత్తున భూమిని కొనుగోలు చేయవలసి వస్తుంది. ఒక్క దొనకొండ ప్రాంతమైతే గనుక భూమికి ఖర్చు లేకుండా మీరు అనుకున్న స్థాయిలో రాజధానిని నిర్మించడానికి చాలా అనువైన ప్రదేశమని, దాని విషయంలో గౌరవ మంత్రిగారు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ.

శ్రీ పి.నారాయణ (మునిసిపల్ శాఖ మంత్రి): అధ్యక్షా, శివరామకృష్ణ కమిటీ అనేది అడ్వయిజరీ కమిటీ. ఆ కమిటీ ఈ నెలాఖరులోపు రిపోర్టు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక కమిటీ వేసింది. ఈ రిపోర్టు వచ్చిన తర్వాత పరిశీలించి ఆ తర్వాత రాజధానిని ఎక్కడ నిర్మించాలనే విషయం నిర్ణయిస్తాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

**MR. SPEAKER: Q. No.81 (50) Minister for Finance:**

**సర్వశ్రీ**
**రాజగోపాల్ శ్రీరామ్, ఎం.ఎల్.ఎ.**

అ) జగ్గయ్యపేటలో పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, పరిశ్రమల కోసం భూమిని ఏమైనా సేకరించారా? అయితే, ఆ వివరాలు తెలపండి.

**ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు (గౌరవ ముఖ్యమంత్రి తరపున):**

అ) అవునండీ.

ఆ) రసాయనిక ఎరువుల తయారీ యూనిట్ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ పేరిట కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట మండలం, జయంతిపురం గ్రామంలోని 93వ సర్వే నెంబరులో గల 498.93 ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కేటాయించింది.

శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ (జగ్గయ్యపేట): థాంక్యూ సర్. గౌరవ మంత్రిగారు చెప్పిన భూమి మొత్తానికి విపిసి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ ఫ్యాక్టరీకి హేండోవర్ చేస్తామని, ఇంతవరకూ కూడా ఎపిఐఐసి వర్సెస్ రెవెన్యూ శాఖకు ఒక డిస్ప్యూట్ పెండింగులో ఉంది. ఎపిఐఐసి వాళ్లు మా అమౌంట్ ఆల్‌రెడీ రెవెన్యూ శాఖ దగ్గర ఉంది కాబట్టి మేం డబ్బులు కట్టం అని అంటున్నారు. విపిసి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ ఫ్యాక్టరీ వాళ్లు ముందుకు వచ్చినందున ఎపిఐఐసికి మరియు రెవెన్యూ శాఖకు మధ్యనున్న ఈ ఇష్యూను సెటిల్‌చేసి, ఆ ల్యాండ్‌ను గనుక వాళ్లకి హేండోవర్ చేస్తే మా ప్రాంతంలో ఉన్న ఆ ఇండస్ట్రీ వలన అక్కడున్న 3,000 మంది యువతకు ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి ఉద్యోగాల అవకాశాలుంటాయి. అదేవిధంగా

రైతాంగానికి కావలసిన యూరియా మన రాష్ట్రంలో ఉత్పత్తి కావటం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర దేశాలనుంచి మనం దిగుమతి చేసుకుంటున్నాం. త్వరగా ఈ ఇష్యూని సెటిల్ చేసి ప్రభుత్వం గనుక ఆ ఇండస్ట్రీకి హేండోవర్ చేస్తే, అక్కడ ఎంప్లాయిమెంట్ దొరుకుతుంది.

...

రాష్ట్రానికి ఆదాయ అవకాశం ఉంటుంది. రైతాంగానికి కూడా కావలసిన యూరియా కూడా ఉత్పత్తి అవుతుంది. గత ప్రభుత్వం చేసిన పాపాలు, రాష్ట్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి శాపాలుగా మారాయి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, వారి యొక్క ఎన్నికల వాగ్దానంలో గానీ, ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా ప్రజలకు వరాలు ఇచ్చారు. రాబోయే రోజుల్లో పరిశ్రమలను అభివృద్ధి చేస్తామనీ, సాఫ్ట్‌వేర్ రంగాన్ని అభివృద్ధి చేస్తామనీ, పోర్టులను, ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేసి, ఉద్యోగావకాశాలు, రాష్ట్ర ఆదాయ వనరులని పెంచుకుంటామని అన్నారు. ఇటువంటి సమయంలో ఇప్పటికైనా సరే, గత ప్రభుత్వం చేసిన ల్యాండ్ ఇష్యూస్ ఏమైతే ఉన్నాయో సెజ్ రూపంలో అతి తక్కువ ధరకి పేద వాళ్ళకు సంబంధించిన ల్యాండ్ ఎక్వైర్ చేయడం జరిగింది. ఆ ల్యాండ్స్‌కి సంబంధించిన డిస్ప్యూట్స్ ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయ మూర్తులతో, న్యాయ శాఖతో మాట్లాడి, త్వరితగతిన సెటిల్ చేసి, పరిశ్రమలు ముందుకు పోయేవిధంగా చేయాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

(బెల్)

అదేవిధంగా జగ్గయ్యపేట ప్రాంతంలో ఇప్పుడు చెప్పినట్లు 500 ఎకరాల మాత్రమే కాకుండా, ఇంకోచోట 368 ఎకరాలు, మరోచోట 109 ఎకరాలు ఈ విధంగా మొత్తం సుమారు 1000 ఎకరాలమేర ఎ.పి.ఐ.ఐ.సి. ఐడెండిఫై చేసిన ల్యాండ్స్ ఉన్నాయి. ఈ ఇష్యూస్‌ని త్వరగా సెటిల్ చేసి ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫైనాన్స్.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇద్దరి మధ్యా డిస్ప్యూట్స్ ఉన్నాయని చెప్పారు. ఈ డిస్ప్యూట్స్‌ని త్వరగా సెటిల్ చేస్తే, ఇండస్ట్రీస్ కూడా ఫాస్ట్‌గా గ్రో కావడానికి అవకాశం ఉంటుంది. చాలా డీటెయిల్స్ ఉన్నాయి. ఆ డీటెయిల్స్ అన్నీ కూడా గౌరవ సభ్యులకు పంపిస్తాను. ముఖ్యంగా ఏవైతే డిస్ప్యూట్స్ ఉన్నాయో, ఆ డిస్ప్యూట్స్‌ను త్వరగా సెటిల్ చేయడానికి సంబంధిత డిపార్టుమెంటులతో మాట్లాడి, we will sort out the dispute and we will take up the issue.

**MR.SPEAKER: Now Short Discussion on Law & Order situation in the State. Buchayya Chowdari garu.**

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, నిన్న డిస్కషన్ జరుగుతున్న సందర్భంగా, నేను ఎక్కడా పరుష పదజాలం వాడలేదు.

(కొందరు అధికారపక్ష సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి ప్రతిపక్ష నాయకులను అపాలజీ చెప్పమనండి అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు.)

నిన్న మీకు ఫలానా వ్యక్తులు తెలుసా అని అడిగాను. నేనేమీ తప్పు అడగలేదే? మీకు దంతులూరి కృష్ణ అలియాస్ మంగలి కృష్ణ తెలుసా, భానుకిరణ్ తెలుసా? అని అన్నాను. అంతేకదా? నేనేమి మిమ్మల్ని నేరస్తులని అనలేదు. ఎందుకు మమ్మల్ని ****అన్నారో ముందు ప్రతిపక్ష నాయకుడు లేచి సమాధానం చెప్పాలి, అపాలజీ చెప్పాలి. Then only the discussion will continue. నేనెక్కడైనా తప్పన్నానా? సమాధానం చెప్పి తీరాలి. He must apologize for what he said. ఆయన అహంకార ధోరణితో మమ్మల్ని **** మమ్మల్నే కాదు, మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలని **** చిత్రించినందుకు సమాధానం చెప్పి తీరాలి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

మిస్టర్ స్పీకర్ః సభ్యుడిని మాట్లాడనివ్వండి. దయచేసి కూర్చోండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ సీట్లనుండి లేచి నిలబడి, చర్చ అంటే భయమా అంటూ అధికారపక్ష సభ్యులను ప్రశ్నించసాగారు)

(అధికార పక్ష సభ్యులు ఎక్కువ సంఖ్యలో పోడియం వద్దకు వచ్చి, ప్రతిపక్షనాయకులు అపాలజీ చెప్పాలంటూ తమ నిరసనను తెలియజేయసాగారు)

Let the Debate Continue. సభ్యుడిని మాట్లాడనివ్వండి. దయచేసి కూర్చోండి.

(అధికారపక్ష సభ్యుడు శ్రీ బొండా ఉమామహేశ్వర రావు వెల్‌లో నిలబడి 'లోటస్ పాండ్‌లో వారి ఎమ్మెల్యేలను ఆయన **** అంటూంటారు. వారి సభ్యులు ఆ మాట పడతారు. మేమెందుకు పడాలి? 'ఇంత పవిత్రమైన సభలో అధికారపక్ష సభ్యులను

---

**** Expunged as ordered by the Chair

****అనడం ఏమిటి? అధ్యక్షా, మీరు రూలింగ్ ఇవ్వండి' అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు.)

(అంతలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పోడియం వద్దనున్న అధికార పక్ష సభ్యులనుద్దేశించి 'మీరు మాట్లాడింది సభ్యతగా ఉందా? ఆ మాటల్ని వెనక్కి తీసుకోండి' అంటూ పోడియంలోనికి రాబోగా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు వారిని పోడియంలోనికి వెళ్ళవద్దని వారించడం కనిపించిది.)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'వైఎస్ రాజశేఖర రెడ్డిగారి గురించి ఏమి మాట్లాడారో రికార్డులు తియ్యండి సార్, ప్రతిపక్ష నాయకుడిని ****అంటున్నారు.' అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు.)

దయచేసి మీ స్థానాలకు వెళ్ళి కూర్చోండి. దయచేసి కూర్చోండి.

(పోడియం వద్దనున్న అధికార పక్ష సభ్యులు 'ప్రతిపక్షనాయకుడు అపాలజీ చెప్పాలి' అంటూ నినాదాలను కొనసాగించసాగారు)

Please withdraw from the Well. (అధికార పక్ష సభ్యులనుద్దేశించి)

(పోడియం వద్దనున్న అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

The Member is on his legs. Let him first speak.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి' అని వ్యాఖ్యానించారు.)

(పోడియం వద్దనున్న అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

('స్పీకర్ స్థానాన్ని అధికారపక్ష సభ్యులు ధిక్కరిస్తున్నారు. మిమ్మల్ని అవమాన పరుస్తున్నారు' అని గౌరవ సభాపతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరం తెలుపుతుండగా అందుకు బదులుగా 'స్పీకర్ గారిని గౌరవించడం మాకు తెలుసు' అంటూ పోడియం వద్దనున్న కొందరు అధికారపక్ష సభ్యులు బదులివ్వసాగారు.)

---

**** Expunged as ordered by the Chair

Please be seated. Please go to your seats.

(కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'అధ్యక్షా, మీరు మొత్తం రికార్డు చూడండి' అంటూ ఉండగా, పోడియం వద్ద నున్న అధికారపక్ష సభ్యులు 'వియ్ వాంట్ జస్టిస్, వియ్ వాంట్ జస్టిస్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం ప్రారంభించారు.)

Please withdraw from the well. (అధికార పక్ష సభ్యులనుద్దేశించి) Please go back to your seats. Nothing will go on records.

The House is now adjourned for 15 minutes.

**(The House then adjourned for 15 minutes at 10.20am)**

**(స్వల్ప విరామానంతరం సభ ఉదయం 11.17 గంటలకు తిరిగి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR.SPEAKER: Let us proceed as per the listed Agenda. Now short discussion on the Law and Order situation in the State.

(ఆ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ బొండా ఉమమహేశ్వర రావు మైక్ లేకుండా మాట్లాడుతూ నిన్న జరిగిన సంఘటనపై నా నియోజకవర్గం నుంచి వందల కొద్ది ఫోన్ కాల్స్ వస్తున్నాయనగా, దానికి ప్రతిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు నా నియోజకవర్గం నుంచీ వేల కొద్ది ఫోన్ కాల్స్ వస్తున్నాయన్నారు)

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి): అధ్యక్షా, ఏ విషయమైనప్పటికీ దానిని పొడిగించుకొంటూపోవడం వల్ల ప్రజల సమస్యలను చర్చించడానికి సమయం లేకపోవడం జరుగుతుందే తప్ప ఏ ప్రయోజనం ఉండదు. నిన్న సభలో జరిగిన సంఘటన టీవీలో చూశాను. అది చాలా దురదృష్టకరమైనది. అనేక సందర్భాలలో నోరు జారడం, అనుకోని సంఘటనలు జరగడం, కొన్ని సందర్భాలలో కావాలని మాట్లాడటం, సభా మర్యాదకు విరుద్ధమైన బాష ఉపయోగించడం జరుగుతున్నది. నిన్న జరిగిన సంఘటన ఇటువంటిదే. దీనిని పొడిగించుకుంటూపోతే బాగుండదు. మనకున్న 30 సంవత్సరాల రాజకీయ అనుభవంలో ఈ సభలో ముఖ్యమంత్రులు, సభాపతులు, ప్రతిపక్ష నాయకులు కూడా

క్షమాపణ చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఏమైనప్పటికీ మనకు శాసనసభ సంప్రదాయాలు, సంస్కృతి, నియమాలు, నైతిక విలువలు, పద్ధతులు ఉన్నాయి. వాటిని మనం అనుసరించవలసిన అవసరముంది. ఒక సభ్యుడు గానీ లేదా కొంత మంది సభ్యుల మనోభావాలు దెబ్బతిన్నప్పుడు దానిపై వెంటనే స్పందిస్తే బాగుంటుంది. నిన్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన మాటలను ఉపసంహరించుకుంటే మంచిదని ప్రతిపక్ష నాయకులకు నేను అభ్యర్థిస్తున్నాను. వీటిపై భేషజాలకు పోవాల్సిన అవసరం లేదు. దీనివల్ల వారి గౌరవం పెరగడానికి అవకాశముంటుందే తప్ప పట్టుపట్టడం వల్ల ప్రజలు వేరే విధంగా అర్థం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. నోరు జారి మాట్లాడినపుడు సాధారణంగా అందరూ క్షమాపణ చెపుతారు. ఒక సందర్భంలో నేను కూడా క్షమాపణ చెప్పాను. క్షమాపణ చెప్పడం వల్ల మనకు గౌరవప్రదంగా ఉంటుంది.

(ఆ సందర్భంగా కొంతమంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు స్పందిస్తూ 'క్షమాపణ చెప్పమని మొదట మీ సభ్యులకు చెప్పండి' అని వ్యాఖ్యానించారు.)

MR.SPEAKER: Please let him complete.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, నేను వారిని అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే మనం సంప్రదాయాలు నిలుపుకోవలసిన అవసరముంది. అది ఎవరైనప్పటికి కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు, ప్రతిపక్షం సభామర్యాదకు విరుద్ధమైన భాష ప్రయోగించినపుడు, అది అసందర్భమని భావించినపుడు మనం దానిని ఉపసంహరించుకోవడం, క్షమాపణ చెప్పడం గౌరవంగా ఉంటుంది. ఒకప్పుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గారు అటువంటి మాటలు మాట్లాడితే వారు కూడా వారి మాటలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పారు. ఇటువంటి విషయంపై పెద్ద పెద్ద వారు క్షమాపణలు చెప్పారు. మనం వారి కంటే పెద్ద వారం కాదు. క్షమాపణ చెబితే సభకు గౌరవప్రదంగా ఉంటుంది. లేదు నేను క్షమాపణ చెప్పను, నేను భేషజాలకు వెళతానని వారు (ప్రతిపక్షం వారినుద్దేశించి) అనుకుంటే దానిని వారి విజ్ఞతకే వదలివేస్తాం.

(ప్రతిపక్షసభ్యుల నుంచి సభకు అంతరాయం)

...

మిస్టర్ స్పీకర్ః నిన్నటి రోజున చర్చ సందర్భంగా సభ గౌరవానికి, మర్యాదకు, హుందాతనానికి భంగం కలిగించే విధంగా సభలోని ఇరుపక్షాలకు సంబంధించిన కొందరు సభ్యులు చేసినటువంటి సంభాషణలు కావచ్చు, వ్యాఖ్యలు కావచ్చు, పార్లమెంటు వ్యాఖ్యలకు విరుద్ధమైన వాటిని రికార్డుల నుంచి తొలగించడమవుతుంది. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు చెప్పినట్లు ఒక వేళ సభ్యులెవరైనా వాటిని విత్‌డ్రా చేసుకుంటామంటే విత్‌డ్రా చేసుకోండి. లేకపోతే అది వారి విజ్ఞతకే వదిలి పెట్టబడుతుంది. ఈ విధంగా బిజినెస్ ఆఫ్ ది హౌస్ జరగడం మంచిది కాదు. అలాంటివి విత్‌డ్రా చేసుకుంటే హుందాతనంగా వుంటుంది. ఇకమీదట

అలాంటివి జరగకుండా సభా సాంప్రదాయాలు, హుందాతనం పెరిగేటట్లుగా మనందరమూ నడచుకొని అర్థవంతమైన వ్యాఖ్యలు కాని చర్చలు కాని, జరిపితే సభకు గౌరవం పెరుగుతుంది. దాని వల్ల సభకు మంచిది. సభ్యులకు మంచిది. ప్రజలకూ మంచిది. కనుక ఇప్పట్నుంచి సభ్యులందరూ సంయమనం పాటిస్తూ చర్చలు అర్థవంతంగా, శాంతియుతంగా జరపాలని కోరుకుంటున్నాను. Now let us take up short discussion on Law & Order situation in the State. బుచ్చయ్య చౌదరి గారూ..... please observe some niceties and rules within our purview.

## Statement Presented to the House on the occasion of the Birthday of Sri Tanguturi Prakasam Panthulu

* * *

శ్రీ నారా చంద్ర బాబు నాయుడుః అధ్యక్షా, మీ అనుమతితో నేను ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలనుకుంటున్నాను. ఈ రోజు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జన్మదినం. ఈ రోజు దీనిని ఒక స్టేట్ ఫంక్షన్‌గా కూడా డిక్లేర్ చేయడం జరిగింది.

అధ్యక్షా, టంగుటూరి ప్రకాశం పంతులు గారి గురించి చెప్పాలంటే చాలా సాహసంతో, ధైర్యంతో ముందుకు పోయారు. అవినీతి, బంధుప్రీతికి ఎంతో దూరంగా వుండేవారు. మహాత్మా గాంధీ, మోతీలాల్ నెహ్రూ, రాజాజీ వీళ్లతో సమానంగా, వారి సమకాలికులుగా ఆయన ముందుకుపోవడం జరిగింది. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో మార్గదర్శకత్వం వహించారు. ఆయన స్వయంకృషితో పైకొచ్చారు. కడు పేదరికంలో పుట్టి వారాలబ్బాయిగా చదువుకొని దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన అడ్వకేట్‌గా కీర్తి గడించారు. లాయరుగా ఆయన మోతీలాల్ కంటే ఎక్కువ ఫీజులు తీసుకున్నారు. ఆవిధంగా ఆయనకు దేశంలోనే మంచి పేరుంది. న్యాయవాద వృత్తిలో సంపాదించినదంతా దేశ సేవకే వెచ్చించిన త్యాగమూర్తి టంగుటూరి ప్రకాశంపంతులు గారు. నిరాడంబరత, నిర్మొహమాటం, కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం, అవినీతికి ఆమడ దూరంలో వుండడం, బంధు ప్రీతి లేకుండాపోవడం ఇవన్నీ ఆయనలోని ప్రత్యేకతలు. మంచి గుణాలు. ఇవి ఈ నాటి రాజకీయ నాయకులకు కూడా ఆదర్శం కావాలని నేను ఆశిస్తున్నాను.

ఆయన ప్రకాశం జిల్లా కనపర్తి గ్రామంలో గోపాల కృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోయారు. చాలా కష్టాలు పడ్డారు. కాని కష్టపడి చదువుకొని ఒక పద్ధతి ప్రకారం ముందుకుపోయారు. టంగుటూరి ప్రకాశం పంతులు గారికి రాజమండ్రితో విడదీయరాని సంబంధం వుంది. మదరాసు న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్రం చదివి పట్టా పొందిన తరువాత 1894లో రాజమండ్రిలో న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. అదేవిధంగా ఆ రోజుల్లో రాజమండ్రికి మునిసిపల్ చైర్మన్ కూడా అయిన

ఘనత ఆయనది. రాజమండ్రి మిషన్ స్కూలులో ఉపాధ్యాయులైన ఇమ్మనేని హనుమంత రావు నాయుడు గారిని తన జీవితానికొక మార్గదర్శకునిగా ఆయన స్వీయ చరిత్రలో కూడా రాశారు. అదేవిధంగా లా టైమ్స్ అనే పత్రికను ఆయన నడిపారు. ఆ పత్రికలో ఒకసారి జడ్జి మీద కొన్ని ఆరోపణలొస్తే "the Judge is full of intellectual dishonesty " అని ఆ రోజుల్లో తన పత్రికలో ధైర్యంగా రాశారు. స్వాతంత్ర్యోద్యమం కోసం స్వరాజ్యం అనే పత్రికను ఇంగ్లీషు తెలుగు, తమిళ భాషల్లో అందరూ మెచ్చుకునే విధంగా పత్రికను నడపడం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహాల్లో పాల్గొని కఠిన కారాగార శిక్షలనుభవించారు. 1930- 31ల్లో జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఆయన ఆ రోజుల్లో ధైర్యంగా సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో భాగస్వాములై బ్రిటీష్ తుపాకులకు రొమ్ము చూపి ఎదురొడ్డి నిలిచి కాల్చుకొమ్మని ధైర్యంగా చెప్పిన వ్యక్తి. అందుకే ఆయనకు ఆంధ్ర కేసరి అనే పేరు అప్పట్నుంచే వచ్చింది. ప్రతిఒకరూ ఆయనను కొనియాడే పరిస్థితి వచ్చింది. ఆయన పదవుల కోసం ఎప్పుడూ పాకులాడ లేదు. పదవులే ఆయనను వెదుక్కుంటూ వచ్చాయి. అందుకనే ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రిగా ఎంపిక కాబడ్డారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రాజాజీ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన దగ్గర రెవిన్యూ మంత్రిగా పని చేశారు. ఆయన రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు జమీందారీ వ్యవస్థ నిర్మూలనకు ఆయన చేపట్టిన సంస్కరణలను అప్పటి బ్రిటీష్ వాళ్లు కూడా ఫాలో అయ్యే పరిస్థితి వచ్చింది. భూసంస్కరణలకు ఆద్యుడు ప్రకాశం పంతులుగారు. రాష్ట్రంలో భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. రెవిన్యూ మంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టి ఒక దిశ దశ నిర్దేశించారు. అదేవిధంగా నాగార్జున సాగర్, తిరుపతిలోని శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీ, ప్రకాశం బ్యారేజ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన భాగస్వాములయ్యారు. స్వాతంత్ర్యం కోసం ఆయన న్యాయవాద వృత్తిని పూర్తిగా వదులుకొని దేశం కోసం త్యాగం చేసినవ్యక్తి. 1957 లో 20వ తారీఖున ప్రకాశం జిల్లాలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన ఎంత పేద కుటుంబంలో పుట్టినా అచంచలమైన ఆత్మ విశ్వాసంతో ముందుకుపోతూ భారత దేశంలోనే ఒక మంచి అడ్వకేట్‌గా, హయ్యస్ట్ ఫీజు తీసుకునే అడ్వకేట్ స్థాయికి ఆయన ఎదిగినా, ముఖ్యమంత్రి అయినా ప్రకాశం జిల్లాలో ఆయన చనిపోయినప్పుడు కూడా ఆయనను చూస్తే ఆయన అదే స్థాయిలో వున్నారు తప్ప ఎప్పుడు కూడా డబ్బు కోసమో ఇంకొక దాని కోసమో ఆయన పని చేయలేదు. అలాంటి వ్యక్తి ఈ ప్రకాశం పంతులు గారు. అందుకే తెలుగుజాతి గర్వించదగిన బిడ్డ ఈ టంగుటూరి ప్రకాశం పంతులు గారు. ఆయనకు ఈ రోజు గణనీయమైన నివాళులర్పించాల్సిన అవసరముంది. 1953 అక్టోబర్ ఒకటవ తేదీన ప్రకాశం పంతులు గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా శ్రీకారం చుట్టారు. ఈ రోజున మళ్లీ ఈ రాష్ట్రం ఆ స్థాయికొచ్చింది. ఇంతకు మునుపు ఏ రాష్ట్రానికయితే ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారో ఈ రోజు మళ్లీ అదే రాష్ట్రం కొత్తగా ఏర్పడే పరిస్థితి వచ్చింది. అప్పటికీ ఇప్పటికీ తేడా లేదు. ఆ రోజు ఎట్లుందో ఈ రోజూ అ దేవిధంగా వుండే పరిస్థితి వచ్చింది. రాజధాని ఎక్కడో తెలియదు.

పనిచేయడానికి కార్యాలయాలు లేవు. మనం కూర్చోవాలన్నా ఎక్కడ కూర్చోవాలో ఆలోచించే పరిస్థితి. పాత బిల్డింగులో మనం అసెంబ్లీ సమావేశాలు పెట్టుకొని ముందుకు పోతున్నాం. అది కూడా తాత్కాలికం. ఇప్పట్నుంచి మనం అసెంబ్లీ కూడా నిర్మాణం చేసుకోవలసిన అవసరముంది. అయితే అధ్యక్షా, ఆ రోజున ప్రకాశం పంతులు గారు ఎంత ధైర్యంగా ముందుకు పోయారో అదే ధైర్యంతోనే మనం కూడా ముందుకు పోవలసిన అవసరముంది.

ఆ రోజు ఎంతనిబ్బరంగా ఆయన ఉన్నారో, మన జాతి ఎలా ఉందో ఇపుడు కూడా అంతే నిబ్బరంగా మనం ముందుకు వెళ్లాలి. మన తెలుగుజాతిలో ఎంటర్‌ప్రెన్యూర్ స్కిల్స్ చాలా ఉన్నాయి. చదువు విషయంలో బ్రహ్మాండంగా ముందుకు వెళ్లే శక్తిసామర్థ్యాలు మనకున్నాయి. అప్పటికీ, ఇప్పటికీ మనవారు ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు, అక్కడ స్థిరపడ్డారు. వారు కూడా వారి తెలివితేటలను, సహాయ సహకారాలను అందించే పరిస్థితి ఉంది. ఈ సందర్భంలో ప్రస్తుతం మనం మన కష్టాలను నెమరువేసుకొని ప్రకాశం పంతులు గారు చూపించిన ధైర్యం, తెగువ మన దగ్గరున్నాయి కాబట్టి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి. ప్రకాశం పంతులు గారి లాంటి వ్యక్తులు చాలా మంది ఉన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం ముందుకు వెళ్లాలి. ఈ రాష్ట్రాన్ని మరలా స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మించడానికి ప్రకాశం పంతులు గారిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని మరోసారి కోరుతున్నాను. ఇలాంటి సందర్భంలో మనం ఇలాంటి నాయకులను గుర్తుపెట్టుకోవాలి. అందుకని రాజమండ్రిలోని విమానాశ్రయానికి ఆంధ్ర కేసరి విమానాశ్రయంగా పేరు పెట్టాలని నిర్ణయించాం.

(అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాం. నూతన రాజధానిలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మంజూరైనది. దానికి కూడా ప్రకాశం పంతులు గారి పేరు పెడితే బాగుంటుందని ఆంధ్ర కేసరి పేరుతో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌గా ఉండాలని భావిస్తున్నాం. అలాగే దేశం కోసం ఎవరైతే నిస్వార్థంగా త్యాగం చేశారో, పని చేశారో, జాతి కోసం ఎన్నో త్యాగాలు చేశారో వారినందరినీ గుర్తుపెట్టుకోవాలి. వారు చూపిన తెగువ, సాహసం, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా ఉంటుంది. ఆ ఆదర్శంతో ముందుకు వెళ్లి మరలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారుచేసేవరకు మనమందరం ముందుకు వెళ్లాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**MR.SPEAKER: Now short discussion on Law & Order situation in the state.**

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్): అధ్యక్షా, గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగారు కోరిన విధంగా చెప్పడానికి నేను ముందుకు రావడం లేదు.

ఎందుకంటే నేను నా ప్రసంగంలో ఎక్కడా కూడా వ్యక్తిగతమైన విమర్శ కాదు కదా, ఒక్క మాట కూడా అనలేదు. రికార్డులు చూసి అలా ఉంటే తొలగించండి. నేను ఫలానావారు తెలుసా అన్నాను. వాటికి సంబంధించి చెబుతాను. ఈ రోజు రెండు, మూడు విషయాలను గమనంలోకి తీసుకోవాలి. మీరు చెప్పిన 19 కేసుల గురించి నేను నిన్న చాలా స్పష్టంగా చెప్పాను. మీరు చెప్పిన 19 కేసులు మీ పత్రికలో ప్రచురించిన విధంగా కచ్చితమైన వివరాలు కాదు. మీరు చెప్పిన కేసులలో కూడా ఏడు కేసులు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయక ముందు జరిగినవి. ఆ తరవాత జరిగిన కేసులలో కూడా వ్యక్తిగతమైన కక్షలు, కార్పణ్యాలతో జరిగిన సంఘటనలని స్పష్టంగా చెప్పాను. *** *****విషయంలో ఒక ***** జరిగితే దానిని తెలుగుదేశానికి అంటగట్టడం, భూముల దగ్గర, చెరువు దగ్గర జరిగిన సంఘటనల దరిమిలా***** జరిగితే దానిని తెలుగుదేశానికి అంటగట్టడం, ఎస్సైతో వాదిస్తూ గుండె ఆగి చనిపోతే దానిని కూడా తెలుగుదేశానికి ఆపాదించడం, వాటినన్నింటినీ వివాదం చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని మీరు వివాదం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా జరిగిన సంఘటనలు కూడా చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తాను. ఎందుకంటే మీరు రెండు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడం కోసం తప్పుడు విధానాలతో ప్రచారం చేసినపుడు ఆనాటి రాజశేఖర్ రెడ్డి గారి మరణానంతరం ఆయన మీద అభిమానంతో చనిపోయిన వారిని, రకరకాలుగా చనిపోయిన వారిని పరామర్శించడం పేరుతో పాదయాత్రలు గత ఆరేడు సంవత్సరాలుగా చేస్తున్నారు. ఇప్పటికీ కొనసాగుతున్నది. ఇపుడు మరలా ***** పేరుతో మరలా ఓదార్పు యాత్ర చేస్తున్నారు. అది అంతమయ్యేది కాదు. అది అనంతం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రాజకీయ దురుద్దేశంతో వెళ్లేవారిని మనం ఏమీ చేయలేం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నన్ను మాట్లాడనివ్వండి తమ్ముళ్లూ. మీరు అపుడే ఎందుకు కంగారుపడతారు? ఒక నేరస్థుడు రాజ్యమేలితే ఎన్ని అనర్థాలు చోటుచేసుకుంటాయో, అరాచక శక్తులు ఏ విధంగా చెలరేగుతాయో ప్రజలను ఎలా దోపిడీ చేస్తారో ఆంధ్రప్రదేశ్‌లో గతంలో జరిగిన ప్రభుత్వ విధానాలు ఓ దృ ష్టాంతం. పేనుకు పెత్తనం ఇస్తే తలంతా గొరిగివేస్తుంది. అలాగే దొంగకు తాళం ఇస్తే రాష్ట్రమంతా ఎలా దోచుకుపోతారో, ప్రజాసంపదను, ప్రభుత్వ నిధులను ఎలా కొల్లగొడతారో గత ప్రభుత్వం ఒక నిదర్శనంగా నిలచింది. గూండాలు, ***** ఏకంచేసి ఎలా దోపిడీ చేశారో, అస్తవ్యస్త

*** Expunged as ordered by the Chair

విధానంలో వ్యవస్థలను ఏ విధంగా నడిపారో ఒక ఉదాహరణగానే మనం చూడాలి.**** అన్నింటినీ ఒక వ్యవస్థీకృతమైన అక్రమాలు చేసిన ఘన చరిత్ర గత ప్రభుత్వ నేతలది, **** *** ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిది. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నేను లోతుల్లోకి వెళ్లడంలేదు. హైదరాబాద్ నగరంలో నీరజారావు అనే మహిళకు చెందిన భూమి....................

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం వస్తుంది. అప్పుడు మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, కడప జిల్లా పులివెందుల నుంచి మొదలుపెట్టి విశాఖపట్నం దాకా ఏ విధంగా అక్రమాలు చేశారో మనం చూశాం. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున నీరాజారావు పోరాటం ఒక దృష్టాంతం. ఆమెకు చెందిన భూమిని ఏ విధంగా ఆక్రమించారో, ఆనాటి ముఖ్యమంత్రి ఎలా రెగ్యులరైజ్ చేశారో చూస్తే ఆ పరిపాలన అంతా ఎంత అక్రమంగా సాగిందో, దోపిడిగా సాగిందో ఒక దృష్టాంతం మాత్రమే. కోర్టు మొట్టికాయలు వేసి ఆమె భూమిని ఆమెకు అప్పచెప్పినదాకా ఆమె పోరాటం జరిపింది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ తదితరుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జ్యోతుల నెహ్రూ గారూ..... కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: వాస్తవాలు వినండి. నీరజారావు భూమిని ఎవరికి కట్టబెట్టారు? మీ బంధువుకు కట్టబెట్టారు. ఎవరి భూమినో మీ సొంతానికి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఆక్రమించారు.  ఇదొక చిన్న ఉదాహరణ మాత్రమే. నేను లోతుల్లోకి కూడా వెళ్లగలను.  రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా.............

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ దాడిశెట్టి రాజా ఒక వార్త జిరాక్స్ కాపీ చూపిస్తూ అంతరాయం కలిగించసాగారు)

అది మీ పాంప్లెట్ దానికి నేనేమి చేయను? అది మీ గెజిట్. మీ గెజిట్‌లో మీరు ప్రకటించుకుంటారు. దానికి నేను సమాధానం చెప్పాలా? **** జరిగాయని మీ గెజిట్‌లో

---

**** Expunged as ordered by the Chair

వేశారు. కాదని జగన్మోహన్‌రెడ్డిగారు చెబుతారు. మీ గెజిట్ తప్పు అయితే మూసేయండి. మీ పాంఫ్లెట్‌ను మూసేయండి. మీ నాయకులు చెప్పేది తప్పయితే మీ పత్రికను మూసేయండి. నేను నిన్న ఒకటే అడిగాను. దంతులూరి కృష్ణ అలియాస్ మంగలి కృష్ణ, భానుకిరణ్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు పది మంది మరణించడానికి బాధ్యులు. పరిటాల రవి హత్య దగ్గర నుంచి, ఆ పర్యవసానంగా ఉత్పన్నమైన పరిస్థితుల్లో ఆయుధాల దిగుమతి ఏ విధంగా చేశారో, ముంబై నుంచి తెచ్చిన ముఠాలను రాష్ట్రంలో ఏ విధంగా ప్రవేశపెట్టారో తెలుసు. చోటా రాజన్ హత్యకోసం దుబాయ్‌లో కార్యక్రమం మొదలుపెట్టి దానిని అనంతపురం దాకా తీసుకెళ్లారు. అక్కడ చోటా రాజన్‌ను హత్య చేయడంకోసం అజీజ్ రెడ్డి అనే అతను ప్రయత్నం చేయగా అతని చేతిలో చోటా రాజన్ బతికిపోతే, అజీజ్ రెడ్డి అక్కడి నుంచి పారిపోయి ఇండియాకు వచ్చారు. తరవాత లండన్‌కు వెళ్లి మరలా ఇండియాకు వచ్చారు.

(అవన్నీ మీకు ఎలా తెలుసునని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు అన్నారు)

*** Expunged as ordered by the Chair

అక్కడ నుంచి అజీజ్ రెడ్డి, ముత్తంరాజు, రోహత్‌శెట్టి గ్యాంగ్ తప్పించుకు వస్తే వాస్తవంగా.........

(రాజమండ్రి వచ్చారా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు అన్నారు)

రాజమండ్రి జైలుదాకా తీసుకెళదాం. ఏమీ ఫర్వాలేదు. అలా తప్పించుకొని వచ్చిన అతనిని ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తరవాత హైదరాబాద్ పోలీసులు వెళ్లి ఇక్కడ చేసిన నేరాలపై విచారించడానికి తీసుకొచ్చి చంచలగూడ జైలులో పెట్టారు. ఈనాడు ముఖ్యమంత్రి రక్షణ చూసే అధికారుల వినియోగించే ఆయుధాల కన్నా అత్యాధునిక ఆయుధాలను అజీజ్ రెడ్డి సహాయ సహకారాలతో హైదరాబాదుకు తెచ్చారు. అవి ఎక్కడకు తెచ్చారు, ఎవరు తెచ్చారు? చంచల్‌గూడ జైలులో అజీజ్‌రెడ్డి ఉన్నప్పుడు ఒక పోలీసు ఉన్నతాధికారి ప్రస్తుతం తెలంగాణ సర్వీసులో ఉన్నారు. ఆయన సాంబిరెడ్డి అనే మిత్రుడితో జైలుకు వెళ్లి మంతనాలు చేసి ఆయధాల సరఫరాకు ఒప్పందం కుదుర్చుకొని దంతులూరి కృష్ణ ద్వారా రూ.25లక్షలు ఇచ్చి ఒప్పందం కుదిర్చిన నాయకుడు ఎవరో చెబుతారా అని అడుగుతున్నాను.

మంగలి కృష్ణను ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి గారు సపోర్ట్ చేసి అమాయకుడు, పాపం ఆయన ఏదో చేస్తున్నారని శాసన సభలో చెప్పారు. కానీ ఆయనకు సూట్‌కేసు బాంబు కేసులో శిక్ష పడింది. మరి అంత నీతిమంతుడికి 5 సంవత్సరాల శిక్ష

ఎందుకు పడింది? ఆయన తన వాంగ్మూలంలో ఏమని చెప్పారంటే "నాది పులివెందుల, రాజశేఖర్ రెడ్డి గారి ఇంటి ప్రక్కనే నా ఇల్లు, జగన్మోహన్ రెడ్డి గారు నాకు బాల్య స్నేహితుడు ఆయనతో నేను కాంగ్రెస్ పార్టీలో సెక్రటరీగా పనిచేస్తున్నాను. ఆయన చెప్పిన పనులన్నీ చేయడమే నా ఉద్దేశం. ఆయన తాత గారిని చంపిన వేముల పార్థసారధి రెడ్డి గారిని చంపడం కోసం సహకరించు" అని చెప్పిన విషయాన్ని వాంగ్మూలంలో చెప్పారు. అధ్యక్షా, చాలా క్లియర్. ఆయన వాంగ్మూలం ఎఫ్ఐఆర్‌లో నమోదైంది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకునితో సహా ఆ పార్టీ సభ్యులందరూ తమ స్థానంలో నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: మీకు మాట్లాడటానికి అవకాశం వస్తుంది. ఆ సభ్యుడిని మాట్లాడనీయండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, నేను నా కాళ్లమీద నిలబడున్నాను. వాస్తవాలు చెబుతున్నాను. కావాలంటే ఖండించుకోమనండి.

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి): మీకు మాట్లాడటానికి అవకాశం వస్తుంది. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, రాష్ట్రంలో జరిగిన అత్యంత పాశవిక హత్యాకాండకు ఇది దృష్టాంతం అని నేను చెప్పబోతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా.....

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

If you want to run the House like this, then go ahead.

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, యధేచ్ఛగా డెమోక్రసీని పట్టపగలు రాష్ట్ర అసెంబ్లీలో ***చేస్తున్న విధానం జరుగుతున్నది. Yes. ఒక శాసన సభ్యుడు తన ఇష్టమొచ్చినట్లుగా ****చెబుతూ పోతున్నాడు. ఆ చెప్పుకోనివ్వండని మీరు సమయాన్ని కేటాయిస్తున్నారు. Yes....

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ మీరు ఓర్పుగా ఉండండి. మీకు కూడా అవకాశం వస్తుంది. అప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇది ఏమిటి? మీరు పర్మిట్ చేస్తున్నారు. Every thing is acceptable అని ఆయన విషయానికొస్తే చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ విషయానికొస్తే చెబుతారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇదే కేసుకు సంబంధించి నేను సూటిగా అడుగుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో మైకు కట్ చేయడం పట్ల గౌరవ ప్రతిపక్ష నాయకులు అసహనం వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Please listen. మీరు ఛైర్ మీద ఎలిగేషన్ పెడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారూ, ఎందుకు అంత ఆవేశం మీకు? మీకు అవకాశం వస్తుంది, మీరు మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా)ః మీరు మాకు మైకు కూడా కట్ చేస్తున్నారు.

(ఆ సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకునితో సహా వైసీపీ సభ్యులందరూ అభ్యంతరం వ్యక్తం చేయసాగారు – సభకు తీవ్ర అంతరాయం)

( ఆసందర్భంలో కొంత మంది అధికార పక్ష సభ్యులు కూడా తమ స్థానాల ముందు నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి అందరూ కూర్చోండి. నెహ్రూ గారూ, ట్రెజరీ బెంచెస్‌కు లా అండ్ ఆర్డర్ మీద మాట్లాడటానికి సమయం ఇచ్చాను. Kindly understand that the Leader of the Opposition is making allegations against the Chair which is totally incorrect. దయచేసి కూర్చోండి. Do not misuse the opportunity given to you. The Leader of the Opposition is making allegations against the Chair.

మీరు స్పీకర్ మీద ఎలిగేషన్ చేస్తున్నారు. అది మీ విజ్ఞత. వాళ్లకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం జరిగింది. వారు చెబుతున్నారు. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు కూడా చెప్పవచ్చు. అప్పుడు చెప్పుకోండి. But kindly remember, the Leader of the Opposition is making an allegation against the Chair which is totally incorrect.

Don't misuse the opportunity. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు చెప్పండి. దయచేసి కూర్చోండి. నెహ్రూగారూ మీ లీడర్ ఆఫ్ అపోజిషన్, మీ లీడర్, ఛైర్ మీద ఎలిగేషన్ చేశారు. అన్‌పార్లమెంటరీ పదాలు, అబ్‌జెక్షనబుల్ పదాలు ఉంటే నేను రికార్డుల నుంచి తొలగిస్తానని చెబుతున్నాను. గౌరవ సభ్యులు లా అండ్ ఆర్డర్ అంశం మీద మాట్లాడుతున్నారు. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. When an opportunity is given to the Leader of the Opposition is making allegations against the Chair. వాళ్లు మాట్లాడటం కానివ్వండి. అప్పుడు మీకు ఇస్తాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇందాకే నేను చెప్పాను. సభను సామరస్యంగా నడిపేలా మనమందరం సహకరించాలి. ఎవరైనా మెంబరు మాట్లాడుతున్నప్పుడు కొన్ని ఎలిగేషన్స్ చేయవచ్చు. మీకు (ప్రతిపక్ష నాయకుణ్ణి ఉద్దేశించి) అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. అదే విధంగా ఎవరికి అవకాశం వస్తే వాళ్లు మాట్లాడతారు. ఒక మెంబరు మాట్లాడుతున్నప్పుడు మరొక మెంబరు అడ్డుపడటం కరెక్టు కాదు. అదీకాక స్పీకర్ గారి మీద aspersions కూడా కరెక్టు కాదు. సభా మర్యాదలను మనమందరం పాటించాలి. స్పీకర్ గారు ఒక గౌరవ సభ్యుణ్ణి మాట్లాడటానికి అనుమతించారు. ఆ గౌరవ సభ్యుడు మాట్లాడటం మొత్తం పూర్తి కానివ్వండి. తరువాత మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు కూడా మాట్లాడండి. దానికి మేము సమాధానం చెబుతాము. అంతే గానీ స్పీకర్ గారి మీద aspersions పెట్టడం కరెక్ట్ కాదు.

(ఆ సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, kindly listen to me. మీకు ఇచ్చిన అవకాశంలో you are alleging the Chair, which is totally incorrect. మీరు ఎప్పుడు అడిగితే అప్పుడు అవకాశం ఇవ్వడం జరిగింది. Kindly go through the records. కానీ మీరు ఛైర్ మీద ఎలిగేషన్స్ పెడుతున్నారు.

(INTERRUPTIONS)

Yes, you are making allegations against the Chair. It is not correct. I am totally impartial. వాళ్లకు ఇచ్చిన సమయాన్ని వాళ్లను ఉపయోగించుకోనివ్వండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడవచ్చు. దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా) ః ఆయన ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. I am standing and I demand for the mike.

MR.SPEAKER: Kindly remember, you cannot dictate terms to the Chair. Please be seated and co-operate with the Chair.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకు లేకుండా): ప్రతిపక్ష నాయకునికి మైకు ఇవ్వాలని రూల్స్ చెబుతున్నాయి. మైకు కూడా మీరు ఇవ్వని పరిస్థితుల్లో రూల్స్ ఎందుకు?

MR.SPEAKER: Nothing will go on the records. Please be seated. తప్పకుండా మీకు మైకు ఇస్తాను. Please don't misuse the opportunity given to you. When an opportunity is given to you, you are making allegations against the Chair and it is totally incorrect.

(అంతరాయం)

Please go through the Rules. When an opportunity is given to you, don't misuse it.

( ఆ సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకునితో సహా వైసిపి సభ్యులు అందరూ సభ నుంచి వాకౌట్ చేశారు)

...

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, శాసనసభను ప్రతిపక్ష నాయకుడు ఇడుపులపాయ లేకపోతే లోటస్‌పాండ్ అనుకొని నడపడానికి ప్రయత్నం చేస్తున్నాడు, చాలా దారుణం. నేను ప్రతిపక్ష నాయకుడ్ని ఈ సభ ద్వారా కోరుతున్నాను. మీరు ఒక్కసారి టీవీ ముందు నిలబడి చూస్తే, మేమేదో పొలిటికల్‌గా మాట్లాడుతున్నామని చాలా మంది అనుకొంటున్నారు. ఆయన ***అని. ఆయన హావాభావాలన్నీ ఆయనే ఒక్కసారి చూస్తే, ఆయన **** అంతా నిలువుటద్దంలో నీటుగా ఈ రోజు అసెంబ్లీలో చూసిన తీరు కనిపిస్తుంది. ఒక ప్రతిపక్ష శాసన సభ్యుడికి ఎందుకు అంత ఉలుకు? గతంలో మేము కూడా ప్రతిపక్షంలో ఉన్నాము. చాలా మంది చాలా ఆరోపణలు మా మీద చేశారు. అన్నీ విన్నాం మాకు ఎప్పుడైతే గౌరవ సభాపతి గారు అవకాశం ఇచ్చారో అప్పుడే చెప్పుకున్నాం. ఈ రోజు ఆయన చేసిన వ్యవహారాలు, నేను మొన్ననే చెప్పాను, రాజశేఖరరెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ప్రతి విషయంలో కూడా, మర్డర్‌లో భాగస్వామ్యం ఉంది, అవినీతిలో భాగస్వామ్యం ఉంది, దోపిడీలో భాగస్వామ్యం ఉంది, కిడ్నాప్‌ల్లో భాగస్వామ్యం ఉంది, ఎర్ర చందనం దోపిడిలో భాగస్వామ్యం ఉంది. గత పది సంవత్సరాల్లో రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ప్రతి విషయంలో కూడా ఆయన సహకారం లేకుండా జరగలేదు. మేము **** చెప్పడంలేదు వాస్తవ విషయాలను చెబుతున్నాం. ఆయన ఏమిటి అధ్యక్షా **** మైక్ విరుస్తున్నాడు. స్పీకర్ గారిని జడిపిస్తున్నారు, శాసనసభను ఆయన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. ఈరోజు చెబుతున్నాం నీ తరం కాదు, శాసనసభ చట్ట ప్రకారం జరుగుతుంది, శాసనసభ చట్టానికి లోబడే జరుగుతుంది గానీ, నీకు భయపడో, ఏదో నీవు హావాభావాలను

*** Expunged as ordered by the Chair

చూపి స్పీకర్ గారిని జడిపించి శాసనసభను నీ అధీనంలోకి తీసుకోవాలంటే అది నీ తరం కాదు. మీ నాన్న తరం  కాలేదు, నీ తరం కూడా కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రోజు నేను బాధ పడుతున్నాను. ప్రతిపక్ష నాయకుడు, మీ సభ్యులు అన్నారు కదా అంటున్నారు. ఈ రోజు శాసనసభకు స్పీకర్‌గా మీరు సభానాయకుడిగా నారా చంద్రబాబు నాయుడు గారు, ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు. మీ ముగ్గురినీ మేము ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలి. ఏదో ఒక సభ్యుడు ఏదో అంటే సభ్యుడు ఒకటి అన్నాడు కదా నేను మూడు అంటానని ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతుంటే ఏమి సమాధానం చెప్పాలి? ఇప్పటికే మీ మాటను గౌరవించాం.  రాష్ట్ర ప్రజలు, ఆయన వ్యక్తిత్వం అంతే మనం ఎన్ని చెప్పినా ఆయన క్షమాపణ చెప్పడు, ఆయన ఏది అనుకుంటే అదే చేస్తాడు, అది ఫ్యాక్షనిజంలో ఉన్న నైజం.  ఆ హావాభావాలన్నీ ఆయనలో ఉన్నాయి. అయినా సరే ప్రజల గురించి, ప్రజలు ఒక మంచి ఆలోచనతో మమ్మల్ని పంపించారు. రాష్ట్రం కష్టాల్లో ఉంది శాసనసభలో మంచి విషయాలను చర్చించుకొని, రాష్ట్రానికి మంచి జరగాలనే ఒక ఆలోచనతో మేమందరం బాధపడినా సరే, మమ్మల్ని ఉద్దేశించి నిన్న ఉపయోగించిన పదం మాకు కాదు. మాకు ఎంతో మంది ఫోన్లు కూడా చేశారు.  ప్రతిపక్ష నాయకుడు అంత ధారుణంగా సభను సభ ద్వారా రాష్ట్ర ప్రజలను అవమానిస్తుంటే మీరు ఎందుకు మాట్లాడటం లేదు, క్షమాపణ ఎందుకు చెప్పించడం లేదంటే, మేము విజ్ఞతతో ఆలోచించి, సభ బాగా జరగాలి, మంచి విషయాలు చర్చకు రావాలి. ఈ శాసనసభ ద్వారా మంచి జరగాలని మేము ఆలోచన చేసి, స్పీకర్‌గా మీరు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడితే, వెంటనే ఆయనలో ఉన్న ఆక్రోశం చూశాం, ఒక్కసారి నేను అడుగుతున్నాను ప్రతిపక్ష సభ్యులందరూ ఉన్నారు, ఆయన ప్రదర్శించిన తీరు సభ్యులుగా ఆయన వల్ల మీ గౌరవం పోతుంది. ఆయన నాయకత్వంలో మీరుంటే రేపు భవిష్యత్తులో మీరు కూడా ఈ రాష్ట్రంలో ముద్దాయిలుగా తయారవుతారు. మీరు కూడా ఆలోచన చేయండని ఈ సందర్భంగా తెలియజేస్తూ, తప్పనిసరిగా ఈ రోజు మాట్లాడాలి ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంది. ఈరోజు బుచ్చయ్య చౌదరి గారు.. ఆయనకు ధైర్యం ఉంటే మంగలి కృష్ణ నాకు తెలియదు లేకపోతే మరొక వ్యక్తి నాకు తెలియదు,  అందులో నా పాత్ర లేదని చెప్పాలి. ఆ రకంగా చెప్పకుండా ఈరోజు వాస్తవాలు బయటకు వస్తాయని  ఈ రకంగా ప్రవర్తించడం చాలా బాధాకరమైన విషయం. ఈరోజు వారి సభ్యులే బయటకు వస్తున్నారు, మా వాడి పరిస్థితుల వల్ల మేము ఇందులో ఇరుక్కున్నాం, బయటకు రాలేకపోతున్నాం, అసలు ఎందుకు లా అండ్ ఆర్డర్ ఈ రాష్ట్రంలో ఎక్కడా ఫెయిల్ అయ్యింది, ఆ సబ్జెక్టును ముందుకు తీసుకొచ్చి మా పరువంతా గంగలో కలిపారని, మీ సభ్యులే మాట్లాడుతున్నారు. మీ ఎదుట మాట్లాడకపోవచ్చు కానీ బయటకొచ్చి మాట్లాడుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా సరే నీవు భేషరతుగా శాసనసభకు వచ్చి మంచి సూచనలు సలహాలను ఇచ్చి రాష్ట్రానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకుడి గారి పేరు కూడా ఇంకా ప్రస్తావించలేదు. ఆనాడు జరిగిన సంఘటలన్నీ చెప్పుకొస్తున్నాను. ఎందుకండి అంత ఉలికిపాటు. రక్త చరిత్రను సృష్టించిన వ్యక్తి, భారతదేశంలో అత్యంత కరుడుగట్టిన ఆర్థిక నేరాలకు కేంద్ర బిందువుగా ఉన్న వ్యక్తి, 16 నెలలు జైల్లో ఉండొచ్చిన వ్యక్తి, ఇంకా ఎన్ని సంవత్సరాలు జైల్లో ఉన్నారో నాకు తెలియదు. నేను ఏమని చెప్పాను. ఆనాడు ఎవరైతే దుబాయి నుంచి పులివెందుల వరకు, పులివెందుల నుంచి అనంతపురం వరకు వెళ్లి ఒక గౌరవమైన శాసనసభ్యుడ్ని పట్టపగలు చంపితే దాని పర్యవసానం ఏమిటి, దాని వెనుక ఎవరెవరు ఉన్నారు? ఏ విధంగా జరిగింది? ఎవరైతే మీ మనుషులు ఉన్నారో వాళ్లు చెప్పారు, మేము చెప్పలేదు. మంగలి కృష్ణ గానీ, భాను కిరణ్ గానీ వాళ్లు చెప్పారు. ఇంటర్నల్‌గా 10 మంది మరణించారు. పటోళ్ల గోవర్ధన్‌రెడ్డి, మద్దెల చెరువు సూరి, మొద్దు శ్రీను, బాంబే షూటర్స్ బాలమురళీ ఈ విధంగా 10 మంది హత్యకు గురయ్యారు. ఆఖరికి అజీజ్‌ని కూడా ఆనాటి ముఖ్యమంత్రి ఆర్డర్ ఇచ్చి ఉదయం ఆరు గంటలకు అరెస్ట్ చేసి తీసుకెళ్లి ఆయనిచ్చిన ఆదేశాల మేరకు, సాయంత్రం 6 గంటలకు ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిఐ దగ్గర షూట్ చేశారు. ఎందుకు షూట్ చేశారని అడుగుతున్నాను? అతన్ని విచారించకుండా పట్టపగలు ఎందుకు కాల్చి చంపారని అడుగుతున్నాను. ఎవరైతే వెనుక ఉండి నేరాలను చేయించారో, పరిటాల రవి హత్య తర్వాత కాన్సీక్వెన్స్‌గా జరుగుతున్న హత్యలన్నింటినీ నేను చెప్పబోతున్నాను. యువనాయకుడు అంటే నువ్వేనా? అందువల్ల అప్పుడే ఆయన భుజం తడుముకొని, గుమ్మడి కాయల దొంగ ఎవరంటే నేనేనని ఆయనే చెప్పుకుంటున్నాడు. ఈ రాష్ట్ర రక్త చరిత్రకి రాజశేఖరరెడ్డి వారసత్వం, రాజరెడ్డి వారసత్వంగా వచ్చి, ఇవాళ అసెంబ్లీని కూడా ఈ విధంగా చేయడం దురదృష్టకరం. ఇలాంటి వాళ్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉండటానికి ఎలా అర్హులని నేను అడుగుతున్నాను. సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఈ శాసనసభలో, అనేక మంది మహామహులు అధికార పక్షంలో ప్రతిపక్షంలో ఎంతో విలువైన సూచనలు సలహాలను ఇచ్చారు. కనీసం సంయమనం పాటించలేని వ్యక్తి అరాచకం సృష్టించిన వ్యక్తి, ఆ అరాచకాన్ని ఈ శాసనసభలో కూడా పెట్టాలనుకోవడం చాలా దురదృష్టకరం. ఈ సందర్భంగా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరైతే ఈ 10 సంవత్సరాల్లో నేర చరిత్రకు పాల్పడ్డారో, అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఏ విధంగానైతే ప్రక్కకు తప్పించారో దాని పైన సమగ్రమైన విచారణ జరిపించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

విచారణ చేయించండి అసలైన దోషులకు శిక్షపడాల్సిన అవసరం ఉంది. ఆర్థిక నేరాలను అడ్డు పెట్టుకొని సంపాదించిన లక్షల కోట్లతో నేరాల నుండి తప్పించుకోవడానికి వీల్లేదు. దాని మీద సమగ్ర విచారణ చేయించి దోషులకు శిక్షపడే విధంగా చేయమని కోరుతున్నాను. ఏదైతే శాండల్ ఉడ్‌ని నిరోధించి, అక్రమ రవాణాను అరికడుతున్నారో, నేరస్థులను కూడా ఎక్కడెక్కడ భూకబ్జాలు చేశారో వాటన్నింటినీ స్వాధీనం చేసుకోండి. విశాఖపట్నం నుంచి, కడప నుంచి, పులివెందుల దగ్గర నుంచి ఆనాడు రాజశేఖరరెడ్డి సారధ్యంలో జరిగిన అవినీతి

అక్రమాలన్నింటినీ వెలికితీయండి, వాటిని సరిదిద్దండి. కక్షల కోసం కార్పణ్యాల కోసం కాదు. శాంతిభద్రతలను కాపాడటం కోసం, ఎవరైతే దోషులు ఉన్నారో, ఈ ***సింహస్వప్నంలాగా ఉండటం కొరకు విచారణ చేయమని, గతంలో తమరి నాయకత్వంలో రాయలసీమలో ఫ్యాక్షన్‌ని ఆపారు. గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో మంచి అధికారులను వేశారు. నేరమనేది లేకుండా చేశారు, సరెండర్ చేశారు. నేరాలు పూర్తిగా తగ్గిపోయాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరలా నేరాలు విచ్చలవిడిగా పెరిగిపోయి అనేక హత్యలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టాల్సిన అవసరం ఉంది. మరలా రాయలసీమలోనే కాదు ఎక్కడైనా సరే ఈ నేరస్థులను కఠినంగా అణచివేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారికి కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు (విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా మొదటి నుంచి *** అని అటువంటి మాటలు మాట్లాడుతూ, ఒక **** చేయడానికి పెట్టుబడులు రావడానికి కూడా అడ్డుతగిలే ప్రక్రియ క్రింద కనబడుతోంది. ఒక మంచి సంస్కృతి కలిగిన, అపోజిషన్ అంటే constructive criticism చేయాలి. గవర్నమెంటు దృష్టికి ప్రభుత్వ అధికారుల దృష్టికి తమరి ద్వారా ఏదైనా ఉంటే తీసుకురావడంలో తప్పు లేదు. Constructive criticism is definitely required for the better development of the State. ఇప్పుడు మనం ఏ పరిస్థితుల్లో ఉన్నామనేది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన విచ్చలవిడి విధానంతో రాష్ట్రం ఎన్నో సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందనేది జగమెరిగిన సత్యం. ఇటువంటి సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి పెట్టుబడులు పెట్టి ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌కి మంచి అభివృద్ధిని తీసుకురావాలనే ఉద్దేశంతో గౌరవనీయులైన చీఫ్ మినిస్టర్ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న విపరీతమైన కృషికి ఇది అడ్డు తగలడమే అవుతుంది. ఇది మంచి పని కాదు. తప్పనిసరిగా ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. భావజాలం కూడా ఒక అపోజిషన్ లీడర్‌గా ఇంత ఆవేశం మంచిది కాదు.

రాష్ట్రాభివృద్ధికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న విపరీతమైన కృషికి ప్రతిపక్షనాయకుడి వ్యవహారశైలి అడ్డుతగిలేదిగా కనబడుతోంది. ఇది మంచి పరిణామం కాదు. కాబట్టి ఇటువంటి చర్యలను మాత్రం మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అంత ఆవేశంతో ప్రతిపక్షనాయకుడు వాడే భావాజాలం, పదజాలం కూడా మంచిది కాదు. చాలా ఆవేశపూరితమైన మాటలు ఏ మాత్రం సహేతుకం కాదని నేను భావిస్తున్నాను. బహుశా ప్రతిపక్షనాయకుడు డిప్రెషన్‌లో ఉన్నాడేమోననే సందేహం కూడా నాకున్న వ్యక్తిగత అభిప్రాయం. దయచేసి తమరు వ్యక్తిగతంగా ఒకసారి వారితో మాట్లాడి అవసరమైతే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకుంటే మంచిదనే సలహాను ఇచ్చినట్లైతే ప్రయోజనం ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఒక వ్యక్తి గురించి వ్యక్తిగతమైన దూషణలు చేసేటటువంటి

*** Expunged as ordered by the Chair

అవివేకమైన వ్యక్తిని నేను కాదు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటువైపుకు పయనిస్తోందని ప్రపంచమంతా చూస్తోంది. అందరి దృష్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన కేంద్రీకృతమై ఉంది. ఎప్పుడో పది సంవత్సరాల క్రిందటి నుంచి నాశనమై పోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈనాడు ఒక మంచి విజన్ ఉన్న ముఖ్యమంత్రి గారు పదవీ బాధ్యతలు స్వీకరించారని ప్రజలు భావిస్తున్నారు. గౌరవ ప్రతిపక్షనాయకుడు వ్యవహరిస్తున్న తీరు వల్ల ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర దేశాల నుంచి మన రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహం చూపించేందుకు ఏ పారిశ్రామికవేత్త ముందుకు రానటువంటి పరిస్థితి కనబడుతోంది.

అధ్యక్షా, ఇతర రాష్ట్రాలనుంచి, ఇతర దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రాభివృద్ధికి బాటలు వేసే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారున్న ఈ తరుణంలో ఇటువంటి కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ లేకుండా ఏదో ఒక ****చేద్దాం ఈ రాష్ట్రాన్ని అనే ఉద్దేశంతో, **** క్రింద రాష్ట్రం ఉంది, **** జరుగుతాయనే సంకేతాలను పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహం చూపే వారికి పంపే ఆలోచన గౌరవ ప్రతిపక్షనాయకుడికి ఉన్నట్టుగా కనబడుతోంది. మరొకసారి మీద్వారా వారికి విన్నవించుకుంటున్నాను. పదహేను రోజులో, నెల రోజులో సెలవు తీసుకుని కొంచెం మన్సశాంతి వచ్చిన తరువాత ప్రతిపక్షనాయకులు మరల హౌస్‌కు వచ్చినట్లైతే తప్పనిసరిగా రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేగాకుండా వారు వాడే భావాజాలం, పదజాలాన్ని కూడా మార్చుకోవాల్సి ఉంది. కోపంలో మాట్లాడే తీరులో ఎప్పుడైనా ఎవరికైనా పొరపాట్లు దొర్లవచ్చు. కానీ ఎవరైనా దాన్ని కంటిన్యూటీ చేయకూడదు. మనం ఇవాళ చూశాం. ఇవాళ ప్రతిపక్షనాయకుడు మాట్లాడే సమయంలో ఎవరైనా వారి ప్రక్కనుంటే కొట్టేస్తాడమోననే భయం చాలా మందికి కనిపించింది. నాకైతే ఒక విషయం తెలియడం లేదు. నేను భారతీయ జనతా పార్టీకి చెందిన శాసనసభ్యుడిని. కానీ నన్ను తీసుకుని వచ్చి శాసనసభలో ప్రతిపక్షపార్టీ సభ్యులకు కేటాయించిన స్థానాల్లో వారి ప్రక్కనే నాకు సీటు కేటాయించారు. నేను కూర్చునే సీటును ప్రతిపక్షపార్టీ సభ్యులకు కేటాయించిన సీట్లకు అనుబంధంగా కేటాయించారు. ప్రాబబ్లి ఇటు అధికారపక్షానికి, అటు ప్రతిపక్షానికి మధ్య "వారధి" క్రింద ఉండాలనే ఉద్దేశంతో పెట్టారో, ఏమో గానీ ఎప్పుడు చూసినా నాకు ఇటువైపు కూర్చున్న సభ్యుడు ఎత్తేస్తాడు, మరోవైపున కూర్చున్న సభ్యుడు తన కాలును తీసుకువచ్చి నాపైన వేస్తున్నాడు. ఊరికె అవసరం లేకున్నా కూడా ఆ విధంగా వారు ప్రయత్నిస్తున్నారని నాకనిపిస్తోంది. దయవుంచి నాకు కూడా మరో సీటును కేటాయించి ఇక్కడి నుంచి విముక్తుడిని చేయగలరని మిమ్మల్ని కోరుతున్నాను.

(సభలో అధికారపార్టీ సభ్యుల నవ్వులు)

---

**** Expunged as ordered by the Chair

తప్పనిసరిగా కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ అనేది అవసరమని మేం భావిస్తున్నాం. భారతీయ జనతా పార్టీ తరఫున నేను శాసనసభ్యుడిగా ఎన్నికైనాను కాబట్టి ఎవరికైనా సలహాలివ్వడంలో అమర్యాదగా నేను భావించను. మీరు పర్మిషన్ ఇచ్చినట్లైతే నేను కూడా డైరెక్ట్‌గా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి దగ్గరకు వెళ్లి ఏదైనా సూచించగలను. మంచిదో, చెడ్డదో నాకు తెలియదు కానీ రాష్ట్ర ప్రయోజనాల గురించి దేనికైనా మా పార్టీ సిద్ధంగా ఉంటుంది. కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ చేయండి కానీ ***చేయొద్దు. ఎక్కడ చూసినా **** అనేటటువంటి ఫీలింగ్స్‌ను క్రియేట్ చేయడమనే ఆలోచనను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రతిపక్షనాయకుడి వ్యవహారశైలి చూస్తుంటే, కేవలం మళ్లీ ఓదార్పు యాత్రలు, పాదయాత్రలు మొదలుపెట్టడానికే ఇటువంటి ప్రయత్నం జరుగుతోందనేది నా వ్యక్తిగత అభిప్రాయం. తమరు చాలాసార్లు ప్రతిపక్షపార్టీకి చెప్పారు. ఎక్కడైనా అభ్యంతరకరమైన మాటలుంటే రికార్డుల్లో నుంచి తప్పనిసరిగా వాటిని తొలగిస్తామని తమరు చాలా పర్యాయాలు వారితో చెప్పడం జరిగింది. అయినప్పటికీ ప్రతిపక్షం ఇప్పుడు సభ నుంచి వాకౌట్ చేయాల్సిన అవసరమేమి లేదు.

ఈ అవకాశం కల్పించిన మీకు నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ): అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవనీయులైన స్పీకర్ గారికి నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఈరోజు సభలో జరిగిన సంఘటనను దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే గౌరవ సభాపతి గారు చాలా చక్కగా ఎంతో సంయమనంతో మర్యాదగా, హుందాగా సభలో ప్రతిపక్షాన్ని వ్యవహరించమని గౌరవ ప్రతిపక్షనాయకుడిని కోరినప్పటికి, వారు ప్రవర్తించిన విధానం గౌరవ స్పీకర్ వ్యవస్థను అవమానించిన తీరు చాలా దురదృష్టకరం. సభకు కొత్తగా ఎన్నికైన మాలాంటి ఎందరో శాసనసభ్యులు జరిగిన తీరును, పరిణామాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో అంతుపట్టడం లేదు. గౌరవ ప్రతిపక్షనాయకుడికి కూడా సభకు కొత్తే. వారు కూడా సభ సాంప్రదాయాలను నేర్చుకోవాల్సి ఉంది. కానీ వారి నాయకత్వం చాలా అన్యాయంగా, చాలా దుర్మార్గంగా ఉంది.

అధ్యక్షా, రాష్ట్రంలో శాంతిభద్రతలకు సంబంధించిన చర్చను తదుపరి చర్చిద్దామనే ఆలోచనతో ఉన్న సభలో పనిగట్టుకుని చర్చకు పట్టుబట్టిందే గౌరవ ప్రతిపక్షనాయకుడు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఆయనకున్న అర్హతేమిటనే దాన్ని మనం ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే **** జైళ్లో పదహారు మాసాలకు పైగా శిక్షననుభవించి వచ్చిన వ్యక్తి, తిరిగి మళ్లీ జైలుకు వెళ్లే పరిస్థితిలో ఉన్న వ్యక్తి రాష్ట్రంలోని శాంతి భద్రతల గురించి

*** Expunged as ordered by the Chair

మాట్లాడడమనేది దురదృష్టకరం. అసలు అలాంటి సందర్భాన్ని ఆయన సభ ముందుకు తీసుకువచ్చినప్పుడు సభ అందుకు అనుమతించడం రూల్స్ ప్రకారం అవునో, కాదో కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడిగా నాకైతే పెద్దగా తెలియదు. ప్రతిపక్షనాయకుడు కాబట్టి మీరు ఆ అవకాశాన్ని ఇచ్చి ఉంటారని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో శాంతిభద్రతలంటే ***మావోయిస్టుల మీద చర్చ, మహిళలపై దౌర్జన్యాలు, మతఘర్షణలు, భూకబ్జాలు, ఆర్థిక నేరాలు, ల్యాండ్ మాఫియా, వైల్డ్ మాఫియా, శాండ్ మాఫియా వంటి అంశాలను ఏమైనా సభలో ప్రస్తావిస్తారేమోనని కొత్తగా ఎన్నికైన మాలాంటి శాసనసభ్యులు ఆలోచించారు. నూతనంగా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు మాసాల కాలమైంది, ఈ అరవై ఐదు రోజుల్లో ఇలాంటి వార్తలను మేం పేపర్లల్లో గానీ, టి.వి.ల్లో గానీ చదివిన, విన్న పాపాన పోలేదు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మాఫియాగాళ్లు కనుమరుగైనారు. చివరకు శాండ్ మాఫియాను కూడా అరికట్టి శాండ్ లీజ్‌లను మహిళలకు అప్పగించే విధంగా ఒక ఉదాత్తమైన నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్షం సభలో శాంతిభద్రతలపై చర్చించాలనడం ఎంత మాత్రం సబబుగా లేదు. వారి వాదన పలు విధాలుగా ఉంది. పంతొమ్మిది మంది అని, పదమూడు మంది, చివరకు పదకొండు మంది వై.ఎస్.ఆర్. కార్యకర్తలు చనిపోయారని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. ఎవరు ఏది చెబితే ఆ అంశాన్ని సభలో ప్రస్తావిస్తూ పవిత్రమైన సభ సాంప్రదాయాలకు భంగం కలిగేలా గౌరవ ప్రతిపక్షనాయకుడు ఈరోజు సభలో ప్రవర్తించారు. కానీ ఆయన మరచిపోతున్న విషయం ఒకటి ఉంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, క్రింది స్థాయి పోలీస్ సిబ్బంది గానీ ఎక్కడ కూడా అధికారుల బదిలీ లేకుండా గత కొన్ని సంవత్సరాల నుంచి ఏ అధికారైతే పదవిలో ఒకే స్థానంలో కొనసాగుతున్నారో వారే అక్కడే ఇప్పటికీ కొనసాగుతున్నారు. మొన్నీమధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వోద్యోగుల సాధారణ బదిలీలకు అవకాశం కల్పించారు. కొన్ని సంవత్సరాల కాలం నుంచి ఒకేచోట విధులు నిర్వహిస్తున్నారు. అటువంటి వారి బదిలీలు తప్పనిసరిగా జరగాల్సిన అవసరముంది. కొన్ని ప్రాంతాల్లో నిర్దోషులైన మాలాంటి వారి పైన కూడా అక్రమ కేసులు బనాయించే పరిస్థితులు కనబడుతున్నాయి.

అధ్యక్షా, చైనా దేశంలో ఒక సామెత ఉంది. చైనా సామెత ఏంటంటే "నీ స్నేహితులెవరో చెప్పు, నీవేంటో నేను చెబుతానని". దాన్ని చైనా సామెత అంటారు. జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షనాయకుడిగా చర్చను ప్రారంభించారు. నీ స్నేహితులెవరని శ్రీ బుచ్చయ్య చౌదరి గారడిగితే ప్రతిపక్షనాయకుడు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు. మంగళి కృష్ణ గానీ, భాను గానీ, సూరి గానీ, చివరకు ఇక్కడున్న శ్రీకాంత్ రెడ్డి గారు అందరూ స్నేహితులే. శ్రీకాంత్ రెడ్డి గారు శాసనసభ్యులుగా సభలో ఉన్నారు. ప్రస్తుతం సభ నుంచి బయటకు వెళ్లాడు. చిన్నప్పటి నుంచి

*** Expunged as ordered by the Chair

వాళ్లిద్దరూ కలిసి ఇక్కడి శివశివాని పబ్లిక్ స్కూల్‌నందు పదవ తరగతి ప్రశ్నాపత్రాలను దొంగిలించిన స్నేహితులను వెంటబెట్టుకుని ఈరోజున శాంతిభద్రతల గురించి సభలో మాట్లాడుతున్నారు. అంటే దొంగలు దొంగలతో సాహవాసం చేస్తారు, దోపిడీదారులు దోపిడీదారులతో సాహవాసం చేస్తారు. ఆర్థిక నేరగాళ్లు ఆర్థిక నేరగాళ్లతో సాహవాసం చేస్తారు. ఇంకోవైపు జగన్మోహన్‌రెడ్డి గారి స్నేహితుల గురించి గానీ, ఆయన చుట్టు ఉన్న పరిస్థితులనన్నింటినీ ఒకసారి ఆలోచన చేసుకోవాల్సిన అవసరం చాలా స్పష్టంగా ఉంది. మరో వైపు నూతనంగా ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి గతంలో తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన గొప్ప అనుభవం ఉంది. ఆ కాలంలో రాష్ట్రంలో ఫ్యాక్షనిజం గానీ, రౌడీయిజం గానీ, గుండాయిజం గానీ లేదు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించకుండా వారి హయాంలో పరిపాలన జరిగింది. శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి రాజకీయ ప్రలోభాల వల్ల రాజకీయాలు గానీ, సమాజం గానీ కలుషితం కాకూడదనే ఉద్దేశంతో, చిత్తశుద్ధితో ఈ రాష్ట్రాభివృద్ధి కొరకు మన ముఖ్యమంత్రి గారు పాటుపడుతున్నారు. 1978వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు రాజకీయాల్లో ఉంటూ వివిధ హోదాల్లో అంటే అధికార పక్షంలో గానీ, ప్రతిపక్షంలో గానీ ఉంటూ రాష్ట్రానికి ఒక దశ, దిశ నిర్దేశం చేస్తూ 2020 విజన్ వంటి బృహత్తర ప్రణాళికలతో ముందుకెళ్లేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నిస్తున్నారు. ప్రజలిచ్చిన మరొక అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని నూతనంగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గత పది సంవత్సరాల కాలంలో పాడు చేసిన రాష్ట్రాన్ని మళ్లీ 2029వ సంవత్సరం నాటికి రాష్ట్రం ఒక స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అవతరింపజేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకెళ్లడం జరుగుతోంది. ఆ దిశగా ఏకైక లక్ష్య సాధన వైపు అడుగులేస్తున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి గురించి అదే విధంగా శ్రీ జగన్మోహన్‌రెడ్డి గారి యొక్క క్యారెక్టర్ గురించి కూడా ఈ సభ తెలుసుకోవాల్సిన అవసరముంది.

1978వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు అధికార పక్షంలో ఉండి కానీ ప్రతిపక్షంలో ఉండికానీ ఈ రాష్ట్రానికి ఒక దశ, దిశ నిర్దేశం చేస్తూ విజన్ 2020 వంటి ప్రణాళికలతో మా నాయకులు ముందుకు వెళుతూ మళ్లీ అధికారంలోకి వచ్చారు. వీరు పాడు చేసిన ఈ రాష్ట్రాన్ని ఒక స్వర్ణాంధ్ర ప్రదేశ్ మార్చాలనీ ఒక ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగుతున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి గురించి ప్రతిపక్ష నాయకుని క్యారక్టర్ గురించి ఈ సభ కూడా తెలుసుకోవల్సిన అవసరం ఉంది. 1978లో రాజకీయాలలోకి వచ్చారు, ఈ నాటికి ఒక్క అవినీతి ఆరోపణలు గానీ అక్రమాలు కాని సహించని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఎక్కడా, వారెక్కడ. ప్రతి విషయంలోవారి గురించి ఇక్కడా చూడడమే కాదు. ప్రత్యక్షంగా మేము చూశాం, అసెంబ్లీ బై ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా పులివెందులకు వెళ్లిన సందర్భంలో సాక్ష్యాత్ చంద్రబాబు నాయుడు గారిపై రాళ్లు విసరి, బ్లేడ్స్‌తో గాయపరచిన సంఘటల్ని చూసిన ప్రత్యక్ష

సాక్షిగా మేము ఉన్నాం. అటువంటి చరిత్ర ఉన్న వాస్తవాల్ని చెబుతున్నా వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఓర్చుకోలేకున్నారు.

కోర్టుకు, జైలుకు వెళ్లకూడదని చాలామంది చెబుతుంటారు. జైలుకు, కోర్టుకు వెళ్లితే కోర్టు చుట్టూ తిరుగుతూ ఉంటే ఓపిక కావల్సి ఉంది కోర్టు చుట్టూ తిరిగి తిరిగి ఎందుకు వచ్చామా ఈ కోర్టుకు అన్న వాతావరణం వుంటుంది. కానీ 16నెలలు జైలులో ఉండి వచ్చిన ఈ వ్యక్తికి ఎలాంటి మార్పు కలుగలేదు. లేదు అంటే అర్థం ఏమంటే కొంతమంది వ్యక్తులు వారి బాల్యం నుండి విపరీతమైన మనస్తత్వం కలిగిన వ్యక్తులుగా ఉంటారు. అది ఖచ్చితంగా వైఎస్.జగన్మోహన్ రెడ్డిలో మనం చూశాం. అదే విధంగా పులివెందుల ఎన్నికల్లోనూ చూశాం. ఎక్కడకు వెళ్లినా కూడా ఆయన ప్రవర్తన అలాలే వుంటుంది. ఎక్కడా కూడా వారు మానవత్వం లేని వ్యక్తిగా ప్రవర్తించడం మనం చూశాం. ఎందుకంటే తాను ఒక గన్‌మాన్‌ను పెట్టుకొని సంతకాలు పెట్టడం, ప్రసంగించడం టీవీల్లో పత్రికల్లో మనం చూశాం. అంటే మానవత్వం కాని మానవుని పట్ల మానవత్వం లేని వ్యక్తి ఈ హత్యల గురించి, శాంతి భద్రతల గురించి చెప్పడం చాలా దురదృష్టకరం.

ఆయనకున్న ఈ నేపథ్యం ద్వారా ఆయన ఎందుకు అలా ప్రవర్తిస్తున్నాడు కారణాలేమిటి నిజంగా కావాలని తెచ్చిపెట్టుకుంటున్నాడంటే కాదు. ఆ వారసత్వం ఒకతరం నుండి వచ్చింది కాదు, రాజారెడ్డి గారి నుండి రాజశేఖర రెడ్డి గారి నుండి వచ్చింది. తాతలు, తండ్రుల దగ్గర నుండి వారసత్వంగా వచ్చింది. ఆ వారసత్వ తత్వం నుండి మళ్లింపు వైపుగా మనం వారిని తీసుకు వెళ్లాల్సి ఉంది. మార్పు తీసుకు రావల్సిన అవసరం ఈసభ మీద ఉందని కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

2004వ సంవత్సరం నుండి 2010వ సంవత్సరం మొదటి వరకు రాజశేఖరరెడ్డిగారు ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. 167మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హత్య చేయబడ్డారు. ఇవి రాజకీయ పరంగా జరిగిన హత్యలు. తమకు వ్యతిరేకంగా మాట్లాడితేనే సహించలేని వ్యక్తులు రాజకీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు చంపడంలో అందెవేసిన చేయిగా జగన్మోహన్ రెడ్డి గారు ఇలాంటి చర్చను లేవనెత్తడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను. ప్రతిఒక్క కేసులోను ఎవిడెన్స్‌లను మాఫీ చేయడం, మనం సినిమాల్లో చూస్తాం. ఎవిడెన్స్‌ను మాఫీ చేయడమే కాదు, నేరస్తుడు ఒక తప్పు చేయడం మొదలు పెడితే ఆ తప్పుల్ని సరిదిద్దుకొనేందుకు మరిన్ని నేరాల్ని చేయడం మనం సినిమాల్లో చూస్తాం. అది నేరస్తుని లక్షణం. ఒక సైకోకు ఏరకమైన లక్షణం ఉంటుందో అటువంటి ఈ లక్షణం. సీరియల్ కిల్లర్స్ ఏ రకమైన నేరాలు చేస్తారో అదేరకమైన నేరాలు జగన్మోహన్ రెడ్డి గారిలో చూశాం. అది మా నాయకుడు పరిటాల రవి అనంతపురంలో అటు పోలీసుల్ని వాడుకున్న విధానం చూశాం. వాడుకున్న క్రిమినల్స్‌ను చంపిన విధానం మనం చూశాం.

వీటన్నింటిని గమనించాల్సిన అవసరం ఉంది. పరిటాల రవి హత్య అనంతరం నామిత్రుని ద్వారా ఆనాడు రాయలసీమ ఐజి.గా నియమించిన వ్యక్తిని నా మిత్రుని ద్వారా నేను కలిశాను. ఆయన సైకలాజికల్‌గా ఎంతో డిప్రెషన్‌కు గుర్రైనారు. తరువాత ఎవరైతే ఆయన్ని వాడుకున్నారో ఆ వాడుకున్న వ్యక్తులు స్పష్టంగా ఆయనకు సపోర్ట్ చేయకపోగా, ఆయన వాస్తవాలకు సపోర్ట్ చేస్తారని వారికి సపోర్ట్ చేయని వాతావరణాన్ని మనం చూశాం.

అనేక సందర్భాల్లో మామూలు ప్రజల గురించి మాట్లాడుతున్నారు. జైల్లో ఉన్న వ్యక్తులకే రక్షణ కల్పించలేని రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం గురించి ఈ సందర్భంలో చర్చించక పోడడం ఏమిటి అధ్యక్షా, ఎందుకంటే మొద్దు శీను అప్రూవల్‌గా మారిన తరువాత చనిపోయారు. మనం ఒకసారి జైలుకు సంబంధించిన రికార్డుల్ని పరిశీలించినట్లైతే ఖచ్చితంగా మొద్దు శీనును చంపబడిన వ్యక్తి ఓం ప్రకాష్ ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా మనం చూస్తే, ఎవరి డైరెక్షన్‌లో ఎవరి ఆదేశాలతో జరిగిందనే విషయాలన్నీ తెలుస్తాయి. బ్యారెక్స్ మారి బయటకు వచ్చిన విషయం ఓం ప్రకాష్ స్పష్టంగా చెప్పిన విషయాన్ని కూడా మనం తెలుసుకోవాల్సి ఉందని మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తుందో చరిత్ర తెలియకుండా భవిష్యత్ ఉండదు. చరిత్రను మనం తెలుసుకోవాలి. చరిత్ర యొక్క పునాదుల మీదనే మనం భవిష్యత్‌ను నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ చరిత్ర వెనుక దాగి ఉన్న మనుసులు వారి ఆలోచనా విధానం మనం తెలుసుకోవాల్సి ఉంది. ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలంటే ఎటువంటి వ్యక్తులు ఈ సమాజంలో తిరగకూడదు, ఎటువంటి వ్యక్తులు ఈ  సమాజంలో ఉండకూడదో, అటువంటి వ్యక్తులకు ఈ సమాజంలో ఎక్కడ స్థానం కల్పించాలో ఆ స్థానాన్ని చూపించిన తరువాత మాత్రమే ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చగలం. గౌరవ శాసన సభ్యులు శ్రీ జి.బుచ్చయ్య చౌదరి గారు చెప్పినట్లు ప్రతి ఒక్క నేరాన్ని ఆ నేరాలు ఏవైనా కూడా అవి ఆర్థిక నేరాలు కావచ్చు, రాజకీయ నేరాలు కావచ్చు అవన్నీ విచారణ చేపట్టాలి. అంతేకాదు, విచారణ చేపట్టడంతోపాటుగా దానికి బాధ్యులైన వ్యక్తుల అందరి మీద చర్య తీసుకోవల్సిన అవసరం ఉందని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

చివరగా నేను చెప్పేది ఏమనగా నాయకత్వం వహించే వ్యక్తులు చూపించాల్సిన సమయంనం గానీ ఒక దార్శినకత్వం గానీ తన వెనుకున్న జనానికి ఇచ్చే డైరెక్షన్స్‌ను చూస్తే ఏకరంగా ఉన్నాయో అర్థమవుతుంది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలంటే చాలా మంది ఇలాంటి వ్యక్తుల్ని ఖచ్చితంగా ఏరి పారేయాల్సిన అవసరం ఉంది. అంతేకాదు వారందరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

మా లాగా గెలిచిన కొంత మంది శాసన సభ్యులు వైఎస్ఆర్ పార్టీలో ఉన్నారు. వారందరి గురించి నేను చెప్పేదేమంటే కొత్తగా మతం తీసుకున్న వారు నామాలు ఎక్కువ పెట్టారన్నట్లు కొత్తగా ఆ పార్టీలో చేరిన ఒక సభ్యుడు నిన్న మాట్లాడుతూ మా పార్టీ పెట్టి 3.5 సంవత్సరాలే అయింది ఈ కాలంలో మేమేమి అధికారంలో లేము. మేమెందుకు నేరాలు చేస్తామన్నాడు. మా నాయకులు చెప్పినట్లు అది పిల్ల కాంగ్రెస్. కాంగ్రెస్‌కు ఉన్న ప్రతిఒక్క లక్షణం ఆ కాంగ్రెస్ పునికి పుచ్చుకుంది. తప్పుల్ని ఎత్తి చూపుతున్నప్పుడు వాళ్లకు ఉక్రోషం వస్తుందంటే కారణమేమిటి. కొంత మంది కాంగ్రెస్ నుండి కొంతమంది తెలుగు దేశం పార్టీ నుండి వచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జ్యోతుల నెహ్రూ గారు తెలుగుదేశంలో నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్‌లోకి వెళ్లారు వారు గట్టిగా మాట్లాడుతున్నారంటే వారు మాట్లాడినట్లు నిరుపించుకోవాలనే మాట్లాడుతున్నారు. నాయకులెలా ఉంటే కార్యకర్తలు కూడా అలాగే ఉంటారు. సభ్యులు కూడా అలాగే ప్రవర్తిస్తున్నారు. వారందరికీ ప్రత్యేకమైన శిక్షణా తరగతులు నిర్వహించాలని నేను కోరుకుంటున్నాను. జరిగిన ప్రతిఒక్క అంశంపై విచారణ నిర్వహించాల్సిందిగా కోరుకుంటున్నాను.

శాంతి భద్రతల విషయంలో పంచాయితీ ఎన్నికల్లో, మండల ఎన్నికల్లో పొలం గట్ల దగ్గరున్న తగాదాలను తీసుకొచ్చి, అది ఒక శాంతిభద్రతల అంశం లాగ చర్చించాలని ప్రయత్న చేయటం అనేది చాలా దురదృష్టం, దారుణం. అటువంటి చర్యలని మనం సహించం అని చెబుతున్నాను. ఈయనకొక చరిత్ర. ఈయన తండ్రిగారి చరిత్ర మీకు చెప్పాను గదా. మతకల్లోలాలను సృష్టించిన చరిత్ర. ప్రధానమంత్రిమీద చెప్పులు వేయించిన చరిత్ర. ఆఖరికి, అధికారులను కొట్టిన చరిత్ర. మొత్తం చదవటానికి టైం ఇస్తే.. ఇది షార్ట్ టైం క్వశ్చన్ ఇచ్చారు. చదవమంటే చాలా చరిత్ర ఉంది. 1974వ సంవత్సరంనుంచి, ఈరోజు వరకూ ప్రతీ అంశంలోను, కోపరేట్ ఎన్నికలలో, పంచాయితీ ఎన్నికలలోనూ ఓర్చుకోలేరు. వాళ్లకి వ్యతిరేకంగా ఎవరు కూడా మాట్లాడటానికి ఒప్పుకునే సంస్కృతి లేదు. పులివెందులలో చెల్లుతుందేమో, నాకు అర్థం కాదు కానీ, శాసనసభలో అలాంటి ప్రవర్తనను సిగ్గుతో తలదించుకోకపోగా, చాలా వీరావేశంగా వెళ్లటం అనేది దురదృష్టకరం. అతను నేర్చుకోవలసింది ఇంకా చాలా ఉంది. మా నాయకుని చూసి సంయమనం, పద్ధతి, పరిపాలన విధానం, నీతి నిజాయితీతనం, అరాచకాన్ని సహించలేని విధానాన్ని నేర్చుకోవలసిందిగా ఈ సభాపూర్వకంగా విజ్ఞప్తి చేస్తూ, నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః జి.వి.ఎస్. ఆంజనేయులుగారూ..

శ్రీ జి.వి.ఎస్.ఆంజనేయులు (వినుకొండ) ః థాంక్యూ సర్. వినుకొండ దగ్గర మేళ్ల వాగులో దురదృష్టవశాత్తు ఇద్దరు హత్య కాబడ్డారు. పొలాల గట్ల దగ్గర రెండు కుటుంబాల మధ్య గొడవ వలన రెండు ప్రాణాలు బలైపోయాయి. చాలా బాధాకరం. దానిని కూడా

ఈరోజు అసెంబ్లీలో ప్రతిపక్షానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎం.ఎల్.ఏ.లు మాట్లాడుతూ దానిని కూడా రాజకీయ హత్యగా చిత్రీకరించడం చాలా దురదృష్టకరం, చాలా బాధాకరం. అన్ని పత్రికలూ వార్త రాశాయి. వాస్తవాలు రాశాయి. రెండు కుటుంబాల మధ్య పొలాల గట్ల దగ్గర జరిగినటువంటి గొడవలలో ఇద్దరు చనిపోవడం చాలా బాధాకరమని అన్ని పత్రికలూ రాశాయి. అన్ని టీవీలలో వచ్చింది. కానీ దురదృష్టం ఏంటి అంటే, సాక్షి ఛానల్‌లో, సాక్షి పత్రికలో మాత్రమే దానికి రాజకీయ రంగు పులిమి, వార్తలు ఎందుకు రాశారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఒక పత్రిక ఈ విధంగా వాస్తవాలను వక్రీకరించి రాయడం చాలా దురదృష్టకరం, బాధాకరం. ఈ విధంగా సాక్షి పత్రిక గాని, టీవీ చానల్ గాని వాస్తవాలను పక్కదారి పట్టించడం అనేది చాలా బాధాకరం. ఇప్పటికైనా సరే వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నాను. నేను ప్రతిపక్షనేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని కోరుతున్నాను. మీకు దమ్ముంటే రండి. వినికొండ వెళ్దాం. ఇన్సిడెంట్ జరిగిన ప్రాంతానికి వెళ్లి అడుగుదాం. వాస్తవంగా అది రాజకీయంగా జరిగిన తప్పైతే, నేను ఈ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) అయితే అది రాజకీయాలకు సంబంధం లేదు. పొలాల గట్ల దగ్గర జరిగిన దాన్ని... అవాస్తవాల్ని... రాజకీయ రంగు పులిమి..., కేవలం తెలుగుదేశం ప్రభుత్వం మీద బురద జల్లటానికి మీరు చేసిన ప్రయత్నం. మీ ప్రయత్నం తప్పు అని తెలుసుకుంటే, అసెంబ్లీలోనైనా క్షమాపణ చెప్పే హుందాతనం కనీసం మీకుందా అని అడుగుతున్నాను.

అలాగే ఈరోజు శవాల మీద రాజకీయాలు చేయడం చాలా దురదృష్టకరం. పొలాల దగ్గర గట్లమీద జరిగేవాటికి ఈవిధంగా రాజకీయ రంగు పులమటానికి, తెలుగుదేశం ప్రభుత్వం మీద బురద జల్లటానికి ప్రయత్నం చేయటం అనేది బాధాకరం. అలాగే గతంలో 180 మంది తెలుగుదేశం పార్టీనాయకులను హత్య చేయటం చాలా బాధాకరం. ఆనాడు పరిటాల రవిగారు ఒక మంచి ప్రజానాయకుడిగా, ప్రజల హృదయాల్లో మంచి పేరుతెచ్చుకున్న నాయకుడిని అడ్డు తొలగించుకోవటానికి, అలాగే ఓబుళాపురం గనుల్లో వాళ్లు చేసే కోట్ల రూపాయల అక్రమాలకు అడ్డు తగులుతారని, అడ్డుకట్ట వేస్తారన్న భయంతో, రాజకీయంగా ఎదుగుదలను ఓర్చుకోలేక, స్వార్థ రాజకీయాల ప్రయోజనాలకోసం ఆనాడు పరిటాల రవిని హత్య చేయటం, అందులో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి, మరికొంత మందికి సంబంధం ఉండటం చాలా బాధాకరం. వాళ్ల తెలివితేటలతో కోర్టులను మోసం చేయవచ్చు. కానీ రేపు దేవుని కోర్టులో మోసం చేయలేరు. అలానే ఆనాడు 120 మంది తెలుగుదేశం పార్టీ నాయకుల్ని హత్య చేస్తే, ఈ రోజు అసెంబ్లీలో ఉన్న ప్రతిపక్షనాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆరోజు ఏమీ మాట్లాడలేదు. దానిని ఎందుకు ఖండించలేదు? ఇలాంటి హత్యలు ఎందుకు ఆపలేదు? ఇది తప్పు అని, ఇలాంటి నేరాలూ-ఘోరాలూ చేయకూడదని ఒక్కరూ మాట్లాడకపోవటం చాలా బాధాకరం. ఆరోజు ఎందుకు మాట్లాడలేదని అడుగుతున్నాను. ఈరోజు ఉన్న 67 మంది శాసనసభ్యుల్లో

ఎక్కువమంది ఆరోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్నవాళ్లే లేదా కాంగ్రెస్‌లో నాయకులుగా చలామణి అయిన వాళ్లు, ఆరోజు వీళ్లు రాజకీయ హత్యలను ప్రోత్సహించారు. అదేవిధంగా కొంతమంది ప్రత్యక్షంగా, కొంతమంది పరోక్షంగా వీళ్లు భాగస్వామ్యం పంచుకున్నారు. ఇది చాలా బాధాకరం. ఆనాడు హత్యలను ప్రోత్సహించి, పరోక్షంగా, ప్రత్యక్షంగా ఇన్‌వాల్వ్ అయి, ఈరోజు తెలుగుదేశం పార్టీ మీద బురద జల్లటం అనేది చాలా బాధాకరం. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రౌడీయిజం మీద, గూండాయిజం మీద ఉక్కుపాదం పెట్టడం జరిగింది. రౌడీలు, గూండాలు జిల్లాలను వదిలిపెట్టి పారిపోయారు. నేను చాలా గర్వంగా చెబుతున్నాను. ఈరోజు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యునిగా నేను గర్వపడుతున్నాను. వినుకొండలో వాళ్లు చంపబడితే, 24 గంటల్లో వాళ్లని అరెస్ట్ చేసి ఇంటరాగేషన్ చేసి కోర్టు ముందు ఉంచారు. అనేకసార్లు కాంగ్రెస్‌ప్రభుత్వంలో జరిగినా కూడా సరైన చర్యలు వాళ్లు తీసుకోలేదు. అదేవిధంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మతకల్లోలాలు జరగకుండా కాపాడారు. అలాంటివాటి మీద కఠినంగా చర్యలు తీసుకోవడం జరిగిందని మేం గర్వంగా చెప్పుకొంటున్నాం. ఆనాడైనా, ఈనాడైనా తెలుగుదేశం ప్రభుత్వం మతసామరస్యాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నాం. అదేవిధంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో కూడా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటుందని తెలియజేస్తున్నాను. గతంలో శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎవరైనా మంత్రిమీద ఆరోపణలు వచ్చినా, వాళ్లమీద చర్యలు తీసుకోవడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం మంచి శాంతిభధ్రతలను కోరుకుంటుంది. 2029 కల్లా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని తెలుగుదేశం ప్రభుత్వం ముందుకెళ్తుంది.

ఒక దొంగ వెంట వెంటబడుతూ ఉంటే, ఆ ముందు పరిగెత్తే దొంగ కూడా దొంగని పట్టుకోండి అంటూ పరిగెత్తినట్టు ఉంది. వాళ్లే హత్యలు చేసి, నేరాలతో సంబంధం ఉన్నవాళ్లు. వాళ్ళు ఈరోజు అన్యాయంగా, అక్రమంగా తెలుగుదేశం పార్టీ మీద బురద జల్లటం చాలా బాధాకరం. గతంలో జరిగిన నేరాలను కూడా, అధికారాన్ని అడ్డం పెట్టుకుని, తప్పించుకున్నటువంటి విధానం, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేసులను పక్కదారి పట్టించిన సందర్భాలున్నాయి. అలాంటి కేసులన్నింటినీ పునఃపరిశీలించాలి. దానిమీద కమిటీ వేసి మొత్తం ఎంక్వైయిరీ చేసి, బాధ్యులైన వాళ్ళని, తప్పున్న వాళ్లని శిక్షించాలని ప్రభుత్వాన్ని మేం డిమాండ్ చేస్తున్నాం.

అలాగే పొలిటికల్ కరప్షన్. వేల కోట్ల రూపాయలను అవినీతి చేయలేదని గుండెల మీద చెయ్యేసుకొని శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిగారిని చెప్పమనండి. ఆ సొమ్ము ఎవరిది? పేద ప్రజలది. ప్రతీ రూపాయి పేదల అభివృద్ధికి, బిసీల, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు పెట్టవలసిన డబ్బులు. అటు గనులను లూటీ చేసి, మరోపక్క పేద ప్రజల సొమ్మును

దోచుకున్నారు. అలాగే జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చుకున్నారు. ఈవిధంగా రైతు కుటుంబాలకు ద్రోహం చేశారు. ప్రతీ రూపాయి పేద ప్రజల అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగించవలసిన డబ్బు. కాబట్టి ప్రభుత్వం దీనిమీద ఒక కమిటీ వేసి, పేదల సొమ్మును దోచుకున్న వేల కోట్ల రూపాయలను అది మళ్లీ పేద ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి చెందేవిధంగా, ఖర్చుపెట్టే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దయచేసి భవిష్యత్‌లో కూడా... పొలాల గట్ల దగ్గర అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలకు కూడా రాజకీయాలకు రంగుపులమడం చాలా దురదృష్టకరం. ఇలాంటి దానిమీద చర్చకు పిలిపించి, ఆ చర్చ శాంతిభద్రతల మీద చర్చ పెట్టమని చెప్పి, చర్చ జరుగుతున్నప్పుడు సభలో నుండి వాకౌట్ చేసి వెళ్లడం చాలా దురదృష్టకరం. వాస్తవాలను వినలేక ఈరోజు సభ నుంచి బయటికి వెళ్లారు. ఇది చాలా బాధాకరమని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వేణుగోపాలరెడ్డి గారూ.

శ్రీ ఎం. వేణుగోపాల రెడ్డి (గుంటూరు-వెస్ట్)ః అధ్యక్షా, ఈరోజున అసెంబ్లీలో మొట్టమొదటిగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. పార్లమెంట్ నుంచి అసెంబ్లీకి వచ్చిన తర్వాత, ఒక డిగ్నిటీ అనేది లేకుండా చేసినటువంటి ఘనతైనటువంటి పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది పూర్తిగా తెలిసింది. ఈరోజు గౌరవ మంత్రివర్యులు సమాధానం చెప్పడానికి ముందే, అది వినలేని స్థితిలో వాకౌట్ చేసి వెళ్లిపోతూ ఉంటే, ఈ ప్రతిపక్షం ఇలానే వాకౌట్ చేసుకుంటూ పోతే, ఫ్యూచర్‌లో డక్ అవుట్ అయ్యే పరిస్థితి ఉంటుందని హెచ్చరిస్తున్నాను. అయితే, శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారి మీద చార్జెస్, అలిగేషన్స్ ఉండటం వల్ల, అనేక కోర్టుల్లో డిపోజిషన్స్ ఉండటం వలన ఈరోజు మా సభ్యులంతా ఆయనమీద ఒక ఆరోపణలను నిరూపించుకోవలసిన అవసరం ఆయన భుజస్కందాలపై ఉందని గుర్తు చేస్తున్నాను.

మా అధినాయకుడు 9సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 10 సంవత్సరాల పాటు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు, ఇటువంటి నేరారోపణలు వచ్చినప్పుడు, అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గానీ చాలా హుందాగా ఉన్నారు. ఓడిపోయిన దగ్గర నుంచి కూడా శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి సీటు కావాలనే ఉద్దేశం శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిగారికి ఉంటేమాత్రం, ఖచ్చితంగా మంచి పరిణామం కాదు. ఈ 5 సంవత్సరాలపాటు, హుందాగా, మమ్మల్ని మేలుకొలిపే విధంగా ఉండాలని గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

ఎక్కడైనా, తల్లిదండ్రులను వారి కుమారుడు 'నేను ధర్మం నేర్చుకోవాలనుకుంటున్నాను' అని అడిగితే, వాళ్ళు 'మహాభారతం చదువురా' అని చెప్తారు. అదే ఒక నీతి గురించి నేర్చుకోవాలంటే, రామాయణం చదవమని చెప్తారు. మరి ఒక ****నేర్చుకోవాలి అనడిగితే, జగన్ చరిత్ర చదువు నాయనా అని చెప్పే పరిస్థితి. ఇటువంటి చరిత్ర కలిగిన వ్యక్తి మీద ఉన్న పుస్తకాలు రెండే రెండు. ఒకటి Raja of Corruption, రెండు Land Mafia / Mining Mafia. ఈ గ్రంధాలు చదువుతూ ఉంటే...ఒక ప్రతిపక్షనేత, ప్రతిపక్షనేత తండ్రి, ప్రతిపక్షనేత తాత మీద కూడా ఈరకంగా.... వంశపారంపర్యంగా ఒక క్రిమినల్ రికార్డు ఉన్న ప్రతిపక్షనేతను ఈ అసెంబ్లీలో చూడడం చాలా బాధగా ఉంది. అందుకని ముఖ్యంగా నేను కోరేదేమంటే, నువ్వు ఈరోజు నీ తాతను, తండ్రిని ఆదర్శంగా తీసుకోకుండా..., భావితరాలకు ఉపయోగపడిన అనేక మందిలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఒకరు. ఆయన పుట్టినటువంటి గడ్డ ఇది. కాబట్టి ఆయన వారసుడిలా ఉండాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు మాటలు అంటున్నారు. శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిగారు కూడా మాటలు అంటున్నారు. 22.07.2007వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, మా అధినాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి గురించి మాట్లాడుతూ, 'I shall wipe you out from this Assembly Floor and you shall live to regret, why have you come out from your Mother's womb?'... 'తల్లి కడుపులోంచి ఎందుకు బయటకు వచ్చానా' అని బాధపడేట్టుగా చేస్తానని అన్నారు. ఆయన (శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు) జన్మనే ప్రశ్నించావు. కానీ ఆ జన్మనుంచే నువ్వే (శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు) నిష్క్రమించావు. అధికారంలో ఉన్నప్పుడు, అధికారులను, సమాజాన్ని భయభ్రాంతులకు గురయ్యేటట్లు చేశావు. ఈరోజు సభ్యత లేకుండా మమ్మల్నందర్ని ఒక ఆవేశంలో **** సంబోధించావు.**** the word has been derived from the Italian word Buff-one. కానీ, ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మమ్మల్ని పూర్తిగా నమ్మి, నిన్ను (శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిగారు) **** చేశారన్న విషయం గుర్తుతెచ్చుకోవాలని నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, రాజకీయాల్లో.. ఆయన(శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిగారు) 2009లో ఎం.పి.గా ఎన్నికయ్యారు. నేనూ 2009లో ఎం.పి.గా ఎన్నికయ్యాను. ఆయన బెంగళూరులో నివాసముంటాడు. నేనూ బెంగళూరులో నివాసముంటాను. బెంగళూరులో ఆయన ఇంటికి రోజూ ఇరవైమంది పోలీసుల్ని కాపలా పెట్టేవారు. కానీ, నాకు పోలీసు సెక్యూరిటీ ఇవ్వమంటే, deny చేసినటువంటి వీళ్ళకు, శాంతి భద్రతల గురించి నోటీసు ఇచ్చేటువంటి హక్కు కూడా లేదని నేను మనవి చేస్తున్నాను. శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారిని నేను ప్రశ్నిస్తున్నాను, ఇంత

---

**** Expunged as ordered by the Chair

తెలివిగలవాడివి, ఇన్ని నేరాలు చేసినటువంటి వాడివి, ఇన్ని ఆలోచనలు గలవాడివి... మరి ఈ సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఎందుకు పిల్లిలాగున్నావని ప్రశ్నిస్తున్నాను. మేము పోరాడుతూ ఉంటే, ఎక్కడా కనబడేవాడు కాదు... జగన్ మోహన్ రెడ్డి గారు. ఈ రాష్ట్ర విభజన మనకు దుర్దినం అయితే, ఆయనకు సుదినం. కానీ, ఇక్కడ (తెలంగాణ) కూడా ఆయనను ప్రజలు ఓడించారు. ఒక ప్రతిపక్ష నేతగా కూడా ఆయన రాణించలేకపోతున్నారు. ఇది ఒక రకంగా బాధాకరం.

ఇక్కడొక విషయం అధ్యక్షా. ఒకతనికి శిక్ష వేసే ముందు, ఒక జైలర్ అతనిని ఎలక్ట్రిక్ ఛైర్‌లో కూర్చోబెట్టి, ఆ ఖైదీని నీ చివరి కోరికేంటని అడిగితే, ఆ ఖైదీ నువ్వు స్విచ్ వేసేముందు నా చెయ్యి పట్టుకో అని అడుగుతాడు. అంటే స్విచ్ వేస్తే జైలరు కూడా చనిపోతాడు, అందుకని ఆ జైలరు స్విచ్ వేయడు అన్న ఉద్దేశంతో అలా అడుగుతాడు. శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారితో ఉన్నటువంటి ఎం.ఎల్.ఏ.ల పరిస్థితి కూడా అలానే ఉంది. కాబట్టి, ఆ ప్రతిపక్ష నాయకుడిని కొమ్ముకాస్తున్న ఆ ప్రతిపక్ష సభ్యులారా, రాబోయే రోజుల్లో ఈ జాతికి సమాధానం చెప్పవలసిన బాధ్యత మీమీదుంటుంది. మీరు కూడా తప్పును తప్పు, ఒప్పును ఒప్పు అనకపోతే, మీరు రాజకీయ నిరుద్యోగులుగా మారే అవకాశం ఉన్నదని మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను. ఒక జాతిని అంతమొందిస్తే దానిని Genocide అంటారు. అదే ఒక వ్యక్తిని అంతమొందిస్తే, దానిని Homicide అంటారు. ఈరోజు అతను చేస్తున్నటువంటి పనివల్ల పూర్తిగా తెలుగుజాతి, ఆంధ్రులు కనమరుగయ్యేటువంటి ప్రమాదం ఉంది. కాబట్టి ఖచ్చితంగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ఉపేక్షించదు. మేము చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటాం. ఈరోజు వ్యవస్థ మా చేతుల్లో ఉంది కాబట్టి, మీరు మాకు సహకరించి, ఒక మంచి ప్రతిపక్ష నేతగా ఉండాలని కోరుకుంటూ, రాబోయే రోజుల్లో లా అండ్ ఆర్డర్ మీద గానీ, అభివృద్ధి మీద గానీ డిస్కస్ చేసే నైతిక విలువను మీరు కోల్పోకూడదని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రభాకర్ చౌదరి గారు.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్)ః అధ్యక్షా, రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చినటువంటి వ్యక్తిని నేను. అదేవిధంగా, ఫ్యాక్షన్ కుటుంబంలో పుట్టి, ఫ్యాక్షన్ వల్ల బాధలను అనుభవించినటువంటి వ్యక్తిగా.., ఒక శాసనసభ్యుడిగా ఈ శాసనసభలో నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొట్టమొదటిసారి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు గౌరవ సభాపతి గారికి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాయలసీమ ప్రాంతంలో, విద్యార్థి దశ నుండి, ఒక యువజన నాయకుడిగా ఉన్న రోజుల్లో నుంచి, ఆ ప్రాంతంలో పుట్టి పెరిగి...., ఆ భయానకమైనటువంటి ఆ జిల్లాల్లో.... 'బ్రతుకు జీవుడా అంటూ అనేక ప్రాంతాలకు వలసలు

పోయేటువంటి పరిస్థితులు ఎందుకు వచ్చాయి' అని 'అవేర్' అనే ఒక స్వచ్ఛంద సంస్థ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపూరు, అదేవిధంగా ఇతరత్రా ప్రాంతాల్లో కూడా. ఆ నేపథ్యంలో కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి, పాలేగాళ్ళ రాజ్యం నుంచి, పునికి పుచ్చుకున్నటువంటి ఈ ఫ్యాక్షన్ నేపథ్యం... పొలం గట్టు దగ్గరో, నీటి బొట్టు దగ్గరో లేదా పొలం కంచె దగ్గరో, ఇరుసు, కోడిపందాలో, ఎద్దుల పరుగులోనో లేదా ఇరుసుల విన్యాసాల్లోనో .... ప్రతిష్టకు పోయి, అక్కడ ఆధిపత్య పోరు ప్రారంభమై గ్రామాల్లో వర్గాలుగా ఏర్పడేటువంటి స్థితిని చూశాం.

రాజకీయ పార్టీలకు నాయకులు, అధినేతలు ఎవరైతే ఆ ప్రాంతాలలో ఉన్నారో.. ఆ శాసనసభ్యుల దగ్గరకు వెళ్ళి, అయ్యా, పోలీసులకు రికమెండ్ చేయండి అని చెప్పి, జైళ్ళలోంచి, కేసుల్లోనుంచి ఉపశమనం పొందడానికి ఈ ఫ్యాక్షన్ ముఠానేతలు వారిని ఉపయోగించుకునేటువంటి పరిస్థితులు ఆకాలంలో మేము చూశాం. కాలక్రమేణా ఈ ఫ్యాక్షన్ నేతలు ఆలోచించసాగారు. దశాబ్దాల క్రిందట, ఎవరో... సమాజానికి సేవ చేద్దామని ఎం.ఎల్.ఏ.లో, ఎం.పీ.లో అవుతుంటే, ఫ్యాక్షన్ నేతలుగా మేము కూడా ఎందుకు ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు కాకూడదు అనే అభిప్రాయంతో వాళ్ళు కూడా రాజకీయరంగ ప్రవేశం చేశారు. రాజకీయ రంగప్రవేశం చేసిన తరుణంలో, వాళ్ళకి అధికారం ఎప్పుడైతే వచ్చిందో, అప్పుడు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. అధికారం కాపాడుకోవడానికి అక్రమార్జన కావాలి. అక్రమార్జనతో రాజకీయం పొందాలి. ఈ రెండింటినీ ఆ ప్రాంతంలో యథేచ్ఛగా కొనసాగించాలనుకుంటే..., శాశ్వతంగా అధికారం–అక్రమార్జన ఉండాలి అనుకుంటే... ఆధిపత్యం కొనసాగించాలి. ఈ మూడూ ఒక చక్రంలా ఆ ప్రాంతంలో తిరిగాయి.

1978వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శ్రీ వై.ఎస్.రాజా రెడ్డి గారు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి తాత గారు అనంతపురం జిల్లాకు వచ్చేవారు. ఆనాడు విద్యార్థులుగా ఉన్న మేము వారిని, వారు చేస్తున్న కార్యక్రమాలను సూక్ష్మంగా పరిశీలించి గ్రహించే వాళ్లం. వారు ప్రైవేట్ అంగరక్షకుల్ని, తుపాకుల్ని వెంటబెట్టుకొని, అనంతపురం, బళ్లారిలలో గనుల కోసం, సారా వేలంపాటల్లో పాల్గొంటుంటే చూసే వాళ్లం. ఈ విధంగా అనేక ప్రాంతాలలో తిరుగుతూ, కొడుకు శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి శాసనసభ్యుడుగా ఉంటే, కొడుకు అధికారం ఒకవైపు, తన ఆధిపత్యం ఒకవైపు కొనసాగిస్తూ ఈ రాష్ట్రానికి ఏ విధంగానైనా ముఖ్యమంత్రి కావాలని, ఆ కుర్చీలో కూర్చోవాలన్న తపనతో, తాపత్రయంతో రాష్ట్రంలో అనేక హత్యలు, విధ్వంసాలు జరిగాయన్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శ్రీ రాజారెడ్డి గారు తన ప్రయివేటు సైన్యంతో ఆనాడు తనకు, ముఖ్యమంత్రికి వర్గపోరును, ఆధిపత్య పోరును ఆ ప్రాంతంలో జరిగిన ఆ నరమేధాన్ని చూస్తే చాలా బాధ వేస్తుంది.

ఫ్యాక్షన్ నేతలు, ఇరుపక్షాలు ****దాడులు చేసుకోమనండి మాకు అభ్యంతరం లేదు కాని ఇటువంటి దుశ్చర్యలు సమాజంపై ప్రభావం చూపుతాయి. ఇది సామాజిక విధ్వంసక చర్య. దీని వలన రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంది.

ఆనాడు అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఒకరోజు ఆదివారం క్రీడామైదానంలో పిల్లలు బంతి ఆట ఆడుకుంటున్నారు. ముళ్ళపొదల్లో బంతి పడితే, అక్కడకి పిల్లలు వెళ్లి బంతి అని తీసుకుంటే అవి బాంబులుగా పేలి, ఆ చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారు. వారి దుస్థితిని చూస్తే చాలా బాధ కలుగుతుంది. ఇది సమాజంపై ప్రభావం కాదా?

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో శాసనసభ సభ్యునిగా ఉన్న శ్రీ పరిటాల రవిని హత్య చేయాలని కారు బాంబు పేల్చగా, ఆ విస్ఫోటనంలో 26 మంది నేలకొరిగారు. ఇది స్పాన్సర్ మర్డర్ కాదు, అందులో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి వచ్చిన పాత్రికేయులు కూడా బలైపోతే, దీనికి బాధ్యులు ఎవరు?

శ్రీ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, శ్రీ రాజశేఖర్ రెడ్డి వివిధ హోదాల్లో ఉన్నప్పుడు వారి నేతృత్వంలో **** అరాచకశక్తులకు ప్రభుత్వపరంగా యథేచ్ఛగా తుపాకీ లైసెన్సులు ఇప్పించిన సంఘటనలున్నాయి. అటువంటి ప్రయివేటు గన్‌మెన్లను తీసుకొని ప్యాపిలికి సంబంధించిన ఒక కాంగ్రెస్ నాయకుడు గుత్తి శివారులో పెట్రోలు బంకులో వాహనానికి డీజిల్ పోయించుకొన్నప్పుడు డబ్బులు అడిగితే తుపాకులు చూపించిన సంస్కృతిని ప్రవేశపెట్టింది ఎవరో? ఇది నాకు తెలిసిన నగ్న సత్యం. దీనిపై ఒకసారి ఆలోచించాల్సిందిగా నేను ఈ సభ ద్వారా అభ్యర్థిస్తున్నాను. సారా వేలంపాటలు, ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రయివేటు వ్యక్తుల ఆస్తులను, ప్రభుత్వ భూములను కబ్జా చేయడం కోసం పలు రకాలుగా అంగరక్షకుల్ని, ప్రయివేటు సైన్యాన్ని చేరదీసి ఈ ఆరాచక శక్తుల ద్వారా ఆయా ప్రాంతాలలో బలవంతంగా ఆస్తుల్ని, నిధులను పొందే పరిస్థితులను కల్పించిన వారి నుంచి దూరంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అధికారమనేది శాశ్వతం కాదు. అధికారం ఉందని దాన్ని చేతబూని విధ్వంసక చర్యలకు పాల్పడితే ఎవరైనా, ఎప్పుడైనా ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సిందే. అధికారంలోనున్న వారు కూడా ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ నుంచి **** జరుగుతున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వపరంగా **** అంటే ఏమిటి? ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే స్థాయి వారు, పార్లమెంటు స్థాయి వ్యక్తులో కొన్ని మండలాలను శాసించే వ్యక్తులపై రాజకీయంగా మనుగడ సాగించడానికి వారిని భౌతికంగా దెబ్బతీయాలనే ఆలోచన ఉంటుంది. ఇటీవల జరిగిన 19 హత్యలలో ఆ నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులు ఎవరైనా ఉన్నారా?

---

**** Expunged as ordered by the Chair

ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు శాంతిభద్రతల కోసం ప్రత్యేక శ్రద్ధాశక్తులు కనబరుస్తున్నారు.1978వ సంవత్సరం శాసనసభ్యులుగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు అదే సంవత్సరం శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సెక్రటరియేట్‌కు వెళితే ఆ రోజు తుపాకీ కాల్పులు జరిగాయి. వారికి అప్పుడే ఫ్యాక్షన్ నేపథ్యం ఉందన్న విషయాన్ని గమనించాలి. ప్రతిపక్షనేతగా ఉన్న శ్రీ చంద్రబాబు నాయుడు యావజ్జీవ కారాగార శిక్ష అనుభవించే హంతకుల్ని పరామర్శించిన సంఘటన ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో జరిగిందా? అదే శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించే రీతిలో, జైలుకెళ్ళి పరామర్శిస్తే రాష్ట్ర ప్రజలకు ఇది ఏమని సంకేతం?

తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఎమ్మెల్యే శ్రీ మహాబళేశ్వర్ గుప్త, ఎమ్మెల్సీ శ్రీ ఉమా శంకర్ రెడ్డి పోయారు. దానిలో ఎవరి ప్రోద్బలం ఉందో తెలియాలి. తాడిపత్రిలో శ్రీ రాజారెడ్డి కుటుంబానికి అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ సూర్యప్రతాప్‌రెడ్డి అత్యంత ప్రీతిపాత్రుడు, శిష్యుడు. అతను తెలుగుదేశం పార్టీ సభ్యుడుగా ఉన్నప్పుడు కేవలం ఆధిపత్యపోరు కోసం శ్రీ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే హత్య జరిగింది. దానికి బాధ్యులెవరో ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. అపుడు ఆ విధంగా భయపెట్టి, భయానక పరిస్థితులను కల్పించి ఇపుడు ఈ రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు అశాంతి, అభద్రతలు కావాలే తప్ప శాంతిభద్రతలు కానేకాదు అధ్యక్షా.

'చీకటిని వెలుగని వ్యాఖ్యానించే చోట, జబ్బు ఆరోగ్యమని బాధపడే చోట, దుఃఖం ఆనందంగా చలామణి అయ్యే చోట, ఓ తెలివైన వాడా, ఆనందాన్ని, అనురాగాన్ని ఆశిస్తున్నావని' అన్నట్లుగా ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు చూస్తుంటే ఆ మహోన్నతమైన మాటలు గుర్తుకొస్తున్నాయి.

మన రాష్ట్రంలో ఎర్ర చందనం స్మగ్లర్ శ్రీ గంగిరెడ్డి, మోస్ట్ వాంటెడ్ కిల్లర్. ఆయన ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తూ ఉంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు శ్రీ గంగిరెడ్డికి ప్రాణ హాని ఉందని సిగ్గు విడిచి మీడియా ద్వారా తెలియజేశారంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, శ్రీ గంగిరెడ్డికి ఉన్న సంబంధానికి ఇదొక ప్రత్యక్ష సాక్ష్యం. దీనికి సంబంధించిన రికార్డులు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు మీడియా ముందు మాట్లాడిన ప్రసంగాన్ని కూడా ప్రభుత్వం ఒక ప్రత్యేక సాక్ష్యాధారంగా, ఫిర్యాదుగా తీసుకొని వారిపై చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గత 10 సంవత్సరాలుగా జరిగిన వ్యక్తుల అపహరణ, పబ్లిక్ ప్రదేశాలలో జరిగిన బాంబు పేలుళ్లు, విధ్వంసక చర్యలు, హత్యలు, ఎర్రచందనం చెట్ల

నరికివేతలపై ప్రభుత్వం ఒక విచారణ కమిటీని వేసి ధోషులు ఎవరైనా సరే శిక్షించాలని ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను. జైహింద్.

శ్రీమతి వి.అనిత (పాయకరావుపేట)ః అధ్యక్షా, అందరికీ నమస్కారం. ముఖ్యంగా ఈ రోజు ఒక మహిళా ఎమ్మెల్యేగా ఇటువంటి ప్రతిపక్ష నాయకులు ఉన్న శాసనసభలో కోట్ల మంది ప్రజలు చూస్తున్న ఈ సమావేశాలలో మహిళలు ఉన్నారని కూడా చూడడం లేదు. కనీసం మహిళలు ఉన్నారంటే అటు ఇటు చూసుకొని మాట్లాడుతారు. తన నోటికి వచ్చినట్లుగా ఇంచుమించు ఒక సైకోగా ప్రవర్తిస్తూ, ప్రతిపక్ష నాయకుడు చేసిన వ్యాఖ్యలకు మహిళా ఎమ్మెల్యేగా, మహిళల తరపున చాలా బాధపడుతున్నాను. మంచి విజన్ ఉన్న ముఖ్యమంత్రి దగ్గర పనిచేస్తున్నామని ఆనందించాలో, మహిళలపై ఏ మాత్రం గౌరవం లేని ప్రతిపక్ష నాయకుడు ఉన్న శాసనసభలో మేము కూర్చోవలసి వచ్చినందుకు బాధ పడాలో అర్థం కావడం లేదు. మహిళలకు గౌరవం లేదని సభాపతిగా మీరు ఒకసారి ఆలోచించాలి.

శాంతిభద్రతపై చర్చ జరగాలన్నది ప్రతిపక్షం వారే. తెలుగులో ఒక సామెత ఉంది. 'తీగ లాగితే డొంక కదిలింది' అన్నట్లుగా ఇంచుమించుగా వారు శాంతిభద్రతలు ప్రభుత్వానికి పట్టలేదని చూపించాలనుకున్నారో, అది వారి వైపు తిరిగేసరికి నిరాశ, నిస్పృహతో కోపంలో వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియని పరిస్థితిలో ఉన్నారు. పార్లమెంట్ సభ్యునిగా, అత్యున్నత సభలో సభ్యునిగా చేసిన తరువాత, ప్రతిపక్ష నాయకుడిగా అనుభవం ఉందో, లేదో, కావాలని చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. మహిళలపై, సభలో ప్రవర్తించే తీరు తెలియని ప్రతిపక్ష నాయకుడి దగ్గర ఉండడం కొంత అభ్యంతరకరంగా ఉంది అధ్యక్షా. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు ఒక మహిళ. శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి 16 నెలలు జైలులో ఉండిన తరువాత 'జగనన్న వదిలిన బాణం' అని మన ముందుకు వచ్చిన శ్రీమతి షర్మిల ఒక మహిళ. వారిద్దరికీ వారి పార్టీలోనే గౌరవం లేదు. గత 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో యాసిడ్ దాడులు, ప్రేమోన్మాద శక్తులు చెలరేగి ఆడపిల్లలు కాలేజ్‌కు వెళ్ళాలన్నా భయపడే పరిస్థితి ఏర్పడింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 2 నెలల కాలంలో అటువంటివి ఏమైనా జరిగాయా? అసలు శాంతిభద్రతలపై చర్చ ఎందుకు? మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రంజాన్ పండుగ, ఆగస్టు 15 వేడుకలు జరిగాయి. వాటిని ప్రశాంతంగా జరుపుకున్నాం. ఈ రెండు నెలల కాలంలో మతవైషమ్యాలు, మతతత్వాన్ని రెచ్చగొట్టే శక్తులు ఏమైనా పనిచేశాయా? ఇటువంటివి ముందుగా ఆలోచించుకొని శాంతిభద్రతలపై చర్చ పెట్టుకుంటే బాగుంటుంది.

వాళ్లు సభా మర్యాదలు ఎంతవరకు పాటిస్తున్నారో ఒకసారి ఆలోచించుకుంటే బాగుంటుంది. రేపు మీకు అవకాశమిస్తామని చెప్పినా కూడా వాళ్లు పదే పదే శాంతి భద్రతల అంశం పై చర్చకు పట్టుబట్టి సభను వాయిదా వేయించే పద్ధతిని కోట్ల మంది జనం

చూస్తున్నారు. ప్రజలు మనల్ని ఇక్కడికి పంపించింది వాళ్ల సమస్యల మీద మాట్లాడి వాళ్ల అభివృద్ధి కొరకు పనిచెయ్యాలన్న విషయం మరచిపోయి ఇట్లా ప్రవర్తించారు. వాళ్లు కేవలం ఒక్క శాంతిభద్రతల అంశంపై పట్టుపట్టడానికి నాకు అనిపించిన ఉద్దేశమేమంటే రాజశేఖర రెడ్డి గారు చనిపోయిన తరువాత నా నియోజకవర్గంలో కూడా ప్రతిపక్షనాయకుడు ఓదార్పు యాత్ర జరిపారు. ఆయన ఓదార్పు యాత్రకొచ్చినప్పుడు జరిగిందేమిటంటే అందులో ఒకరు పచ్చకామెర్లతో చనిపోయిన వ్యక్తి, ఇంకొకరు సూసైడ్ చేసుకున్న వ్యక్తి. మళ్లీ ఇటువంటి ఓదార్పు యాత్రలు బహుశా అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత చేపట్టాలన్న ఉద్దేశం ఆయనకు ఉంది కాబోలు. అందుకే ఇలా చేస్తున్నారని నాకు అనిపిస్తోంది. అందుకే పంతొమ్మిది, పదిహేను, పదకొండు అంటూ లెక్కలేకుండా ఆయనకు నోటికొచ్చినట్లల్లా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా ఒక మహిళా ఎమ్మెల్యేగా నేను ప్రధాన ప్రతిపక్ష మహిళా ఎమ్మెల్యేలకు చెప్పేదేమంటే మీకు అక్కడ రక్షణ ఉండదు. మహిళలకు ఒక రక్షణ కల్పించే నాయకుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఈ రోజు మహిళలు రోడ్ల మీద బహిరంగంగా, నిర్భయంగా తిరుగుతూ వాళ్ల పనులు వాళ్లు చేసుకుంటున్నారంటే, గత రెండున్నర నెలలుగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలపై ఎలాంటి అత్యాచార ఘటనలు కాని, అరాచకాలు, ఇతర సంఘటనలు కాని జరగలేదంటే దానికి కారణం మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారి పరిపాలన, విజన్, ప్రతిభ. మీ నాయకుని సంగతి మీరు ఆలోచించుకోవాలి. ముఖ్యంగా ఒక విషయమేమిటంటే ఇందాక అన్నగారు చెప్పారు. కొన్ని సినిమాల్లో కూడా చూపించారు. ఎన్ని రాజకీయ హత్యలు చేస్తేనో, ఫ్యాక్షనిజమ్ చేస్తేనో అంత గొప్పవారవుతారన్న విషయం వాళ్లకు బాగా తెలిసినట్లుంది. అందుకే అట్లా చేస్తున్నారు. నాకు తెలిసి రాజకీయ హత్యలు చేసి ఎదగడానికి ఇతరత్రా అరాచకాలు చేసి గొప్పవాళ్లు కావాలనుకునే పరిస్థితి వాళ్ల పార్టీలో తప్ప మా తెలుగుదేశం పార్టీలో లేదు. అలాంటి వాటికి అవకాశం కూడా లేదు. అటువంటివేవైనా చేస్తే మా పార్టీలో కనీసం గుమ్మం కూడా తొక్కే పరిస్థితి వుండదు. కాబట్టి మా ఎమ్మెల్యేలు అలాంటి ధైర్యం చేసే పరిస్థితి కూడా లేదు. పరిటాల రవి గారి హత్య కేసులో ప్రధాన నిందితుడు అన్నందుకే మీకు అంత కోపం వచ్చింది. మరి అందుకు మా మహిళా ఎమ్మెల్యే ప్రత్యక్ష సాక్షిగా వున్నారు. అలాంటి పరిస్థితుల్లో మీరు స్థాయి మరచి పరుషంగా మాట్లాడే మాటలు మాకు ఇబ్బందికరంగా అనిపిస్తున్నాయి.

శ్రీలక్ష్మి అనే ఐఏఎస్ ఆఫీసర్ వైజాగ్‌లో చేశారు. ఆవిడ ఈనాడు చాలా అనారోగ్యానికి గురయ్యారు. ఇంచుమించుగా ఆవిడ పనిచెయ్యలేని పరిస్థితుల్లో జైల్లో మగ్గిపోయే పరిస్థితిలో వుంది. అది ఎవరి కారణంగా జరిగిందో వాళ్లు ఒకసారి ఆలోచించుకోవాలి. అప్పటి ప్రభుత్వంలో మహిళా అధికారులు పనిచేయడానికి భయపడే పరిస్థితులుండేవి. కాని, ఈనాడు మా ప్రభుత్వంలో మహిళా అధికారులు పని చేయడానికి ముందుకొస్తున్నారు. ప్రతి విషయంలోనూ మహిళా సాధికారతను మా ప్రభుత్వం పాటిస్తుంది. అన్ని విషయాల్లోనూ మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు. మహిళలకు ఎక్కడైతే గౌరవం లభిస్తుందో అక్కడ దైవత్వం

వుంటుందని, దేవతలు విహరిస్తారని పెద్దలు చెబుతుంటారు. విషయంలో చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని మా ప్రభుత్వంను అందుకు ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చు.

అధ్యక్షా, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారి సమక్షంలో మీ ద్వారా ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఆయన 16నెలల కాలం జైలులో వున్నారు. ఎందువల్ల జైలులో వున్నారన్న విషయం ప్రతి ఒకరికీ తెలిసిందే. ఆ ఎంక్వయిరీని ఇంకా ఎంత తొందరగా ముందుకు తీసికెళితే ముందు ముందు అలాంటి ప్రతిపక్షనాయకుడి బాధ ఈ సభలో వుండదనిపిస్తుంది. ఈ దిశలో మన ముఖ్యమంత్రి గారు కూడా తగిన విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని నాకనిపిస్తున్నది. ఇక్కడ మనం చేసే చర్చలు, పనుల ద్వారా కోట్ల మంది ప్రజానీకానికి ఏవిధమైన మెసేజ్ వెళుతుందన్న విషయాలను అర్థం చేసుకొని మాట్లాడగలిగితే ప్రతిఒకరికీ మంచి జరుగుతుందని నా ఉద్దేశం. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు , ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అందరూ కూడా విజ్ఞతతో ఆలోచించి ప్రజా సమస్యల పరిష్కారానికి మీ వంతు సలహాలిస్తూ సభను ముందుకు నడిపించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, నిన్న ప్రతిపక్షనాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఈ శాసననసభలోని సభ్యులనుద్దేశించి చేసిన వ్యాఖలు, వాడిన పదజాలం ఏదైతే **** అనే పదం వాడారో ఆ పదం శాసనసభ్యులను, సభను కించపర్చేవిధంగా ఉంది. ఈ పరిణామం శాసనసభ చరిత్రలోనే ఒక మాయని మచ్చగా మిగిలిపోతుందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ శాసనసభ్యులనే గాకుండా, మనల్ని ఎన్నుకున్న కొన్ని కోట్ల మంది రాష్ట్ర ప్రజల యొక్క ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రతిపక్షనాయకుడు నిన్న సభలో వాడిన పదాలు ఉన్నాయని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు పద్నాల్గు శాసనసభ సమావేశాలు జరిగాయి. ఏ శాసనసభ సమావేశాల్లో ఏ ప్రతిపక్ష నాయకుడు కూడా ప్రస్తావించని విధంగా ప్రస్తుత ప్రతిపక్షనాయకుడు వ్యాఖ్యానించడం దురుదృష్టకరం. అంతేగాకుండా చాలా విచారకరం, చాలా బాధాకరమనే విషయాన్ని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను. జాగ్రత్తగా పరిశీలిస్తే మనకు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షనిజాన్ని పెంచి, పోషించి, పెద్దజేసి, నీరు పోసి, నారు పోసి ఒక మహా వటవృక్షంగా మార్చిన ఘనత వై.ఎస్. కుటుంబానికే దక్కుతుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఆ కుటుంబమంతా నేరపూరితమైన కుటుంబమనే విషయం అందరికి తెలిసిన విషయమే. గౌరవ ప్రతిపక్షనాయకుడైన జగన్మోహన్‌రెడ్డి గారి తాతగారైన స్వర్గీయ శ్రీ

---

**** Expunged as ordered by the Chair

వై.ఎస్.రాజారెడ్డి గారి మీద పదహారు కేసులు కోర్టుల్లో ఉన్నాయి. అలాగే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి మీద కూడా ఉన్నాయి. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మీద కూడా లేని విధంగా 21 కేసులు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న వారి కాలంలో నమోదైనాయి. అదే కోవలో ప్రస్తుత ప్రతిపక్షనాయకుడైన జగన్మోహన్ రెడ్డి గారి మీద కూడా ఇప్పటికే ఉన్న అవినీతి, అక్రమాల కేసులే గాకుండా ఎనిమిది క్రిమినల్ కేసులున్నాయి. అంటే వై.ఎస్. కుటుంబానికి నేరాలు చేయడమనేది ఒక పద్ధతి ప్రకారం జరుగుతూ ఉండేది. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరం మే మాసం నుంచి వారి హయాం ముగిసే వరకు కనీవినీ ఎరుగని రీతిలో ఈ రాష్ట్రంలో దాదాపు 189 హత్యలు జరగడమే గాకుండా రాక్షస పాలన కొనసాగింది. అరాచకాలతో, అక్రమాలతో, అన్యాయాలతో, దౌర్జన్యాలతో ఎక్కడ లేనంతగా రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా రాష్ట్రంలో వై.ఎస్. హయాంలో నేర పరిపాలన జరిగింది. ఆ కాలాన్ని ఒక రాక్షస పాలనగా మనం గుర్తించాల్సిన అవసరముంది. నాకు అప్పుడప్పుడు ఒక వింతగా అనిపిస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారు పదే పదే ప్రతి బహిరంగసభలో ఒక విషయం చెప్పే వారు. ఏమింటంటే, "వస్తుంది వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి రాజ్యం" అంటూ ప్రతి సందర్భంలో జగన్మోహన్ రెడ్డి గారు చెప్పేవారు. మళ్లీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పాలన ఎక్కడ వస్తుందోననే భయపడి ఆయనకు తగిన విధంగా గుణపాఠాన్ని కోట్లాది మంది ప్రజలు నిన్నటి ఎన్నికల్లో చెప్పడం జరిగింది. అంటే కోట్లాది మంది ప్రజలు భయపడ్డారు. ****మళ్లీ వస్తుందనే బాధతో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన రాష్ట్ర ప్రజలను వాస్తవంగా అభినందించాలి. జగన్మోహన్ రెడ్డి గారికి కూడా ఒక నేరపూరిత మనస్తత్వం, ఇగో, సమాజం మీద కసి, ద్వేషం పెంచుకున్నట్టుగా నాకు అనిపిస్తోంది. సాధారణంగా తల్లిదండ్రుల యొక్క ప్రవర్తన మీద, వారి పెంపకం మీద, వారి పోషణ మీదే పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. జగన్మోహన్‌రెడ్డి గారి పెంపకంలోనే లోపం ఉన్నట్టుగా నాకనిపిస్తోంది. చిన్న వయస్సులోనే అంటే 1994వ సంవత్సరంలోనే జగన్మోహన్ రెడ్డి గారు కడప జిల్లా సింహాద్రిపురంలోని పోలీస్ స్టేషన్ పైన దాడి చేశారు. మంగలి కృష్ణ అనే కాంగ్రెస్ కార్యకర్త తండ్రిని పోలీసులు అరెస్ట్ చేసిన సమయంలో జగన్మోహన్ రెడ్డి గారు అక్కడికి వెళ్లి పోలీస్ స్టేషన్‌పైన దాడి చేయడం, ఎస్సైని కొట్టడం కూడా జరిగింది. కాబట్టి చిన్నప్పటి నుంచి కూడా జగన్మోహన్ రెడ్డి గారు ఈ విధమైన నేరపూరితమైన వాతావరణంలో పెరిగినట్టుగా నాకనిపిస్తోంది. ప్రతిపక్షనాయకుడిగా జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పైన సభలో ఒక వ్యాఖ్య చేశారు. జరిగినవన్ని **** అనే వ్యాఖ్యలను జగన్మోహన్ రెడ్డి గారు సభలో చేయడం జరిగింది.

...

మన భారతదేశంలో రాజకీయాలలో మహాపురుషులు ఉన్నారు. అలాంటి వారిని ఆదర్శవంతంగా తీసుకోవాలి గానీ లేనిపోని ఆరోపణలు చేయడం ఊహించరాని బాధ. ప్రధాన

---

**** Expunged as ordered by the Chair

ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ ఇంత మంది ప్రజాప్రతినిధులను *** గా వర్ణించడమంటే అది వారి ఇగోగా భావించాలి. వారికి ఎటువంటి మనస్తత్వం ఉందో మనం ఆలోచించాలి. మనమందరం ఒక పద్ధతి ప్రకారం వెళ్లాలి. గత ప్రభుత్వంలో జరిగినంత అవినీతి ఈ భూలోకంలో ఎక్కడా జరగలేదు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైంది. రామబాణం కంటె, కృష్ణుని సుదర్శన చక్రం కంటే, ఈశ్వరుని పాశుపాతాస్త్రం కంటె అత్యంత శక్తివంతమైనది మంచి మాట, మంచి ఆలోచన, మంచి భావన. రాజకీయ నాయకుడు మాట్లాడే పద్ధతి, తీరు శత్రువులు కూడా మెచ్చుకోనేట్లుగా ప్లెజెంట్‌గా, పాజిటివ్‌గా ఉండాలి గానీ ప్రజలు ఇబ్బందిపడేటట్లుగా అవమానకరంగా మాట్లాడడం భరించరానిది, ఊహకు కూడా రానిది. (బెల్) ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఇలా అన్యాయంగా మాట్లాడినందుకు మేం ఖండిస్తున్నాం. ఎటువంటి పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రతినిధులుగా ఎన్నుకొని మనల్ని ఇక్కడికి పంపించారో మనం దానికి అనుగుణంగా మాట్లాడాలి. పద్ధతి ప్రకారం వ్యవహరించాలి, నీతి, నియామాలు, సభా సంప్రదాయాలు పాటించాలి. కానీ వారు సభా నియమాలు పాటించకపోవడం చాలా బాధాకరం. ఇప్పటికైనా వారు తప్పు తెలుసుకొని క్షమాణపలు చెబితే తప్ప ప్రజలు ఎవరూ ఒప్పుకోరు. కాబట్టి సమాజంలో వారికి తగిన గౌరవం లభించదని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం): అధ్యక్షా, రాష్ట్రంలో శాంతిభద్రతలు అనే అంశం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు శాసనసభాపతి గారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 2014 ఎన్నికల ఫలితాల అనంతరం పరిపాలన ప్రారంభమైన తర్వాత శాంతిభద్రతల అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఎలాంటి రాజీ లేకుండా నేరాలు చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేసే మంచి నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వచ్చారనే భావనతో, శాంతిభద్రతల పరిరక్షణ అంశంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదనే ఆలోచనలో రాష్ట్ర ప్రజలున్నారు. అదే సందర్భంలో ఈ రాష్ట్రంలో శాంతిని కోరుకునేవారందరూ ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటుంటే, ఈ రాష్ట్ర ప్రజానీకం ప్రశాంతంగా ఉండకూడదు, ఈ రాష్ట్రం అభివృ ద్ధి చెందకూడదు, ఎట్లాగైనా సరే ఈ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే కుట్రతో, కుతంత్రాలతో ఆలోచనలు చేసే కొంత మంది లేనిది ఉన్నట్లుగా చిత్రీకరించడానికి చేసే ప్రయత్నాలలో భాగంగా విలువైన శాసనసభా సమయాన్ని దుర్వినియోగం చేయడానికి, నిరుపయోగంగా మార్చడానికి, రాష్ట్రంలో శాంతిభద్రతలు సక్రమంగా లేవనే భ్రమ కలిగించే ప్రయత్నాలు, ఆ ప్రక్రియలో భాగంగానే ఈ చర్చకు వారందరూ ఉత్సాహం చూపించారనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

*** Expunged as ordered by the Chair

నేను అనంతపురం జిల్లా నుంచి సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. 2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఫలితాలు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు బాధ్యతలు స్వీకరించిన తరవాత అనంతపురం జిల్లా అగ్ని గుండంగా మారింది. ప్రతిపక్ష పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వమే తెలుగుదేశం పార్టీ నాయకులను అంతం చేయడానికి ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాలు చేసింది. ****అంటే ఎలా ఉంటాయో ఆనాటి పాలకులు చూపించారు. అప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అనంతపురం జిల్లాతోబాటు రాష్ట్రంలో అనేక మంది బి.సి.లను, మైనారిటీలను, హరిజన, గిరిజనులను తెలుగుదేశం పార్టీ జెండా మోయడమే నేరంగా భావించి ఆ రోజు అంత కిరాతకంగా హతమార్చారు. చాలా సంఘటనలు జరిగిన తర్వాత ఆ కుటుంబాలను పరామర్శించిన వారిలో నేను కూడా ఒకడిని. దాదాపు 40, 45 కుటుంబాలను ఆరోజు ఒక అనంతపురం జిల్లాలోనే పరామర్శించడంతోబాటు రాయలసీమ ఇతర జిల్లాల్లో కూడా హత్యలు జరగడం, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆస్తులను ధ్వంసం చేసినపుడు మా పార్టీ కమిటీల రూపంలో అక్కడికి వెళ్లి పరామర్శించినవారిలో నేను కూడా ఉన్నాను.

హత్య జరిగిన కుటుంబాలను చూస్తే తపాల వీరాస్వామి అనే వ్యక్తిని అనంతపురం జిల్లాలో చంపి అతని శవాన్ని పూడ్చి రెండు రోజులైనా శవం కనిపించక ఆ కుటుంబం పడిన బాధ నాకు తెలుసు. ఆయనకు అప్పుడు నలుగురు ఆడపిల్లలు చాలా చిన్నవయసువారు. వారిది చాలా నిరుపేద కుటుంబం. వెనుకబడిన వాల్మీకి కులానికి చెందిన కుటుంబం. అలాంటి కుటుంబ యజమాని చనిపోతే రెండు రోజులు గడిచినా కూడా ఆయన శవం ఎక్కడుందో కూడా ఆ కుటుంబానికి తెలియని పరిస్థితి ఉంది.

అట్లాగే తగరకుంట ప్రభాకర్ హత్య. పెద్దలు, సహచర శాసనసభ్యులు హనుమంతరాయ చౌదరి గారి జిల్లా పార్టీ అధ్యక్షునిగా, నేను పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఉన్నాను. తగరకుంట ప్రభాకర్‌ను చంపుతారని, వారికి ప్రాణభయం ఉందని, దయచేసి ఆయనకు రక్షణ కల్పించండని ఉదయం 9.30 గంటలకు డి.ఐ.జి. గారి దగ్గరకు వెళ్లి మొర పెట్టుకొన్న తరవాత తాడిపత్రిలో పార్టీ సమావేశముందని వెళ్లి సాయంత్రానికి అనంతపురం చేరేవరకు ఆయనను హత్య చేశారు. అనంతపురం పట్టణంలో కోర్టు రోడ్డు బాగా జనసమ్మర్థం ఉండే ప్రాంతం. ఆ ప్రాంతంలో ప్రభాకర్ తన నలుగురు పిల్లలతో బార్బర్ షాపుకు వెళ్లి పని ముగించుకొని తిరిగి వాహనంలో కూర్చోగానే ఆయన కొడుకులు, కూతుళ్లు చూస్తుండగానే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపారు. ఆయనను చంపినవారెవరో ఇంతవరకు తెలియదు.

---

**** Expunged as ordered by the Chair

అలాగే సలీం బాషా అనే మైనారిటీ నాయకుడు ధర్మవరంలో మాజీ కౌన్సిలర్. ఆయనను ధర్మవరం పట్టణంలో అతి కిరాతకంగా దాడి చేస్తే కొన ఊపిరితో ఉన్నప్పుడు విలేకరులు వచ్చి మిమ్మలి ఎవరు హత్య చేశారని అడిగారు కానీ, పోలీసులు మాత్రం ఆ సంఘటన జరిగిన ప్రాంతానికి చేరలేదు. అంటే ఆయనను చంపుతారని పోలీసులకు ముందే సమాచారం ఉంది. తెలిసినా కూడా ఆ ప్రాంతానికి వెళ్లే ధైర్యం, సాహసం పోలీసులు చేయలేదు.

అలాగే గుట్లూరు శ్రీనివాసులు మండల స్థాయిలో మా పార్టీ నాయకుడు. ఉదయం 5.00 గంటల సమయంలో పక్క గ్రామం నుంచి ఎనిమిది ట్రాక్టర్లలో ప్రత్యర్థులు ఆ గ్రామానికి వెళ్లి చుట్టుముట్టగా ఇంటి బయట ఉన్న శ్రీనివాసులు ఆ విషయం తెలుసుకుని ఇంటిలోపలికి వెళ్లి దాక్కున్నాడు. ఇంటిలో దాక్కున్న ఆయనను బయటికి రప్పించాలని పై నుంచి కిరోసిన్ పోసి నిప్పు అంటించి బయటికి రప్పించే ప్రయత్నం చేశారు. అయినా ఆయన బయటకు రాకపోతే మిరపకాయలు వేసి కాల్చడంతో ఆ ఘాటుకు తట్టుకోలేక బయటకు వచ్చి పారిపోతున్నప్పుడు ఆయనను వెంబడించి దాడి చేస్తుంటే ఆయన తల్లి, భార్య, చెల్లి ముగ్గురూ ప్రత్యర్థుల కాళ్లు పట్టుకొని ఆయనను చంపవద్దని, మాకు ఏకైక దిక్కు, మిమ్మల్ని ఏం చేశారని, ఊరు వదలి వెళ్లమంటే రేపే వెళ్లిపోతామని, ఊరిలోనే ఉండమని, దయచేసి మమ్మల్ని కనికరించండని, ఆయనను చంపవద్దని కాళ్లావేళ్లా పడితే అతి కిరాతకంగా హత్య చేశారు. ఆ హత్య సంఘటన రాష్ట్రమంతా సంచనలం సృష్టిస్తే ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలోని మా పార్టీ ముఖ్య నాయకులను ఆ గ్రామానికి పంపితే, మా పార్టీ బృందం ఆ గ్రామంలో ఉండగానే మాకు ఫోన్ ద్వారా సమాచారం అందింది.

అదేమంటే, పెనుగొండలో మరొక నాయకుడు కొత్తగట్టు నర్సింహులు అనే తెలుగుదేశం పార్టీకి చెందిన బుక్కపట్నానికి చెందిన నాయకుడైన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడిని హత్య చేశారని తెలిసింది. తనకు బుక్కపట్నంలో రక్షణ లేదని, తన సోదరి పెనుగొండలో ఉంటే, ఆమె దగ్గరకు తలదాచుకోవడానికి వెళ్లాడు. ఆయన అక్కడ ఉన్నారని తెలిసి ఆయనకు అక్కడ నుంచి ఎత్తుకెళ్లి ఊరికి నాలుగైదు కిలోమీటర్ల దూరానికి తీసుకెళ్లి తువ్వాలుతో చేతులు వెనక్కి కట్టి తల నరికి తలను మొండెం నుంచి వేరు చేసి అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ హత్యలన్నింటినీ ఎవరి ప్రోద్బలంతో చేశారో తెలుసు. అప్పటి పాలకుల అండతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ****గానీ ఎలా పేట్రేగిపోయారో అందరికీ తెలుసు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో, తరవాత శాసనసభలో ఆ తరవాత ఢిల్లీలో మేం మొక్కని అధికారి లేడు, మేం తొక్కని గడప లేదు.

...

**** Expunged as ordered by the Chair

ఇన్ని జరిగిన తరువాత కూడా స్వయంగా ఆనాడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు చాలాసార్లు చాలా సుదీర్ఘంగా పరిటాల రవీంద్ర గారికి ప్రాణహాని ఉందని ఆయనకు రక్షణ ఇవ్వమని చెబితే ఆరోజు అధికారంలో వున్న ప్రభుత్వం ఏమి చేసింది? అంటే ****ఎట్లా ఉంటాయో చెప్పడానికి నేను ఈ ఉదాహరణ చెబుతున్నాను. ఆయనకు రక్షణ కల్పించమని అంటే ఆయన ఇల్లు సోదా చేశారు. వెంకటాపురంలో ఉండే ఇంట్లో సోదా చేశారు. అనంతపురంలో వుండే ఇంట్లో సోదా చేశారు. ఏ ఒక్క కూరగాయ తరుక్కోవడానికి కత్తిముక్క కూడా లేకుండా చేశారు. జగన్మోహన్ రెడ్డి గారు ఆయన మీద పరువు నష్టం దావా వేస్తే పరిటాల రవీంద్ర గారు పులివెందుల కోర్టుకు వెళ్లే సమయంలో మూడు వాహనాల్లో వెళుతుంటే, మూడు వాహనాల్లో నువ్వు వెళ్లడానికి లేదని ఆయన చుట్టూ మనుషులు లేకుండా చేసి ఆయనను హత్య చేయడానికి రూపకల్పన చేస్తే ఆయన తప్పించుకుని అనంతపురం వచ్చారు. తరువాత జిల్లా పార్టీ ఆఫీసుకు కూతవేటు దూరంలో ఎస్పీ కార్యాలయం కూడా ఉంది. ఎదురుగా జిల్లా జడ్జి భవనం ఉంది. అత్యంత జన సమ్మర్థం కలిగిన ప్రాంతం. ఐదారు వందల మంది పార్టీ కార్యకర్తలు సమావేశానికి వచ్చారు. 25 మంది ముఖ్య నాయకులు అక్కడున్నారు. వాళ్లందరికీ సంబంధించి దాదాపు 30, 35మంది అంగరక్షకులున్నారు. అట్లాంటి వాతావరణంలో అతి కిరాతకంగా ఒక శాసన సభ్యుణ్ణి ప్రభుత్వం హత్య చేయించింది. పరిటాల రవీంద్ర గారిని హత్య చేశారంటే రాష్ట్రం అంతా, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వైపు చూసింది. ప్రభుత్వ చలవ లేనిది, ప్రభుత్వ హస్తం లేనిది, ప్రభుత్వంలో ఉండే పెద్దలు తలచుకోనిది ఈ హత్య జరగదని మేము కాదు, ఆరోజు ప్రజలు చెప్పారు. అంటే ప్రభుత్వమే ఐ.జి.స్థాయి అధికారులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను అతి కిరాతకంగా హతమార్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

ఆరోజే ఈ హత్యలన్నీ సర్కారే చేయిస్తున్నదని చెప్పాము. సాధారణంగా ఎవరైనా చిన్న దొంగతనం చేస్తే మేము చేయలేదని చెబుతారు. కానీ పరిటాల రవీంద్ర గారి హత్య విషయంలో నేను చేశాను, నేను చేశానని అందరూ టివిల్లో ఇంటర్వ్యూ ఇచ్చారు. అంటే వీళ్లందరికీ ప్రభుత్వంలో ఉన్న పెద్ద మనిషి మా బాగోగులను చూసుకుంటాడనే ఒక రక్షణ హంతకులకు ఉంది కాబట్టే యదేచ్ఛగా ఆరోజు టివిలకు ఇంటర్వ్యూలు ఇవ్వగలిగారు. ఇంత భయానకమైన వాతావరణంలో పరిపాలన చేసిన నాయకులు ఈరోజు శాంతి భద్రతల గురించి మాట్లాడుతున్నారు. కర్నూలు జిల్లాలో కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు, ఒక బిసి నాయకుడు సుదీర్ఘ కాలం పాటు తెలుగుదేశం పార్టీలో వున్న నాయకుణ్ణి బాంబులేసి, లారీలతో గుద్దించి, అతి కిరాతకంగా హత్య చేస్తే అడిగే నాథుడే లేడు. పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం

---

**** Expunged as ordered by the Chair

లేదు, దర్యాప్తు సాగడం లేదు, నిందితులుగా ఉన్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడం లేదు, 41 మంది తెలుగు దేశం పార్టీ నాయకులను అతి కిరాతకంగా ఈ రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలో అనంతపురం జిల్లాలో ఈ హత్యలు చేశారు. ఈ హత్యల మీద దర్యాప్తు చేయించండని 2007వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ నుంచి మేము హైకోర్టును ఆశ్రయిస్తే హైకోర్టు అనంతపురం జిల్లా జడ్జికి ఒక డైరెక్షన్ ఇచ్చింది. ఈ కేసుల వివరాలేమిటి, ఎవరు వీళ్లు – ఎందుకు చచ్చిపోతున్నారు, వీళ్లను చంపిందెవరు ఒక నివేదిక పంపించండని హైకోర్టు ఆదేశిస్తే జిల్లా జడ్జి గారు ఒక నివేదిక పంపించారు. 11 కేసుల్లో కనీసం ఛార్జిషీట్లు వేయడానికి కూడా పోలీసులు భయపడుతున్నారు. నిందితుల పేర్లు చేర్చడానికి, వాళ్ల పేర్లు చెప్పడానికి పోలీసు అధికారులు భయపడుతున్నారని ఆరోజున్న జిల్లా జడ్జి గారు హైకోర్టుకు చెప్పిన సందర్భాన్ని ఈ సందర్భంగా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంటే పరిస్థితులు ఎంత భయానకంగా ఉన్నాయో చంపిన వాళ్లెవరో చెప్పే ధైర్యం పోలీసులకు కూడా లేకుండా పోయిందంటే సర్కారు **** అంటే ఏవిధంగా ఉంటాయో కళ్లార చూసిన వ్యక్తులము మేము. ప్రతీ సంఘటన వెనుక, ప్రతీ హత్య వెనుక ఆరోజు పాలక పార్టీలో వున్న నాయకులు, స్వయంగా జగన్మోహన్ రెడ్డి గారు లేదా వారి తండ్రి రాజశేఖర్ రెడ్డి గారు ఫోన్లు చేసి "వీళ్లను అరెస్టు చేయవద్దు, వీళ్లు మా వాళ్లు, వీళ్లు మా పార్టీ వాళ్లు, వీళ్లకు ఏమీ జరుగకూడదు, వీళ్లు ఏమి చేసినా చెల్లుబాటవుతుంది" అని ఆ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు కాబట్టే తెలుగుదేశం పార్టీ నాయకులు అతి కిరాతకంగా హత్యలకు గురవుతున్నా అడిగే నాథుడు ఈ రాష్ట్రంలో లేకుండా పోయాడని ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సభలో చర్చ సందర్భంలో ఒక మాటన్నారు. రాయలసీమలో ఫ్యాక్షన్ అనేక తరాలుగా వుంది. అనేక దశాబ్దాలుగా వుంది. అనేక మంది హతమవుతున్నారు. ప్రతీ హత్యకు ఒక చారిత్రక కారణం వుంటుందని ముఖ్యమంత్రి హోదాలో వున్న రాజశేఖర్ రెడ్డి గారు స్వయంగా ఈ సభకు చెప్పిన సమాధానం. ఒక ముఖ్యమంత్రిగా నేను శాంతి భద్రతలను కాపాడతాను, శాంతి భద్రతల పరిరక్షణ మా ప్రభుత్వ కర్తవ్యమని చెప్పాల్సిన స్థానంలో వున్న వ్యక్తి, ఒక చారిత్రక నేపథ్యం వుంది, హత్యలు జరుగుతాయని చాలా సాదాసీదాగా చెప్పాడంటే ఎంత బాధ్యతారహితంగా సభలో సమాధానాలు చెప్పారో ఒక్కసారి చరిత్రను చూడమని ఈ సందర్భంగా నేను మీద్వారా ప్రతిపక్ష పార్టీ సభ్యులకు జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వాన్ని నమ్ముకున్న సభ్యులకు చెబుతున్నాను. వీళ్లను నమ్మి, వీళ్ల వంశాన్ని నమ్మి, వీళ్ల నాయకత్వాన్ని నమ్మి అనేక మంది జైళ్లకు వెళ్లారు. ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలే కాదు, వీళ్లను నమ్మి ఐఏఎస్ అధికారులు జైళ్లకు వెళ్లారు. అనేక మంది పారిశ్రామికవేత్తలు జైలుకు వెళ్లారు. ఈ విధంగా నమ్ముకున్న వాళ్లందర్నీ నట్టేట

**** Expunged as ordered by the Chair

ముంచుతూ వాళ్లను జైలుపాలు చేస్తూ నేర సామ్రాజ్యాన్ని మూడు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో విస్తరింప చేస్తూ అనేక నేరాలకు, ఘోరాలకు కారకులైన వ్యక్తులు పవిత్రమైన శాసన సభను ఈరోజు దుర్మార్గమైన ఆలోచనలను అమలు చేయడానికి వేదికగా మార్చుకునే ప్రయత్నం చేస్తే దానిని తెలుగుదేశం పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో సహించేది లేదని తెలియచేస్తున్నాను.

మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు గత 8 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఈ రాష్ట్రంలో శాంతి భద్రతల అంశంలో ఎక్కడా రాజీపడకుండా చర్యలు తీసుకున్నారు. చిన్న ఉదాహరణ చెబుతాను. కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలకు, కిరాతక హత్యలకు బలైన కుటుంబాల పిల్లలను పోషించే బాధ్యతను ఒక కుటుంబ పెద్దగా చంద్రబాబు నాయుడు గారు తీసుకుని ఎన్‌టిఆర్ మోడల్ స్కూలు పెట్టారు. ఆ మోడల్ స్కూలులో ఉన్న పిల్లలెవరంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల దుర్మార్గాలకు బలైన వాళ్లు. వాళ్ల చేతుల్లో బలైన కుటుంబాలకు సంబంధించిన పిల్లలు. ఒక రోజు ఆ స్కూలును చంద్రబాబు నాయుడు గారు సందర్శించినప్పుడు అక్కడున్న పిల్లలను నువ్వు పెద్దయ్యాక ఏమవుతావని అడిగితే చాలా మంది లాయర్ అని, ఇంజనీర్ అని, డాక్టర్ అని చెబితే ఒక పిల్లవాడు మాత్రం "మా నాన్నను మా కళ్లముందే చాలా కిరాతకంగా చంపారు ఖచ్చితంగా నేను వాళ్ల మీద పగ తీర్చుకుంటాను" అని చెప్పాడు. అప్పుడు ఆ అబ్బాయికి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు కౌన్సిలింగ్ చేస్తూ "ఈ స్కూలు పెట్టింది, పగలు ప్రతీకారాలు పెంచుకోవడానికి కాదు, ఇది మంచి సంప్రదాయం కాదు, నువ్వు పెద్దైన తరువాత మంచి ఉద్యోగమో, ఒక పరిశ్రమ పెట్టుకుని నీ కుటుంబాన్ని పోషించుకుని ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాల్సి వుంటుంది, నిన్ను నమ్ముకుని నీ కుటుంబం ఉంటుంది కాబట్టి పగలు, ప్రతీకారాల జోలి నువ్వు పోవద్దు, ఖచ్చితంగా ఒక మంచి వ్యక్తిగా, పౌరుడిగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలి" అని చెప్పిన నాయకుడు మా అధ్యక్షులు.

...

కాబట్టి ఈరోజు అట్లాంటి నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ రాష్ట్రంలో శాతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలిగినా ఈ ప్రభుత్వం క్షమించే ప్రసక్తే లేదు, రాజీపడే ప్రసక్తే లేదు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో హైదరాబాద్‌లో ఎన్ని ల్యాండ్ సెటిల్‌మెంట్లు జరిగాయి. నేను ఒక్కటి రెండు విషయాలనే మీ దృష్టికి తీసుకొస్తాను. హైదరాబాద్‌లో నీరజారావు అనే మహిళ భూమిని స్వయంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి ఆక్రమిస్తే ఆమె న్యాయ పోరాటం చేసి విజయం సాధించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అట్లాగే మస్తాన్‌రావు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన రాసిన సూసైడ్ నోట్‌లో ఏముందంటే, కొంత మంది నన్ను బెదిరిస్తున్నారు, ఈ విషయాన్ని మా ఎండీ గారికి నేను చెప్పలేకపోతున్నాను, నేను బ్రతకలేను, నాకు ప్రాణభయం ఉంది, కాబట్టి నా కుటుంబం ఏమైపోతుందోననే ఆవేదన ఉంది, జగన్మోహన్ రెడ్డి మనుషులము అని చెబుతున్న

వ్యక్తుల నుంచి నేను బెదిరింపులకు గురవుతున్నానని చాలా స్పష్టంగా సూసైడ్ నోట్‌లో చెప్పిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆ రోజు అధికారాన్ని అడ్డు పెట్టుకొని అక్రమంగా వేల కోట్లను ఆర్జించడమే కాకుండా బలహీనుల పట్ల, ఏమి చేయలేని నిస్సహ స్థితిలో ఉన్న అనేక మంది ఆస్తులను కబ్జా చేసిన పెద్ద మనుషులు ఈ రోజు వచ్చి శాంతి గురించి, భద్రత గురించి, మానవ హక్కుల గురించి, నైతిక విలువల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలను వల్లించినట్లు ఉంటుంది.

కాబట్టి ఈరోజున వాస్తవాలను వినే ఓపిక, ధైర్యం వాళ్లకు లేకుండాపోవడం వలన సభ నుండి పారిపోయారు. ఏమి చెబుతారో మా చరిత్ర, మేము చేసిన నేరాలు, ఘోరాలు మళ్లీ ప్రజానీకం వింటుంది చూస్తుంది, మళ్లా వాళ్లందరికీ మరోసారి గుర్తుకు వస్తాయి, ఉన్న మా పరువు ఉడిపోతుందనే భయంతో వినే ధైర్యం లేక ప్రతిపక్ష పార్టీ సభ్యులు సభ నుంచి పారిపోయిన సందర్భాన్ని మనం చూశాము. కాబట్టి మేము ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాము. ఆరోజు పాలకుల దుర్మార్గాలకు అనేక మంది అమాయకులు బలైపోయారు. ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ అనేక మందిని బలిపెట్టింది. ఈరోజు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, శాంతిభద్రతలను అదుపులోనికి తీసుకురావడానికి, ఎర్ర చందనం స్మగ్లర్లను అరికట్టడానికి, ప్రభుత్వ ఉద్యోగులను బలిపెట్టే పరిస్థితి వచ్చింది, ఈ పరిస్థితులను ఎవరు కల్పించారు? ఎవరు వీళ్ల వెనుక ఉన్నారు? ఎర్ర చందనం స్మగ్లర్లను జైళ్లకు వెళ్లి పరామర్శించింది ఎవరు? ఇవన్నీ రికార్డులు ఉన్నాయి. మరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎర్ర చందనం స్మగ్లర్ల దగ్గరకెళ్లి జైళ్లలో వారిని పరామర్శిస్తారు. ఇలాంటి అనేకమైన నేరాలకు ఘోరాలకు సంబంధం ఉన్న వాళ్లు శాంతి భద్రతల గురించి మాట్లాడాలి, ప్రభుత్వం మీద బురదజల్లి ఏదో పబ్బం గడుపుకోవాలని చూసి, అది సాధ్యం కాకపోవడంతో, అసలు విషయాలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో పారిపోయిన ప్రతిపక్షానికి మేము ఒక్కటే హెచ్చరిక చేస్తున్నాం. సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. మేము భయపడుతున్నాం అన్నారు. అవును.. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఈ రాష్ట్రంలో ఉన్న నేరస్తులు భయపడక తప్పదు. ఈ రాష్ట్రాన్ని విడిచిపెట్టి బయటకు వెళ్లక తప్పదు. ఎవరైనా, ఎర్ర చందనం స్మగ్లర్లైనా, హత్యా రాజకీయాలతో సంబంధం ఉన్న వాళ్లైనా, భూకబ్జాలు చేసే వాళ్లైనా, బలహీన వర్గాల మీద దాడులు చేసే వాళ్లైనా, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వాళ్లైనా, ఈ రాష్ట్రంలో అలాంటి వాళ్లకు తావులేదు, చోటు ఉండదు. ఖచ్చితంగా శాంతిభద్రతల విషయంలో ఈ ప్రభుత్వం పూర్తిగా ఉక్కుపాదంతో ఉంటుంది. నిందితులను కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. అదే సందర్భంలో మేము చేసే విజ్ఞప్తి ఏమంటే గడచిన 10 సంవత్సరాల కాలంలో అనేక మంది అమాయకులు బలైపోయారు. కేసుల దర్యాప్తు సక్రమంగా జరగలేదు. ఇప్పటికే తేలని కేసులు అనేకం ఉన్నాయి. కాబట్టి నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగడానికి ముద్దాయిలకు శిక్ష పడటానికి బాధితులకు న్యాయం

జరగడానికి, 10 సంవత్సరాల కాలంలో జరిగిన నేరాల మీద, హత్యల మీద, అనేక సంఘటనల మీద, నిష్పక్షపాతంగా దర్యాప్తును జరిపించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి.వెంకటేశ్ (రాజనగరం) ః అధ్యక్షా, ఎవరైతే ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు అనే అంశాన్ని చర్చకు తీసుకొచ్చారో, వాళ్లే ఈ సభలో ఈ అంశం మీద వాకవుట్ చేసి వెళ్లిపోయిన సందర్భంలో  మాట్లాడాల్సి రావడం చాలా బాధాకరం. ఎందుకంటే ఈ అంశాన్ని నిన్న మొదలుపెడుతూ రాజానగరం నియోజక వర్గంలో మా పార్టీకి చెందిన కార్యకర్తను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హత్య చేశారని పదే పదే వాళ్లు చెప్పడం జరిగింది. రాజానగరం నియోజక వర్గంలో ఆ పార్టీకి చెందిన ఎవ్వరినీ హత్య చేసిన దాఖలాలు లేవు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరుగుతున్న సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతున్నప్పుడు పోలీసు అధికారులు అక్కడికి విచ్చేసి రెండు వర్గాలను చెదరగొట్టిన సందర్భంలో, ఒక వ్యక్తి అక్కడ మరణించడం జరిగింది. దానిని చిలవలుపలువలు చేసి హత్య కేసులాగా చిత్రీకరించి పోస్టుమర్టానికి పంపించిన సందర్భంలో, పోస్టుమర్టంలో ఆ వ్యక్తి అధికంగా మద్యం సేవించడం వలన మరణించాడని నివేదికలో రావడం జరిగింది. అయినప్పటికీ, నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకుడు చెప్పినట్లు అతివిశ్వాసంతో రాబోయే ప్రభుత్వం మాదే దానికి మేము మంత్రులను కూడా నియమించుకున్నామని అత్యుత్సాహంతో పోలీసు అధికారులను బెదిరించనప్పటికీ, పోలీసు అధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపి, ఆ వ్యక్తి అతిగా మద్యం సేవించడం వలన మరణించాడని ఆ ఆరోపణలను రికార్డుల నుండి తొలగించి ఆ వ్యక్తి మరణాన్ని హత్య కాదని కేసు బుక్ చేయడం జరిగింది. ఆ విషయమే కాకుండా, చంద్రబాబు నాయుడు గారు అధికార పగ్గాలను చేపట్టిన తర్వాత, రాజానగరం నియోజకవర్గంలో హత్య జరిగింది, హత్య జరిగిందని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు. ఇవన్నీ రాజకీయ కోణంలోనే వాళ్లు ఈ అంశాలను సభలో లేవనెత్తుతున్నారనే విషయాన్ని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదైతే చంద్రబాబు నాయుడు గారు అద్భుతంగా పరిపాలనను సాగిస్తారో, ఆయన పరిపాలన మంచిగా ప్రజల మెప్పును పొందుతుందో, ఆయా అంశాలను ఈ సభలో లేవనెత్తి చంద్రబాబు నాయుడు గారి గొప్ప వల్ల కాదు పరిపాలన సాగింది మేము లేవనెత్తిన అంశాల వల్ల చంద్రబాబు నాయుడు గారు ఆ నిర్ణయాలను తీసుకున్నారని ప్రజల్లో ఒక భావనను కలిగించే విధంగా ఇటువంటి శాంతి భద్రతల విషయాన్ని చర్చకు తీసుకోవడం జరిగింది.

ఓడ మీద కాకి అనే ఒక సామెత ఉంది. ఒక పెద్ద ఓడ పది వేల టన్నులను ముందుకు తీసుకెళ్లుతున్నప్పుడు ఒక కాకి దాని మీద కూర్చొని అరవడం మొదలు పెట్టిందట, ఏంటమ్మా ఏమిటీ అరస్తున్నావేమిటి అంటే ఈ ఓడను నేనే నడుపుతున్నాను అన్నదట. ఆ రకంగా ఇటువంటి అంశాలను సభలోకి తీసుకొచ్చి ఈ రాష్ట్రంలో సక్రమైన పరిపాలనను అందించడానికి,

ఈ ప్రభుత్వానికి మార్గనిర్దేశం నా ప్రశ్నల ద్వారా చేస్తున్నాను, నా చర్చల ద్వారా చేస్తున్నాను, అనే భావనను కలిగించాలనే ఉద్దేశంతో ఇటువంటి అంశాలను తీసుకొచ్చారు. అయితే తీసుకొచ్చిన ఉద్దేశం ఎలా ఉన్నా వాళ్లు తీసిన గోతిలో వాళ్లే పడినట్లు జరిగింది. ఎందుకంటే వాళ్లు తీసుకొచ్చిన అంశం మంచిదైనప్పటికీ, వారికి ఏ విధంగానూ మాట్లాడటానికి అర్హతలేని సందర్భాన్ని సభలోకి తీసుకురావడం వలన, సభలోని సభ్యులందరూ ఈ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల్లో జరుగుతున్న సందర్భాలను లేవనెత్తిన నేపథ్యంలో వారు ఏ విధంగా ఈ సభలో ప్రవర్తించారో మనందరం చూశాము. నిన్నటి రోజునైతే సభ్యులను ఉద్దేశించి ****అన్నారు. సహజంగా **** అనే వారు సర్కస్‌లో ఉంటారు. సర్కస్‌లో మనుషులు ఉంటారు మృగాలు కూడా ఉంటాయి. మమ్మల్ని మనుషులు ఉండే **** పోల్చినప్పుడు, వారు ఏ కోవకు చెందుతారో ఆలోచించాలి. ఏ ఉద్దేశంతో ఆ విధంగా మాట్లాడారో వారినే ఆలోచించుకోమని కోరుతున్నాను. మేము **** కనిపించినా, **** కనిపించలేదు. కానీ **** ఎవరు ప్రవర్తిస్తున్నారు, **** ప్రవర్తించకుండా ఎవరు ఉండాలి అనే విషయాన్ని వారు గుర్తు పెట్టుకోవాల్సిందిగా ప్రతిపక్ష సభ్యులకు తెలియజేస్తున్నాను.

...

మేం **** కనిపించినా మేం **** మాత్రం కనిపించలేదు. కానీ మృగాలుగా ఎవరు ప్రవరిస్తున్నారు, **** పవర్తించకుండా ఎవరుండాలి అనే అంశాన్ని ప్రతిపక్షనాయకుడు ఒకసారి గుర్తుచేసుకోవాలనే విషయాన్ని వారికి తెలియజేస్తున్నాను. పదే పదే ప్రతిపక్షనాయకుడు ఒక మాటను ప్రస్తావిస్తున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీ లోపాయికారిగా మద్ధతిచ్చిందని ప్రతిపక్షనాయకుడు చెబుతున్నాడు. కానీ ఏనాడు కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీ ఏనాడు మద్ధతివ్వలేదు. కాంగ్రెస్ పార్టీ, కిరణ్ కుమార్ రెడ్డి గారు మరియు జగన్మోహన్ రెడ్డి గారు కలిసి పన్నిన కుట్రలో భాగస్వామ్యులం కాకూడదని, రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఓడించి తీరాలనే పట్టుదలతో వారు పన్నిన కుట్రలో మా పార్టీ పడకూడదనే ఒకే ఒక ఉద్దేశంతో ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానం సందర్భంగా మద్ధతివ్వలేదు. గౌరవ సభాపతి ఎన్నిక విషయంలో గానీ, గౌరవ భారత రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నిక సందర్భాల్లో గానీ ఆయా ప్రభుత్వాలకు మద్ధతిచ్చింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అనే సంగతిని ఒకసారి గుర్తించాలి. కాబట్టి తెలుగుదేశం పార్టీ ఒక నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తుంది. తెలుగుదేశం పార్టీ ఏదైన ఒక నిర్ణయం తీసుకుంటే, అది రాష్ట్ర ప్రజానీకానికి మేలు చేసేదిగానే ఉంటుంది.

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకుడు ఈరోజున శాంతి భద్రతల విషయాన్ని ప్రస్తావించేటప్పుడు "రాజానగరం" విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. రాజానగరంలో జరిగిన సంఘటన విషయంలో నేను పూర్తిగా దర్యాప్తు చేయించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా

---

**** Expunged as ordered by the Chair

నేను డాక్టర్ల నివేదికను కూడా తెప్పించగా అందులో తేలిందేమిటంటే, అతిగా మద్యం సేవించడం వల్ల వై.ఎస్.ఆర్.సి.పి.కి చెందిన కార్యకర్త మరణించినట్టుగా తేలింది. అది హత్యగా రుజువుకాకపోతే, ఆ దిశగా ఆరోపించిన నాయకులు, ఆరోపించిన గౌరవ సభ్యులు, ఆరోపించిన ప్రతిపక్షపార్టీకి నాయకత్వం వహిస్తున్న వ్యక్తులు ముక్కును నేలకు రాసుకుంటారా అని తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాను. ఈ విధమైన అసత్య ఆరోపణలతో తెలుగుదేశం పార్టీని ఇబ్బందులకు గురిచేసేట్టుగాను, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండేట్టుగా చేయాలనే సంకల్పంతో ప్రతిపక్షం ముందుకెళ్తోంది. చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాబోయే మంచి పరిపాలనను ముందుగానే ప్రతిపక్షం శాశించాలనే దురుద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలనకు శ్రీకారం చుడుతున్నట్టుగా అర్ధమవుతోంది. సభలో ఎవరైన సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు సంబంధించిన చర్చ సందర్భంగా ప్రతిపక్షం సభ నుంచి వాకౌట్ చేయకుండా ఉండే విధంగా దశ, దిశ నిర్దేశం చేయాలని మిమ్మల్ని నేను కోరుతున్నాను.

శాంతిభద్రతలకు సంబంధించిన అంశంపైన మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నా ప్రసంగాన్ని ముగిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈ రోజు శాంతి భద్రతలకు సంబంధించిన అంశంపైన చర్చ జరిగిన సందర్భంలో చాలా మంది గౌరవ సభ్యులు చాలా విషయాలను సభ ముందు చెప్పారు. అయితే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 76 రోజులు మాత్రమే అయింది. ఈరోజు 77వ రోజు. ఈరోజు ఏ ఉద్దేశంతో ప్రతిపక్షపార్టీ శాంతిభద్రతలకు సంబంధించిన అంశాన్ని సభ ముందకు చర్చ నిమిత్తం తెచ్చిందో నాకైతే అర్ధం కావడం లేదు. ప్రతిపక్షం సభకు ఇచ్చిన లెక్కలను చూస్తే, ఒకసారి పంతొమ్మిది మంది కార్యకర్తలనడం, ఆ సంఖ్యను పదమూడు మంది వారి పార్టీకి చెందిన కార్యకర్తలు దాడుల వల్ల మరణించారని చెప్పడం జరిగింది. ఆ పదమూడు మంది కూడా వారి దినపత్రికల్లో వ్రాసుకున్న లెక్కల ప్రకారం నేను ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించకముందే ఏడు సంఘటనలు జరిగాయి. సాధారణ ఎన్నికలకంటే ముందే ఒకటో, రెండో సంఘటనలు జరిగాయి. ఆ తరువాత ఆరు సంఘటనలు జరగ్గా అందులో కూడా ఐదు సహజ మరణాలున్నాయి. అదే విధంగా యాక్సిడెంట్ వల్ల చనిపోయిన సంఘటన కూడా ఒకటి ఉంది. అన్నింటిని తీసుకువచ్చి సభనే కాకుండా రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదారిపట్టించాలనే ప్రధానోద్దేశంతో ఈ కార్యక్రమానికి ప్రతిపక్షం శ్రీకారం చుట్టిందని నేను భావిస్తున్నాను. ఎటువంటి ఇబ్బందులకు, భయానికి గురిచేయాలని ఎవరు చూసినా ఎవరినీ ఉపేక్షించే సమస్యే లేదు. ఇప్పుడే బి.జె.పి.కి సంబంధించిన సభ్యులు, శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు సభలో ఒక మాట అన్నారు. కొంత మంది పనిగట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేద్దామని చూస్తున్నారనే విషయాన్ని వారు ప్రస్తావించారు. కానీ అది కూడ జరగదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా జరగనీయం. తప్పనిసరిగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ను

మెయింటేన్ చేసి తీరుతుంది మా ప్రభుత్వం. అందులో ఎవరూ సంకోచించాల్సిన అవసరం లేదని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో, నా జీవితంలో ఎప్పుడు కూడా నేను నేరాలను, వైలెన్స్‌ను, హింసను సహించను. నేను నా నియోజకవర్గప్రజలకు ఎప్పుడూ ఒక విషయం గురించి చెబుతుంటాను. ఏ నియోజకవర్గమైతే పోలీస్ స్టేషన్ లేకుండా, కోర్టు లేకుండా ఉంటుందో ఆ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతారని చెబుతూ ఉంటాను. నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ మరియు కోర్టు రెండు ఉంటే మాత్రం ప్రజలు పైకి ఎదగడం కష్టం. ఒకసారి ఎవరికైనా పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం, కోర్టుకు వెళ్లడమనేది అలవాటైపోతే వారికి శాంతి ఉండదు, అక్కడ అభివృద్ధి జరగకపోవడమే గాకుండా అనేక సమస్యలొస్తాయనేదే నా ప్రగాఢ విశ్వాసం. అందుకే ఎక్కడికక్కడ సమస్యలొస్తే రాజీ చేయడానికే ప్రయత్నం చేస్తాం. విద్వేషాలుండకూడదు, ఏ సమస్య అయినా ఎదురైతే ఎక్కడికక్కడ పరిష్కారం చేసుకోవాలని నేను ఎప్పుడూ ప్రజలకు చెబుతుంటాను.

అధ్యక్షా, నేను 1998వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించాను. అనేక సమస్యలు ఈ రాష్ట్రంలో ఉండేవి. అందులో భాగంగానే శాంతిభద్రతల సమస్య కూడా ఉండేది. ఒకవైపు కమ్యూనల్ వైలెన్స్ ఇంకోవైపు ఫ్యాక్షన్ వైలెన్స్ రెండు రాష్ట్రంలో ఉండేవి. అదే విధంగా రాష్ట్రంలో తీవ్రవాద సమస్య కూడా ఉండేది. రాష్ట్రంలోని కొన్ని అర్బన్ ప్రాంతాల్లో ***ఉండేవాళ్లు. నేను ఆరోజున పోలీస్ అధికారులకు ఒకే మాట చెప్పాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయింటేన్ జరగాలని నేను పోలీస్ అధికారులకు చెప్పడం జరిగింది. ఒకవేళ మా పార్టీ వాళ్లు తప్పు చేసినా ఎవరినీ ఉపేక్షించం. తప్పు చేసిన వాళ్లపైన చర్యతీసుకోమని చాలా స్పష్టంగా చెప్పి తొమ్మిది సంవత్సరాలో లా అండ్ ఆర్డర్‌ను ఆనాటి మా పార్టీ ప్రభుత్వం కంట్రోల్ చేయడం జరిగింది. అంతకు ముందు కూడా హైదరాబాద్ నగరంలో సంవత్సరంలో ఆరు నెలలు కర్ఫ్యూ ఉంటే స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత గానీ, ఆ తదుపరి నేను బాధ్యతలు చేపట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాద్‌లో కర్ఫ్యూలు లేకుండా చూడటమే గాకుండా మొత్తం కమ్యూనల్ వైలెన్స్‌ను పూర్తిగా అరికట్టిన ఘనత ఒక తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికే దక్కింది. ఆ విషయాన్ని నేను ధైర్యంగా చెప్పగల్గుతాను.

(సభలో అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

తీవ్రవాద సమస్యతో కూడా నేను ఆనాడు పోరాటం చేశాను. ఈనాడు ఫ్యాక్షన్ పాలిటిక్స్ రాష్ట్రంలో పెచ్చుగా పెరిగాయి. ఎందుకు ఫ్యాక్షన్ పాలిటిక్స్ రాష్ట్రంలో పెరుగుతోందని

*** Expunged as ordered by the Chair

నేను ఆలోచన చేశాను. చాలా గట్టిగా రూపుమాపేందుకు ప్రయత్నించాను. ఒకప్పుడు రాయలసీమ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల మధ్య వైషమ్యాలు రావడం, వాళ్లు కొట్టుకోవడం, అలాంటి సంస్కృతి ఉండే ప్రాంతంలో రాజకీయ రంగుపులిమారు. ఈరోజున నేను ఇప్పుడు ఎవరి గురించి కూడా మాట్లాడటం లేదు. నేను జనరల్ లా అండ్ ఆర్డర్ గురించే మాట్లాడుతున్నాను. రాజకీయ రంగుపులిమి తద్వారా అధికారం ఉపయోగించుకొని ఈ ఫ్యాక్షన్ సంస్కృతిని పెంచి పోషించారు. అయితే ఎక్కడైతే ఫ్యాక్షన్స్ ఉంటాయో అక్కడ అభివృద్ధి ఆగిపోతోంది. అక్కడ నాయకులు బాగుపడుతున్నారు గానీ ప్రజలు మాత్రం బాగుపడడం లేదు. నాయకులు మాత్రం బ్రహ్మాండంగా పైకి ఎదుగుతున్నారు. తద్వారా ప్రజలు పైకి వచ్చేపరిస్థితి లేకుండా పోయింది. నా నియోజకవర్గంలో గానీ, చిత్తూరు జిల్లాలో ఫ్యాక్షన్స్ పెట్టాలనే పెట్టనీయకుండా, హత్యలను ప్రోత్సహించకుండా, ప్రజా చైతన్యంతో ఆ హత్యలను ఎదుర్కొన్నాం తప్ప హత్యకు ప్రతి హత్య సమాధానం కాదనేదే నా ప్రగాఢ విశ్వాసం. ఆ విశ్వాసంతోనే చిత్తూరు జిల్లాలో మేం ఫ్యాక్షన్స్‌ను కంట్రోల్ చేయగల్గాం. అదే తరహాలో రాష్ట్రంలో కూడా ఫ్యాక్షన్స్‌ను కంట్రోల్ చేస్తాం. చాలా పట్టణాల్లో ***ఉండేవి. నేను ఒకే మాట చెప్పాను. ఈ రాష్ట్రంలో రౌడీలుండడానికి వీలు లేదు. ఎక్కడైనా రాష్ట్రంలో **** ఉంటే వాళ్లు రాష్ట్రాన్ని వదలిపెట్టి వెళ్లాలి తప్ప రాష్ట్రంలో ఉంటూ **** చేయడానికి వీలుకాదనే విషయంలో చాలా కఠినంగా నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ఆనాడు ముందుకుపోవడం జరిగింది. సమస్య ఉత్పన్నం కాదు. అయితే ఈరోజున సమస్య ఉత్పన్నమైంది. తొమ్మిది సంవత్సరాలు ఒక పద్ధతి ప్రకారం పాలనను కొనసాగించాం. మనం ఒక నాగరిక ప్రపంచంలో ఉన్నాం. మనం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగంలో ఉన్నాం. ఇలాంటప్పుడు అనాగరికంగా మనుషులను చంపడం చాలా బాధాకరం, చాలా నీచం కూడా. అయితే పన్నెండు సంవత్సరాల కాలంలో చాలా సంఘటనలు జరిగాయి. చాలా మంది సభ్యులు ఆ సంఘటన గురించి సభలో ప్రస్తావించారు. చాలా విషయాలను తెలియజేశారు. ఇంతకుముందే శ్రీ కాల్వ శ్రీనివాసులు గారు ఒక మాట చెప్పాడు. తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడిగా పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు హత్యకు గురైనప్పుడు ఒక కుటుంబంలోని వ్యక్తి చనిపోతే ఎలా బాధపడతామో ఆ విధంగా బాధపడ్డాం. సంఘటన జరిగినప్పుడు నేను ఒక అబ్జర్వర్‌ను ఇక్కడి నుంచి పంపేవాడిని. హత్యకు సంబంధించిన సమాచార సేకరణలో భాగంగా అబ్జర్వర్‌ను పంపి, అక్కడి పరిస్థితిని గమనించి హత్యకు గురైన కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని పంపించడం జరిగేది. ఒక సంఘటన జరిగిన నిమిత్తం అబ్జర్వర్‌ను పంపిన సమయంలో మరొక ప్రాంతంలో మరో హత్య జరిగేది. మళ్లీ అక్కడికి కూడా అబ్జర్వర్‌ను సంఘటన జరిగిన రెండో ప్రాంతానికి పంపి సమాచారాన్ని సేకరించే పరిస్థితి ఉండేది. తమరు కూడా వేర్వేరు సంఘటనలు జరిగిన కారణంగా జిల్లాలను సందర్శించడం జరిగింది.

*** Expunged as ordered by the Chair

ఆనాడు మా పార్టీ కార్యకర్తలు చాలా మంది కూడా హత్యకు గురైనారు. ఆనాడు శ్రీ నందమూరి తారకరామారావు మెమోరియల్ స్కూల్‌ను ఏర్పాటు చేసింది ఒకవైపు పేద పిల్లలను, అనాథ పిల్లలను చదివించాలనే ఉద్దేశంతో స్థాపించి మరో వైపు హత్యలు చేసినటువంటి వారి పిల్లలు అనాథలుగా మారారో వారు మళ్లీ వారి వారసత్వం వైపుకు, నేరప్రవృత్తి వైపుకు పోకూడదనే ఉద్దేశంతో ఆ పిల్లలను కాపాడి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలనే ఉద్దేశంతో ఎన్.టి.ఆర్. మెమోరియల్ స్కూల్‌ను ప్రారంభించడం జరిగింది. స్కూల్‌ను సందర్శించినప్పుడు నేను విద్యార్థులతో ముచ్చటించేవాడిని. ఒక సందర్భంలో ఒక విద్యార్థి చెప్పిన మాటలు విని నేనే షాక్‌కు గురైనాను. నేను స్కూల్‌కు వెళ్లి చదువుకునే పిల్లలతో ఎప్పుడు మాట్లాడినా "నీవు చదివి పెద్దవాడివైతే ఏమవుతావు" అని అడిగేవాడిని. బాగా చదువుకోమని హితబోధ చేసేవాడిని. పిల్లలతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతుండేవాడిని. ఒక సందర్భంలో నేను ఒక పిల్లవాడిని పిలిచి "నీది ఏ ఊరు, నీ తండ్రి పేరేమి, నీవు చదువుకుని పైకి వస్తే ఏం చేస్తావు?" అని అడిగాను. అప్పుడు ఆ పిల్లవాడు ఎంత పౌరుషంగా సమాధానం చెప్పాడంటే "నేను పెద్దైన తరువాత నా తండ్రిని చంపిన అతన్ని ****తరువాత ఏ పనైనా చేస్తాను" అని చెప్పాడు. అప్పుడు నీ ఉద్దేశం తప్పు, కరెక్టు కాదు, నేను నిన్ను చదివించేది నీ తండ్రిని **** వాడిపైన పగ తీర్చుకోవడానికి కాదు, ఈరోజున నీవు చేయాల్సింది ఒకటే జీవితంలో పైకి రావాలి, అందుకే నిన్ను చదివిస్తున్నాను. సంఘటనలన్నీ మరచిపొమ్మని ఆ విద్యార్థికి హిత బోధ చేసి ముందుకు వెళ్లడం జరిగింది. జీవితంలో మార్పు తేవాలనే ఉద్దేశమే తప్ప, కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశం నాకు ఎప్పుడూ ఉండదు. కక్ష తీర్చుకోవడం సమాధానం కాదు. పది సంవత్సరాల కాలంలో చాలా సంఘటనలు జరిగాయి. నిన్నే నేను శాంత భద్రతల అంశంపైన వైట్ పేపర్‌ను రిలీజ్ చేశాను. రాష్ట్రంలో పొలిటికల్ మర్డర్స్ జరిగాయి. వైట్ కార్డ్స్ క్రైమ్స్ విపరీతంగా జరిగాయి. అదే విధంగా మనీల్యాండరింగ్, మనీ సర్క్యులేషన్ విపరీతంగా జరిగింది. చాలా మంది చాలా కంపెనీలను పెట్టి అనేక అక్రమాలకు పాల్పడి సామాన్య ప్రజలను మోసం చేసిన సంఘటనలు వెలుగుచూసినాయి. బాధితులు నా వద్దకు వచ్చి వారి బాధలను చెప్పుకున్నారు. మోసపూరితమైన కంపెనీలను ఏర్పాటు చేసి అధిక వడ్డీల పేరుతో, ప్లాట్ ఇస్తాం, ఇంటి స్థలం ఇస్తామని చెబుతూ ప్రజలను ఆకర్షించి తరువాత వారిని మోసం చేసిన పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. అదే విధంగా విపరీతంగా నేరాలు పెరిగినాయి.

...

ఈ రాష్ట్రంలో రాజకీయ హత్యలు జరిగాయి. వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. మనీ లాండరింగ్, మనీ సర్క్యులేషన్, చాలా మంది చాలా కంపెనీలు పెట్టినట్లు చెబుతూ నాదగ్గరకు వచ్చారు. ఏదో ఒక రూ.10,000 చెల్లిస్తే ప్లాటు ఇస్తామనీ, ప్లాటు తోపాటు పదివేలకు వడ్డీ ఇస్తాం అంటు ఫ్రాడ్ అలర్ట్ కంపెనీలు వచ్చి వారిష్టానుసారంగా చేసే పరిస్థితి వచ్చిచేరింది. అనేకానేక

---

**** Expunged as ordered by the Chair

నేరాలు పెరిగాయి. రాష్ట్రంలో ఈ రోజు అనేక ఇబ్బందులున్నాయి. రాష్ట్రంలో దేశంలో అనేక విదాలుగా అవినీతి ఉంది. పరిపాలన లేకుండా పోవడం, ఇష్టాను సారంగా చేయడం జరిగిపోయింది. మన రాష్ట్రానికి వస్తే ఇష్టాను సారంగా విభజన చేయడం వల్ల ఇబ్బందులు వచ్చాయి. విభజన వల్ల వచ్చిన నష్టాలుపై నేను 7 వైట్ పేపర్స్ రిలీజ్ చేశాను. మన రాష్ట్రానికి వారసత్వంగా మరికొన్ని సమస్యలు వచ్చాయి. ఈ సమస్యలలో ఉదాహరణగా కొన్ని సమస్యలు చూస్తే రెడ్ శాండిల్ ఉడ్ ఉంది. శేషాచలం అడవులు, వెంకటేశ్వర స్వామి కొండల ప్రాంతాలో ఎర్రచందనం ఉంది.

ఎర్రచందనానికి డిమాండ్ ఉంది. ఎర్రచందనం దొంగతనానికి ఒక మాఫియా తయారు అయింది. ఎర్రచందనం స్మగ్లర్ వీరప్పన్ చనిపోయినప్పటికీ అటువంటి వారిని తీసుకొచ్చి ఎర్రసందనం స్మగ్లింగ్ చేసే పరిస్థితి కల్పించారు. ఇందుకోసం ఒక కారిడార్‌ను ఏర్పాటు చేసే పరిస్థితి తీసుకొచ్చారు. అందుకు వ్యతిరేకంగా ఎన్నోసార్లు పోరాడాను. ఎన్నోసార్లు చెప్పాం. ఇటీవల నేను ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే మా అధికార్లను ఎర్రచందనం గురించి అడిగాను. ఎందుకు మీరు ఎర్రచందనం స్మగ్లర్స్‌ను అరికట్టలేకపోతున్నారని గట్టిగా వారిని అడిగితే ఎంతో బలమైన స్మగ్లర్స్ తయారైన వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఎర్రచందనం స్మగ్లర్స్ ఏరివేతకు రైడ్స్ చేస్తుంటే ప్రతిగా స్మగ్లర్స్ ఎదురు దాడులు చేస్తున్నారు. ఆ దాడుల్లో 10మంది స్మగ్లర్స్ చనిపోయారు. అంటే ఎంత బలమైన మఠా ఉందో మనం ఒకసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపైన లెగసీగా వచ్చే పరిస్థితి వచ్చింది.

ఎక్కడ చూసినా ఇసుక మాఫియాలు తయారయ్యారు. రెవెన్యూ డిపార్టుమెంట్ వారు మేము ఈ మాఫీయాతో యాగలేకపోతున్నాం అని అంటున్నారు. ఇసుక మాఫియాను నియంత్రించేందుకు ఒక పాలసీని తయారు చేయమని కోరారు. లేకపోతే మమ్మల్ని చంపేసే పరిస్థితి వస్తుంది అని కూడా అన్నారు. ఈ రోజు ఇసుక మొత్తం డ్వాక్రా సంఘాలకు ఇచ్చి, ఒక స్పష్టమైన వైఖరి తీసుకు వచ్చాం. మొన్ననే కర్నూలులో అక్రమ ఇసుక లారీని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిని తొక్కించే పరిస్థితికి వచ్చిందని వారు తెలిపారు. ఆ ప్రయత్నంలో యాక్సిడెంట్ జరిగి 4–5మంది చనిపోయే పరిస్థితి వచ్చింది.

బాధిత కుటుంబాలు అడిగితే ఒక్కొక్కరికి రూ.2.00లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇసుక విషయంలో ఇలా వ్యవహరించారు అంటే ఎంతటి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. మరోపక్క భూ మాఫియా, ఇప్పడే సభ్యులు చెప్పారు భూ మాఫియాతో విపరీతంగా డబ్బులు సంపాదించారు. అవి మామూలు డబ్బులు కావు. ఎక్కడికక్కడ ఈ భూమి మాది అని బోర్డులు పెట్టడం, ప్రైవేట్ సెటిల్‌మెంట్స్ చేయడం వంటివి చేసే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగానే ఎస్ఇజడ్స్. కూడా ఉన్నాయి. వాటన్నింటిపై ఏవిధంగా చర్యలు తీసుకోనాలో ఆ విధంగా చర్యలు

తీసుకుంటాం. మైనింగ్ మాఫియా, సులభంగా డబ్బులు దండుకోవడం వంటి పరిస్థితికి వచ్చారు. ఏం చేయాలనో అర్థం కాని పరిస్థితి వచ్చింది.

నేను ప్రతిపక్ష నాయకునిగా మైనింగ్ మాఫియా పై ఒక మీటింగ్ పెట్టి అన్నీ రాజకీయ పార్టీలతో చర్చిస్తుంటే, ఆ మైనింగ్ మాఫియా హైదరాబాద్‌లో ప్రెస్ కాన్ఫిరెన్స్ పెట్టి తెలుగు దేశం పార్టీని నామ రూపాలు లేకుండా చేస్తాం అని అంటే ప్రజాస్వామ్యం ఎక్కడకు పోతుందో అర్థం కాని పరిస్థితి.

అటువంటి త్రెట్స్ కూడా తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంది. అదే కాకుండా మద్యం కూడా. మనం ఎక్కడకు పోతున్నామో అర్థం కాని పరిస్థితి. ఎప్పుడన్నా ఎన్నికల్లో ఎవరన్నా తెచ్చుకుంటే తప్పు, అది కూడా చేయకూడదు. ఎవరన్నా తెచ్చుకోవాలంటే దగ్గరలో ఉన్న మద్యం షాపులో తెస్తారు. అలా కాకుండా ముందు నుండే తయారై సెకండ్స్ మద్యాన్ని తీసుకొచ్చి ఎక్కడకక్కడ నిల్వలు చేస్తున్నారు. ఆఖరుకు ఆ మద్యం వెలికి తీయాలంటే ప్రొక్లెయిన్ సహాయంతో వెలికి తీయాల్సి వస్తోంది. అటువంటి పరిస్థితికి వచ్చారు. ఇలాంటి తప్పుడు విధానాలతో ఇష్ట ప్రకారం చేస్తున్నారు. ఇంకోప్రక్క కాంట్రాక్ట్స్ కూడా ఈ విధంగా భయంకర పరిస్థితి తీసుకువచ్చారు. ఇలాంటి లెగసిలో ఈ నాడు ప్రభుత్వం ఏర్పడి ఈ నాటికి 70రోజులు అయింది. నేను ఒకే మాట చెప్పాను.

లా అండ్ ఆర్డర్ మెయింటెనెన్స్ చెయాలి అని చెప్పాను. ఎందుకంటున్నానంటే పెట్టుబడులు రావాలన్నా, ప్రజలు ఆనందంగా ఉండాలన్నా లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌కు రావాల్సిందే. ప్రతి ఒక్కరూ ఒక్కటే కోరుకుంటారు. అది మాకు భద్రత కావాలని. మా ఆస్తుల్ని ఎవరు కాపాడుతారో అని కోరుకుంటారు. మా పిల్లల భద్రత కావాలని కోరుకుంటారు.

నాకిప్పటికీ గుర్తుంది. నేను పాదయాత్రలో అనకాపల్లి పట్టణంలో నడుస్తుంటే, ఆ సమయంలో నాకోసం వేచి ఉన్న ఒక ఆడబిడ్డ నన్ను ఒకే మాట అడిగింది. ఢిల్లోలో ఇటీవల ఒక సంఘటన జరిగింది, **** పేట్రేగి పోతున్నారు. మేము మా ఇంటి ముందు కూడా నేను మామూలుగా తిరిగే పరిస్థితి లేదు.

మేము కొంగు కప్పుకొని మొఖం ఎవర్కి చూపించకుండా తిరగాల్సిన పరిస్థితి వచ్చిందంటే ఇలాంటి ***చేస్తారో తెలియని పరిస్థితి ఉందంటే నాకు చాలా బాధ కలిగింది. నేను ఆరోజే అనుకున్నాను, అవసరమైతే ప్రత్యేక మైన చట్టాలు తీసుకొద్దామని ఆరోజే అనుకున్నాను. ఇన్ఫర్మేషన్ టెక్నాలజిని ఉపయోగించుకొని ఈ రాష్ట్రంలో నేరగాళ్లు లేకుండా చేసే బాధ్యత నేరాల్ని

*** Expunged as ordered by the Chair

పూర్తిగా అరికట్టే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. అందులో సందేహం లేదు. ఆ సమస్య ఉత్పన్నం కాదు. నేను అందర్నీ కోరుకునేది ఒకటే, నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

నా జీవితంలో నామీద కేసులు లేవు, నేను ఏనాడూ కోర్టుకు వెళ్లిన దాఖలాలు లేవు. నాపై తప్పుడు కేసులు నమోదు చేసినా కూడా నామీద ఆకేసుల్ని ఎవరూ నిలపలేకపోయారు. నా నియోజక వర్గంలో కానీ మా గ్రామం లో కానీ ఎక్కడా ఇటువంటివి లేవు. మా ఎంఎల్ఏలకు కూడా చెప్పాను.

ఎవరూ కూడా నేరాలకు పాల్పడం కానీ, ఫ్యాక్షన్స్‌కు పాల్పడడం కానీ హత్యా రాజకీయాలు పాల్పడడం కాని కరెక్ట్ కాదు, ఇలాంటివి చెయ్యవద్దని కూడా చెప్పాను. నాకు తెలిసినంత వరకు అటువంటి వారు ఎక్కడా లేరు. అదే సందర్భంలో కొన్ని జిల్లాల్లో వారసత్వంగా వచ్చాయో దాన్ని సమర్థ వంతంగా ఎదుర్కోవల్సిన అవసరం ఉంది. మన కొత్త రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ఒక్కొక్క సారి చిన్న అపవాదు పడినా భరించలేని పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో ఉంది.ఆ పరిస్థితిని చూస్తే నాకు చాల ఆనందం కలుగుతోంది. ఈ రోజు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా , గుంటూరు ఇటువంటి జిల్లాలు నేరాలంటేనే భయపడే పరిస్థితి.

గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో నేరాలు కొంతవరకు తగ్గాయి. మిగిలిన ప్రాంతాల్లో కరెంట్ దొంగతనం చేశారన్న అపవాదు పడినా భరించలేని వారు అక్కడున్నారు. ఆ విషయం మనం గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేసేదేమంటే తెలుగు దేశం పార్టీ మొదటినుంచి ఒక సిద్దాంత పరంగా వస్తునానం. పార్టీ పరంగా మీరు ఆలోచిస్తే ఎన్‌టి.రామారావు గారు చాలా స్పష్టంగా ప్రజాస్వామ్యమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి దానికి అనుగుణంగానే నేను చాలా సార్లు మాట్లాడాను. పేదరికాన్ని నిర్మూలించి ఆర్థిక అసమాతల్ని తగ్గించి ఆరోగ్యకరమైన, ఆనంద దయకమైన స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మాణమే తెలుగుదేశం పార్టి లక్ష్యమని నేను ఇటీవల కూడా చెప్పాను.

అదే విధంగా నావిజన్ గురించి రాబోయే రోజుల్లో నేను ఏం చేస్తానో చెప్పడం గురించి మిమ్మల్ని అనుమతి అడిగాను అధ్యక్షా, ఆ అనుమతి రాకపోతే మొన్నటి వర్క్‌షాపులో నేను చాలా స్పష్టంగా శాసనసభ్యులకు అందర్కి చెప్పి ప్రిపేర్ చేశాను. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ మనకున్న ఇబ్బందుల్ని అధిగమించాలి. దీనికోసం ఏ విధంగా ముందుకు పోవాలి అని అనుకున్నప్పడు ఒక నిర్ధిష్టమైన ఆలోచనా ప్రణాళిక తయారుచేసుకున్నాం ఇందుకోసం 7మిషన్స్ పెట్టుకున్నాం. అందుకోసం నాలుగు క్యాంపైయిన్ మోడ్‌లో ఏది అయితే పేదరికంపై గెలుపు, పొలం పిలుస్తోంది, బడి పిలుస్తోంది, నీరు చెట్టు వంటి కార్యక్రమాలు పెట్టుకున్నాం

ఇటువంటి నిర్దిష్టమైన కార్యక్రమాలు పెట్టుకొని ముందుకు పోతునాం. ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవాల్సింది ఏమనగా, ఎంత అభివృద్ధి చేశాం, ఎంత నాగరికతను మనం సాధించాం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజిలో ఎంత ముందుకు పోయాం అనేది గుర్తుంచుకోవాలి.

మనిషికి కావలసింది భద్రత. బయటకి పోయిన తర్వాత ఎవరైనా సరే సేఫ్‌గా ఇంటికి తిరిగొస్తాం, మాకు ఎలాంటి ఇబ్బందులూ రావు అనే భరోసా ఉండాలి. ఆ భరోసా రావాలంటే రాష్ట్రంలో నేరం చేయాలనుకొనేవాళ్లు భయపడే పరిస్థితి ఉండాలి. అలాగే, నేరం చేసిన వాళ్లకు చట్టసభల్లో ఉండే ఏ వ్యక్తి కూడా సహకరించకుండా ఉండాల్సిన అవసరం ఉంది. మీరు ఎవరైనా అటువంటివి చేస్తే, నేరం చేసేవాళ్లకి ఒక ధైర్యం వస్తుంది, రాజకీయపార్టీలు మాకు అండగా ఉన్నాయి, మా ఇష్ట ప్రకారం మేము చేయొచ్చనే ఆలోచన వచ్చే అవకాశం ఉంటుంది.

ఈ సభ ద్వారా నేను ప్రజలకు చాలా స్పష్టంగా హామీ ఇస్తున్నాను. ప్రజల ఆస్తులను, మీ మాన ప్రాణాలను కాపాడతాం. ఈ రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే విధంగా లా అండ్ ఆర్డర్‌ను ఎస్టాబ్లిష్ చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొంటుంది.

(ట్రెజరీ బెంచ్ చప్పట్లు)

అందులో డౌటే లేదు. ఎవరైనా పెట్టుబడులు పెట్టేందుకు ఇక్కడికి రావాలంటే, మొదటిగా వాళ్లు.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉంటుందా? మేం పెట్టిన పెట్టుబడికి ఏమైనా ఇబ్బంది ఉంటుందా? లేకపోతే మేం పెట్టుబడి పెడితే ఇక్కడ గొడవలు ఉంటాయా? అని ఆలోచిస్తారు. అలాంటి ఇబ్బందులు ఉండవని, వారి పెట్టుబడులకు మాత్రమే కాదు, ఈ రాష్ట్రం కూడా ఒక ప్రశాంతమైన రాష్ట్రం అనే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉంది.

రెండవది మనం టూరిజం గురించి ఆలోచిస్తున్నాం. పర్యాటక రంగానికి చాలా అనుకూలమైన వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. ఈరోజు బ్రహ్మాండమైన టెంపుల్స్ మనదగ్గర ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామి, సింహాచలం, అన్నవరం, కనకదుర్గ గుడి, శ్రీకాళహస్తి, కాణీపాకం, శ్రీశైలం ... వంటి బ్రహ్మాండమైన టెంపుల్స్ ఉన్నాయన్న విషయాన్ని కూడా నేను చెప్పాను.. ప్రపంచం మొత్తం యాత్రికులు ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడికి ఎందుకు వస్తున్నారంటే, ఈ రాష్ట్రంలో భధ్రత, లా అండ్ ఆర్డరు, ప్రశాంతత, క్రమశిక్షణ, టెంపుల్స్ కూడా బాగా ఉన్నాయనే ఉద్దేశంతో ఇక్కడకి వస్తున్నారు. దీనివల్ల జిఎస్‌డిపి కంట్రిబ్యూషన్ 14 శాతం ఉంది. ఈ విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి.

మరోవైపు చూస్తే మన రాష్ట్రంలో టూరిజానికి బ్రహ్మాండమైన అవకాశాలున్నాయి. వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరప్రాంతం ఉంది. ప్రపంచ పర్యాటకులు మొత్తం వచ్చే

అవకాశాలున్నాయి. ఒకపక్క పెట్టుబడులే కాకుండా, ఎక్కడైతే లా అండ్ ఆర్డర్ ఉంటుందో, అక్కడికి టూరిస్టులు వస్తారు. ఇటీవల ఢిల్లీలో చూశాం. ఒక ఆడబిడ్డపైన అత్యాచారం జరిగిందో, అది జరిగిన తర్వాత ఢిల్లీకి రావడానికి చాలామంది భయపడే పర్థిసితికి వస్తున్నారు. ఆ విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. అందుకనే ఈ రాష్ట్రంలో ఒకవైపు టూరిజం, పెట్టుబడులు రావాలి. అనేకమైన సవాళ్ల ఉన్నాయి. వాటిని ఎదుర్కోవాలి. వీటికోసం మనం exceptional లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేయవలసిన అవసరం ఉంది. ఇంకొక కల్చర్ కూడా రాష్ట్రంలో వచ్చింది. ఈ నేరాలు చేసిన వాళ్ల ఏవిధంగా తయారయ్యారంటే, ఏదో ఒక వ్యక్తి చంపితే ఇంకో వ్యక్తిని చంపడమే కాదు. లేకపోతే ప్రత్యర్థులను ఏవిధంగా లొంగదీసుకోవాలన్నప్పుడు మనుషుల్ని చంపడం, దాడులు చేయడమే కాకుండా, వాళ్ల ఆస్తులపైన దాడులు చేస్తున్నారు. ఇల్లు నాశనం చేస్తున్నారు. వాళ్ల తోట పెట్టుకుంటే ఏడు, ఎనిమిది సంవత్సరాలు గడిచాక, ఆదాయం వచ్చే సమయంలో చెట్లను నరికేస్తున్నారు. అంటే ఆర్థికంగా దెబ్బతీస్తే తప్ప, వాళ్ల మళ్లీ పైకి రాకుండా, వాళ్ల మళ్లీ మనకు అడ్డు రాకుండా చేయొచ్చనే ఉద్దేశంతో చేస్తున్న పరిస్థితి ఉంటోంది.

ఇంకో పక్క ఆడబిడ్డల తల్లులను మనం చూశాం. దాడులను చేయటం. ఇవన్నీ చేసే పరిస్థితికి వచ్చారు. నా ఉద్దేశం ఒకటే. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ కూడా సాఫ్ట్‌గా ఉంటే, ఈ ***గాని, నేరస్తులు గాని, భయపడే పరిస్థితి ఉండదు. లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేయాలి. లా అండ్ ఆర్డర్‌లో ఎవరు అడ్డం వచ్చినా, ఎంత పెద్దవాళ్లు వచ్చినా, చట్టం దాని పని చేస్తుందే తప్ప, ఏమాత్రం రాజీ ఉండదు. అది మాత్రం మీ అందరికీ చాలా స్పష్టంగా హామీ ఇస్తున్నాను. నాకు ఎవ్వరిమీదా కోపం లేదు. ఎవ్వరిమీదా బాధ లేదు. నామీద, తెలుగుదేశం ప్రభుత్వం, పార్టీ మీద, మేం పొత్తు పెట్టుకున్న బిజెపి పార్టీ పైన ప్రజలు ఒక నమ్మకం పెట్టుకున్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఉంది. ఈ రెండు పార్టీలు కలిసి, మా జీవితాలకు వెలుగు చూపిస్తారనే ఉద్దేశంతో మనకు ఓట్లు వేశారు. వీటికి విఘాతం కలిగించే పరిస్థితిని ఎవరు చేసినా మంచిది కాదు.

నేను ఒకటే హామీ ఇస్తున్నాను. అవసరమైతే చట్టంలో మార్పులు తీసుకొస్తాం. ఇంకా పటిష్టమైన చట్టం తీసుకొస్తాం. అవసరమైతే ఎక్కువ కోర్టులు పెడతాం. ఎవరైనా నేరాలు చేస్తే తప్పించుకోలేరు. నేరాలు చేసిన వాళ్లకి తప్పకుండా శిక్ష పడితే, ఆటోమేటిక్‌గా నేరాల సంఖ్య తగ్గుతుంది. ఇంకా మీరు మార్గాలు ఏవైనా ఉంటే చెప్పండి. నేను ఈవిషయమై చర్చ కూడా చేయాలని అనుకొంటున్నాను. ఎలిమెంటరీ స్కూల్, హైస్కూల్ పిల్లల దగ్గర్నుంచి కూడా ఒక చైతన్యం తీసుకురావాలి. లా అండ్ ఆర్డర్ వల్ల వచ్చే ఇబ్బందులు గాని, అదేమాదిరిగా ఇలాంటి

*** Expunged as ordered by the Chair

నేరాల వల్ల వచ్చే సమస్యలు గాని, రాబోయే రోజుల్లో దీనివల్ల ఎన్ని ఇబ్బందులు వస్తాయో, వాటిపైనా కూడా చర్చించాలని అనుకొంటున్నాం. అదేమాదిరిగా ప్రజల్లో కూడా చర్చ చేయవలసిన అవసరం ఉంది. ఎవరైతే నేరాలు చేస్తున్నారో, ఎవరైతే నేరాలు చేసి రాజకీయంగా ఒకవైపు ముసుగు వేసుకుంటున్నారో, అలాంటి విషయాలు కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. అందుకనే మళ్లీ మళ్లీ అప్పీలు చేస్తున్నాను. ఇక్కడ ఉన్న మెంబర్స్‌కు కాని, రాష్ట్ర ప్రజలకు కాని లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యం. లా అండ్ ఆర్డర్‌కు మీరు కూడా సహకరించండి. అంతేగాని, చీటికీ మాటికీ ఏదో జరిగిపోయిందని గ్లోబల్ ప్రచారం మానండి. ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగడానికి వీల్లేదు. నేను ముందుగా ఫిగర్స్ అన్నిటినీ తీసుకొంటున్నాను. ఇప్పటికీ వారసత్వంగా.. గత పది సంవత్సరాలుగా.. నేను కూడా పోలీసులతో చాలా సమస్యలు ఫేస్ చేశాను. నేను కూడా చాలాసార్లు బాధపడ్డాను. అలాంటి అడ్మినిస్ట్రేషన్ ఉండింది. ఇప్పటికీ కూడా ఐపిఎస్ ఆఫీసర్స్ ఏ రాష్ట్రానికి వెళ్తారో తెలియని పరిస్థితి. నిన్ననే ఐపిఎస్ ఆఫీసర్స్ లిస్ట్ వచ్చింది. దానిలో పైనుంచి కింది వరకు పోస్టింగులు ఇచ్చుకుంటూ... మళ్లీ ఎఫెక్టివ్‌గా లా అండ్ ఆర్డర్‌ను ఏవిధంగా మెయింటెన్ చేయాలో చూసుకుంటూ, వాళ్లకు కూడా ఒక నిర్దిష్టమైనటువంటి కార్యక్రమాల్ని ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ చేయడానికి... మేము అధికారంలోకి వచ్చి 77 రోజులు అయితే, ఈ 77 రోజుల్లోనే... కావాలని బురద జల్లే కార్యక్రమాలు చేయడం మంచిది కాదు. అదేమాదిరిగా రాష్ట్ర ప్రజానీకానికి మళ్లీ ఒకసారి హామీ ఇస్తున్నాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వపరంగా తీసుకొంటాం. అది ప్రభుత్వం బాధ్యత. గట్టిగా, కఠినంగా ఉంటాం. ప్రతీ ఒక్కరి ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో ఈ ప్రభుత్వం ఎక్కడా వెనుకకు పోదు. అదే మెసేజ్ కూడా పోలీసులకు కూడా ఇస్తాం. తప్పకుండా లా అండ్ ఆర్డర్ కాపాడతామని మరొక్కసారి తెలియజేసుకుంటూ, పూర్తిగా అందరూ సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను. నా జీవితంలో నేరాలంటే తెలియని నాకు... ఇది ***అని ఇప్పుడు వీళ్లు అంటున్నారు. ఏదో ఒక ఊళ్లో, అతను ఏదో నేచర్ ఆఫ్ ది డెత్ తో చనిపోతే, పొలాల్లో గొడవలతో చనిపోతే... వీళ్లకి అలవాటు ఉంది. మామూలుగా చనిపోయిన సహజ మరణాలు కూడా సానుభూతితో చనిపోయారని పేపర్లో రాసుకుని ప్రచారం చేసుకున్న వ్యక్తులు, మళ్లీ ఇలాంటివి పులమాలని చూస్తున్నారు. ఆ మైండ్ గేమ్ ఆడొద్దు. ఇలాంటిది మంచిది కాదు. ప్రజలను భయభ్రాంతులు చేయొద్దండి. తప్పకుండా వాళ్లకు భరోసా ఇస్తున్నాం. అండగా ఉంటాం, లా అండ్ ఆర్డర్‌ను కాపాడతాం. దయచేసి అందరూ సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుతూ మీ దగ్గరనుంచి సెలవు తీసుకొంటున్నాను.

(ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు)

*** Expunged as ordered by the Chair

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM on Monday, the 25th of August 2014

(The House then adjourned at 1.59pm to meet again at 9.00 AM on Monday, the 25th of August 2014)